అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 03-11-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
10 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు వెల: 6.50
సంపుటి : 9 సంచిక : 303
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar



షమి, సిరాజ్ లంకా దహనం

- 55 పరుగులకు కుప్పకూలిన శ్రీలంక
- 302 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- అధికారికంగా సెమీఫైనల్లో అడుగు



నవతెలంగాణ-ముంబయి : భారత పేసర్లు మహ్మద్ షమి (5/18), మహ్మద్ సిరాజ్ (3/16) లంకా దహనం గావించారు. పేస్, స్వింగ్‌తో నిప్పులు చెరిగిన పేస్ ద్వయం.. శ్రీలంక బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేసింది. తొలుత హైదరాబాదీ స్టార్ మహ్మద్ సిరాజ్ మూడు వికెట్ల మ్యాజిక్‌తో శ్రీలంక పతనానికి నాంది పలుకగా.. ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగిన షమి ధ్వంస రచన పరిపూర్ణం చేశాడు. షమి, సిరాజ్‌లకు బుమ్రా సైతం జతకలవటంతో 358 పరుగుల భారీ ఛేదనలో లంకేయులు 55 పరుగులకే కుప్పకూలారు. 302 పరుగుల తేడాతో భారీ విజయం సాధించిన టీమ్ ఇండియా.. పరుగుల పరంగా ప్రపంచకప్‌లో రెండో అత్యుత్తమ విజయం ఖాతాలో వేసుకుంది. ఈ విజయంతో గ్రూప్ దశలో వరుసగా ఏడో విజయంతో ఆతిథ్య భారత్ అధికారికంగా ప్రపంచకప్ సెమీఫైనల్లో ప్రవేశించింది. శుభ్‌మన్ గిల్ (92), విరాట్ కోహ్లి (88), శ్రేయస్ అయ్యర్ (82) అర్థ సెంచరీలతో కదం తొక్కగా తొలుత భారత్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగులు చేసింది. ఐదు వికెట్ల ప్రదర్శనతో రెచ్చిపోయిన మహ్మద్ షమి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

వివరాలు ఆటలులో..

ఒంటరిగానే బరిలోకి...



24 స్థానాల్లో పోటీ • 17 స్థానాల ప్రకటన • ఈ పరిణామాలకు కాంగ్రెస్‌దే బాధ్యత

- బీజేపీని ఓడించడమే మా లక్ష్యం
- సీపీఐ(ఎం)ను అసెంబ్లీకి పంపండి
- రెండు, మూడు రోజుల్లో మిగిలిన స్థానాలూ, అభ్యర్థుల ఎంపిక
- సీపీఐ పోటీ చేసే స్థానాల్లో మద్దతిస్తాం
- వామపక్ష, ప్రజాతంత్ర, సామాజిక, లౌకిక, పోరాట శక్తులను గెలిపించండి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

అనివార్య పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయించామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. అనివార్య పరిస్థితుల్లోనే విడిగా పోటీ చేయాలన్న నిర్ణయానికి వచ్చామనీ, దీన్ని ప్రజలంతా అర్థం చేసుకోవాలని కోరారు. 24 సీట్లకు పోటీ చేయాలని ప్రతిపాదనలు వచ్చాయనీ, మొదటి విడతలో 17 స్థానాలను ప్రకటిస్తున్నామని వివరించారు. రెండు, మూడు రోజుల్లో మిగిలిన స్థానాలనూ, అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ...6లో



ప్రధాని మోడీకి ప్రయివేటీకరణ పిచ్చి

సంస్కరణల పేరుతో అన్నింటిని అమ్మేస్తుండు

- రాష్ట్రానికి వచ్చే నిధుల్లో కోత పెట్టారు
- కాంగ్రెస్ వస్తే పథకాలు దరిచేరవు
- ఒక్క ఛాన్స్ ఇస్తే.. పంటికి అంటకుండా మింగుదామనా..? • తెలంగాణ లౌకిక రాష్ట్రంగానే ఉంటుంది : ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి/కమ్మర్‌పల్లి/ధర్మపురి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రయివేటీకరణ పిచ్చి పట్టిందని, సంస్కరణల పేరుతో కేంద్రం అన్నింటినీ ప్రయివేటుపరం చేస్తూ, తన ఆప్తులకు అందిస్తున్నారని విమర్శించారు. బాయికాడ మీటర్లు పెట్టాలని.. తనపై ఒత్తిడి తెచ్చి బెదిరించినా తలొగ్గలేదని తెలిపారు. దాంతో తెలంగాణపై కక్షగట్టి రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నిధుల్లో కోతపెట్టారని, సంవత్సరానికి రూ.5వేల కోట్ల చొప్పున గడిచిన ఐదేండ్లలో రూ.25 వేల కోట్ల నష్టం రాష్ట్రానికి వాటిల్లిందని తెలిపారు. అయినప్పటికీ రైతుల శ్రేయస్సు కోసం మోటార్లకు మీటర్లు ...9లో

కేసీఆర్‌కు ఏటీఎం కాళేశ్వరం ప్రాజెక్ట్



తెలంగాణ ప్రజల సొమ్మును దోపిడీ చేశారని విమర్శ

- రాహుల్‌గాంధీ మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన • అంబట్‌పెల్లి వద్ద అడ్డుకున్న పోలీసులు

వివరాలు 6లో..

బిల్లులపై నిర్ణయం తీసుకునేలా ఆదేశించండి

గవర్నర్ తన రాజ్యాంగ అధికారాలు, విధులను నిర్వర్తించడంలో విఫలం

- ఏండ్ల తరబడి బిల్లులు పెండింగ్
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేరళ ప్రభుత్వం

వివరాలు 9లో..



ఇవేం నీచమైన ప్రశ్నలు..

టీఎంసీ ఎంపీ మోయిత్రా ఆగ్రహం



- ఎథిక్స్ కమిటీ సమావేశంలో గందరగోళం
- ప్రతిపక్ష ఎంపీలు వాకౌట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'క్యాష్ ఫర్ క్వెరీ' (ప్రశ్నకు డబ్బు) వ్యవహారంలో గురువారం మహువా మోయిత్రా పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ ముందు హాజరయ్యారు. అయితే.. ఈ సమావేశంలో గందరగోళం నెలకొంది. ఇంకా విచారణ జరుగుతుండగానే.. మహువా మోయిత్రాతో పాటు కమిటీలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. కమిటీ చైర్మెన్ వినోద్ కుమార్ సోంకార్ గౌరవం లేని, అనైతికమైన, గోప్యతకు సంబంధించిన ప్రశ్నలు అడిగారని మహువా, ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. లోక్‌సభలో ...9లో

నేడే ఎన్నికల నోటిఫికేషన్..

- ఇక అసలు కథ ఇప్పటి నుంచే..
- నేటి నుంచి నామినేషన్లు
- 10వ తేదీ వరకూ ప్రతీరోజూ ఉదయం 11నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ స్వీకరణ
- సరిగ్గా నాలుగు వారాల తర్వాత పోలింగ్
- పార్టీలు, అభ్యర్థులు పరుగో పరుగు 6లో..

అధికార పార్టీకే అధిక విరాళాలెందుకు?

ఎలక్టోరల్ బాండ్ల పథకంతో లంచాలను చట్టబద్ధం చేశామా?

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్
- పార్టీలు పొందిన విరాళాల వివరాలు రెండు వారాల్లో ఇవ్వండి
- కేంద్ర ఎన్నికల సంఘానికి ధర్మాసనం ఆదేశం
- ముగిసిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ
- ఎలక్టోరల్ బాండ్లపై తీర్పు రిజర్వ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో వాదనలు ముగిశాయి. దీనిపై మూడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం 2018 జనవరి 2న అమల్లోకి తెచ్చిన ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సవాల్ చేస్తూ సీపీఐ(ఎం), ఏడీఆర్, కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకుర్, మరో పిటిషనర్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లు వేసిన సంగతి తెలిసిందే. వీటిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి. ఆర్. గవాయ్, జస్టిస్ జె. బి. పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం ఎన్నికల బాండ్లను ప్రారంభించడానికి ముందే ఈ పథకంపై సమగ్ర విచారణ అవసరమని అక్టోబరు 10న న్యాయవాది ప్రశాంత్ భూషణ్ చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. దీంతో అక్టోబర్ 31న వాదనలు ప్రారంభమయ్యాయి. మూడు ...6లో

ఎన్నికల నిర్వహణపై ఈసీ వీడియో కాన్ఫరెన్స్

- సరిహద్దు రాష్ట్రాల సీఎస్, డీజీపీలతో సమీక్ష



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

తెలంగాణతో పాటు దేశంలోని 4 రాష్ట్రాల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై ఈసీ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఆయా రాష్ట్రాలు, సరిహద్దు రాష్ట్రాలకు చెందిన సీఎస్‌లు డీజీపీలతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు ఎసీ పాండే, అరుణ్ గోయెల్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్‌లు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను ఈ సందర్భంగా ఈసీకి వివరించారు. తెలంగాణలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికలకు సిద్ధంగా ఉందని సీఎస్ తెలిపారు. రాష్ట్రంలోని 17 సరిహద్దు జిల్లాల్లో 166 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు రూ.385 కోట్ల నగదు జప్తు చేయడం జరిగిందన్నారు. నవంబర్ 28 నుంచి పోలింగ్ జరిగే 30 వరకు రాష్ట్రంలో డ్రై డేగా ప్రకటించామని తెలిపారు. సరిహద్దుల్లోని ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోలింగ్ తేదీకి ముందే వాటిని మూసివేయాలని ఈ సందర్భంగా ఈసీ సీఎస్, డీజీపీలను ఆదేశించింది. వీడియో కాన్ఫరెన్స్ లో సిటి అండ్ ఎక్సైజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, తెలంగాణ సీఈవో వికాస్ రాజ్, హెూం ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, అదనపు డీజీ మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎం ఫాం హౌజ్‌లో రెండోరోజు యాగం

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రమణ్యేశ్వర యాగం రెండో రోజుకు చేరుకుంది. గురువారం యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శివకామసుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.. ఉదయం యాగశాలకు చేరుకున్న కేసీఆర్ దంపతులు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలతో కలిసి యాగశాల చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ యజుర్వేద పండితులు ఘనస్వస్తి పలికారు. రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ పర్యవేక్షణలో సాగుతున్న యాగంలో ఎమ్మెల్సీ కవిత తదితరులు పాల్గొన్నారు. సీఎం దంపతులు చేపట్టిన యాగం శుక్రవారం నిర్వహించే పూర్ణాహుతితో ముగియనుంది.. ఉదయం 11.10 గంటలకు పూర్ణాహుతికి ముహూర్తం నిర్ణయం నిర్ణయించారు. యాగ నిర్వహణలో తెలంగాణతో పాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు చెందిన 170 మంది పండితులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిన పెద్దపల్లి బీఆర్ఎస్ జడ్పీటీసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బహుజన వాదం రాష్ట్రంలో చాప కింద నీరులా వ్యాపిస్తున్నదని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి బీఆర్ఎస్ జడ్పీటీసీ, పార్టీ సీనియర్ నేత బండారు రామ్మూర్తి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో గురువారం హైదరాబాదులోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీఎస్పీ కండువా కప్పుకున్నారని చెప్పారు. ఆయన వెంట పెద్దపల్లి మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అగ్రవర్ణ పాలకులు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలను ఓటర్లుగానే మార్చి వాళ్ల కబంధహస్తాల్లో అధికారం పెట్టుకున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు 60 అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో ఆరేపల్లి మధు, పెద్దపల్లి కౌన్సిలర్ పోతాను పురుషోత్తం తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ దాసరి ఉష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE MAHESHWARAM :: AT MAHESHWARAM
OS NO. 229 OF 2023

BETWEEN
Smt. Bussu Amaravathi ..Plaintiff
AND
1.To all concerned
2.The Tahsildar Maheshwaram Mandal, Having its office at Maheshwaram Village and Mandal, Ranga Reddy District, Telagnana State-501359. .. Defendants
To
All concerned ..Defendant No.1

Please take notice the above named plaintiff filed the above suit for seeking relief of declaring that the plaintiff is the family member/ legal heir of late Bussu Krishna Reddy for legal status. If anybody having any objection in the above suit, appear before this Honourable Court, either in person or through duly appointed Advocate on **21-11-2023** at 10.30 AM, and place their objections, failing which the Honourable Court will proceed with matter as per law.

"BY ORDER OF THE COURT"
G. YETTAIAH, K. AMULYA,ADVOCATES
1-112, Maheshwaram Village & Mandal, RR Dist. 9848161131, 7989395409,

NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE AT: KARIMNAGAR
I.A. NO. 420 OF 2022 IN O.S. NO. 217 OF 2016

BETWEEN:
Chilla Mohan ...Petitioner/Plaintiff
AND
Chilla Venkat Reddy and Others ...Respondents/Defendants

To.
Proposed Respondents/ Defendants No. 14 to 16

R-14:- Chilla Prameela, W/o. Late Sudhakar age: 54 yrs, Occ: House hold, R/o. Polampalli V/o. Thimmapur mandal of District Karimnagar.
R-15:- Amudala Saritha @ Prathibha, W/o. Narahari, age: 36 yrs, Occ: house hold, R/o. Gudur vilage Manthani Mandal of Peddapalli dist.
R-16:- Gillela Mounika, W/o. Dasharatham, age: 34 yrs, Occ: House hold, R/o. Kama Reddy town and dist.

Whereas the above named Petitioner/Plaintiff has filed a suit for partition and separate possession of the suit schedule properties against Respondents/Defendants and also preferred a PETITION UNDER ORDER 22 RULE 4 of CPC to bring the Legal heirs of deceased Respondent/ Defendant NO. 3 namely Chilla Sudhakar, S/o. Rajaiah, R/o, Polampalli Village of Thimmapur Mandal of Karimnagar dist as Respondents/ Defendants No. 14 to 16

That the above matter is posted on **13-11-2023 at 10:30 a.m.** for you appearance and counter if any before this Hon'ble Addl Senior Civil Judge Court Karimnagar.

Therefore take notice that on the above said date and time for your appearance and counter if any before the Hon'ble Addl Senior Civil Judge Court Karimnagar. In case of making default by you the petition will be heard and determined in your absence.

//By Order of the Court//

Sd/-
L.RAJESHAM
Advocate
H.No.2-10-376, Jyothinagar, KARIMNAGAR.

MEDINOVA DIAGNOSTIC SERVICES LIMITED
CIN: L85110TG1993PLC015461
Regd. Office : H.No. 7-1-58, Unit No. 1/Flat No.301, 3rd Floor, Amrutha Business Complex, Ameerpet, Hyderabad - 500 016. E mail - cs@medinovaindia.com, website- www.medinovaindia.com, Tel : 040-42604250

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి అడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 (అడిట్‌చేయనివి)	స్టాండ్అలోన్: ముగిసిన అర్ధ సం॥నికి 30.09.2023 (అడిట్‌చేయనివి)	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2022 (అడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 (అడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్: ముగిసిన అర్ధ సం॥నికి 30.09.2023 (అడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2022 (అడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	224.63	410.12	203.03	288.47	532.09	259.03
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	37.77	46.18	14.90	74.82	112.52	39.44
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	37.77	46.18	14.90	74.82	112.52	39.44
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	29.76	34.14	11.08	66.41	99.71	35.98
5	ఇతర సమగ్ర ఆదాయం	-	-	-	-	-	-
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	29.76	34.14	11.08	66.41	99.71	35.98
7	ఈక్విటీ వాటా మూలధనం	995.68	995.68	995.68	995.68	995.68	995.68
8	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్వాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)						
9	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
	1. బేసిక్: (రూ.)	0.30	0.34	0.11	0.67	1.00	0.36
	2. డైల్యూటెడ్: (రూ.)	0.30	0.34	0.11	0.67	1.00	0.36

గమనిక: పై నివేదిక అనునది, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇతో దాఖలు చేయబడిన 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. 30 సెప్టెంబర్, 2023తో ముగిసినత్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు బిఎస్ఇ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.medinovaindia.com పై అందుబాటులో ఉంటాయి.

for **MEDINOVA DIAGNOSTIC SERVICES LTD.**
సం/-
సునీల్ చంద్ర కొండపల్లి
మేనేజింగ్ డైరెక్టర్
DIN 01409332

ప్రదేశం: హైదరాబాద్
తేది: 02-11-2023

COROMANDEL INTERNATIONAL LIMITED (Coromandel, murugappa)
Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad - 500003 CIN: L24120TG1961PLC000692
E-mail: investorsgrievance@coromandel.murugappa.com web: www.coromandel.biz Tel: 040-66997000 Fax: 040-27844117

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ వివరించినట్లుగా దిగువ తెలిపిన షేర్‌హోల్డర్లు వారి షేర్ సర్టిఫికేట్లు పోయినట్లుగా రిపోర్టు చేశారు మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీ కొరకు దరఖాస్తు చేసుకున్నారు.

క్ర. సం	ఫోలియో నెం.	షేర్‌హోల్డర్ పేరు	సర్టిఫికేట్ నెం.లు	వరుస సంఖ్యలు: నుండి	వరుస సంఖ్యలు: వరకు	వాటాల సంఖ్య
1	CFL137480	అట్లు బ్రహ్మ & స్వరూప్ బ్రహ్మ	24586	12133191	12133490	300
2	CFL129599	సురేంద్ర సఖారం వాల్కే	10573	5851251	5852150	900
3	CFL129371	నారాయణ్ అనంత్ కాదం	10064	5693329	5693628	300
4	CFL137291	సౌమ్య గోష్	24338	12023731	12024030	300

పై పేర్కొన్న షేర్ సర్టిఫికేట్లతో ఏదేని రూపంలో లావాదేవీలు జరపరాదని లేదా కొనుగోలు చేయరాదని ఇందుమూలంగా ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు వాటాలపై క్లెయింలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి(లు), ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజుల్లోపు పై పేర్కొనబడిన చిరునామా వద్ద కంపెనీకి సదరు క్లెయింలను దాఖలు చేయాలి, విఫలం చెందినచో పైన పేర్కొనబడిన సదరు హక్కుదారుల పేరున ధృవీకరణ లేఖల జారీకి కంపెనీ ముందుకు సాగుతుంది మరియు క్లెయిం చేయని డివిడెండ్, ఏదైనా ఉంటే, ఏదేని తదుపరి నోటీసు లేకుండా వారికి చెల్లించబడును.

పైన పేర్కొన్న సదరు ఈక్విటీ వాటాల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్స్ జారీచేయు సమయంలో ఉత్పన్నమయ్యే ఏవేని క్లెయింలు లేదా ఏదైనా నష్టానికి ఎవరికైనాను కంపెనీ బాధ్యత వహించదు.

For Coromandel International Limited
సం/-
బి.షణ్ముగ సుందరం
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: నవంబర్ 02, 2023

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक Union Bank of India)
అస్సెట్ రికవరీ బ్రాంచ్, 249/3ఆర్‌టి, మొదటి అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

టు, రుణగ్రహీత/తనఖాపెట్టినవారు:
1) శ్రీ గార్లపాటి సుబ్రహ్మణ్యం స్వామి, తండ్రి: స్వర్గీయ గార్లపాటి బసవ రావు, డోర్ నెం.8-3-677/59/2, సాయి [illegible]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటుగా చదవబడిన సెక్షన్ 13(3) ప్రకారం నోటీసు

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా తమరు టోలిచౌకి బ్రాంచ్ వారి వద్ద నుంచి పొందిన రుణ సదుపాయాలను పొందారు మరియు సదరు రుణాల యొక్క ఖాతాలకు సంబంధించి బకాయిలను/నెలసరి వాయిదాలను/వడ్డీలకు తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా సదరు ఖాతాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క మార్గదర్శకాల మేరకు ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నార్మ్స్ ప్రకారం మీయొక్క ఖాతా/ఖాతాలను 01-04-2022 తేదీన ఎన్‌పిఏగా వర్గీకరించడం జరిగింది. 31-08-2023 తేదీ నాటికి తమరి యొక్క ఖాతా/ల్లో బకాయి ఉన్న మొత్తం **రూ.18,81,026.00 (పద్దెనిమిది లక్షల ఎనభై ఒకటి వేల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే)** మీ యొక్క ఖాతా/ఖాతాల్లో బకాయి ఉన్నది. బ్యాంక్ వారికి పైన పేర్కొన్న ఖాతా/ఖాతాలకు సంబంధించి నెం.1 వారు ఉన్న బకాయికి సంబంధించిన వివరాలు దిగువ చూపబడినవి:

సౌకర్యం రకం	ఎన్‌పిఏ తేది నాటికి అనగా 01-04-2022 నాటికి బకాయి ఉన్న మొత్తం	తేది:01-04-2022 నుంచి 31-08-2023 వరకు వర్తించని వడ్డీ	పీనల్ వడ్డీ (సాధారణం)	బ్యాంక్ వారి ద్వారా అయిన ఖర్చు/చార్జీలు	పూర్తి బకాయిలు
ML A/c No. 29543010000140	14,92,071/-	3,88,955/-	-	-	18,81,026/-
మొత్తం బకాయి					18,81,026/-

బకాయిలకు సంబంధించి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయడం లేదా బ్యాంక్ వారికి అనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి, ఎస్ఆర్ నగర్, అకౌంట్ టిఆర్‌డి, టోలిచౌకి బ్రాంచ్ వారికి బకాయి ఉన్న సదరు మొత్తం నిమిత్తం తేది:11-01-2016 తేదీన డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేయబడినవి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూపంలో సృష్టించబడినవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి యొక్క వివరాలు దిగువ చూపబడినవి:
ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.జి1, సర్వే నెం.128/3, గ్రౌండ్ ఫ్లోర్, దుర్గా నిలయం, ఇంటి నెం.8-3-168/ఇ/2/1/ఎ, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, విస్తీర్ణం 2600చ.గ. మొత్తం విస్తీర్ణం 285చ.గ. హైదరాబాద్ మరియు హద్దులు దిగువ విధంగా చూపబడినవి: ఉత్తరం: ఇంటి నెం.8-3-168/ఇ/5/1, దక్షిణం: ఇంటి నెం.8-3-169/ఇ/1, 2& 3పి యశోద ప్యారడైజ్, తూర్పు: కిషన్ బియాబాని ద్వారా స్వాధీనమైన కాంప్లెక్స్ మరియు ఫ్లాట్ నెం.149,151& 152, మహాలక్ష్మి కాంప్లెక్స్, పడమర: 40'-0" వెడల్పు కాలనీ యొక్క మెయిన్ రోడ్డు.

[illegible]

తేది:26-09-2023, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద

[illegible]

సం/-
సిహెచ్.ఎస్. రామ కృష్ణ బాబు,
పిటిషనర్ల తరపు కౌన్సిల్
చిరునామా:ఫ్లాట్ నెం.103, జుబ్లీ రెసిడెన్సీ, నవోదయా కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, తెలంగాణ.
ఫోన్: 9440689807.
ఇ-మెయిల్ : chsrkb@gmail.com

తేది: 02-11-2023
ప్రదేశం: హైదరాబాద్.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (यूनियन बैंक Union Bank of India)
అస్సెట్ రికవరీ బ్రాంచ్, 249/3ఆర్‌టి, మొదటి అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటుగా చదవబడిన సెక్షన్ 13(3) ప్రకారం నోటీసు

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా తమరు టోలిచౌకి బ్రాంచ్ వారి వద్ద నుంచి పొందిన రుణ సదుపాయాలను పొందారు మరియు సదరు రుణాల యొక్క ఖాతాలకు సంబంధించి బకాయిలను/నెలసరి వాయిదాలను/వడ్డీలకు తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా సదరు ఖాతాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క మార్గదర్శకాల మేరకు ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నార్మ్స్ ప్రకారం మీయొక్క ఖాతా/ఖాతాలను 01-04-2022 తేదీన ఎన్‌పిఏగా వర్గీకరించడం జరిగింది. 31-08-2023 తేదీ నాటికి తమరి యొక్క ఖాతా/ల్లో బకాయి ఉన్న మొత్తం **రూ.17,91,314.89 (రూపాయలు పది హేడు లక్షల తొంభై ఒకటి వేల మూడు వందల పద్నాలుగు మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** మీ యొక్క ఖాతా/ఖాతాల్లో బకాయి ఉన్నది.
బ్యాంక్ వారికి పైన పేర్కొన్న ఖాతా/ఖాతాలకు సంబంధించి నెం.1 వారు ఉన్న బకాయికి సంబంధించిన వివరాలు దిగువ చూపబడినవి:

సౌకర్యం రకం	ఎన్‌పిఏ తేది నాటికి అనగా 01-04-2022 నాటికి బకాయి ఉన్న మొత్తం	తేది:01-04-2022 నుంచి 31-08-2023 వరకు వర్తించని వడ్డీ	పీనల్ వడ్డీ (సాధారణం)	బ్యాంక్ వారి ద్వారా అయిన ఖర్చు/చార్జీలు	పూర్తి బకాయిలు
ML A/c No. 29543010000566	15,26,710.89	2,64,604.00	-	-	17,91,314.89
మొత్తం బకాయి					17,91,314.89

బకాయిలకు సంబంధించి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయడం లేదా బ్యాంక్ వారికి అనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎఆర్‌బి, ఎస్ఆర్ నగర్, అకౌంట్ టిఆర్‌డి, టోలిచౌకి బ్రాంచ్ వారికి బకాయి ఉన్న సదరు మొత్తం నిమిత్తం తేది:22-03-2016 తేదీన డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేయబడినవి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూపంలో సృష్టించబడినవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి యొక్క వివరాలు దిగువ చూపబడినవి:
ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.301, మూడో అంతస్తు, "దుర్గా నిలయం" విస్తీర్ణం 1250చగ. (కామన్ ఏరియాతో కలుపుకొని) రెండింటిని కలుపుకొని స్థలం యొక్క వాటా 51.25చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 285చ.గ. ప్రిమిసెస్ యొక్క మున్సిపల్ నెంబర్ 8-3-168/ఇ/2/1/ఎ, సర్వే నెం.128/3, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ మరియు **హద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్ నెం.302, ...

... అనుగుణంగా ఒప్పంద వడ్డీ రేటు, భవిష్య వడ్డీ, ఛార్జీలను కలుపుకొని ఈ నోటీసు ముట్టిన తేదీ నుండి **60రోజుల్లోపు** తిరిగి చెల్లించాలని కోరడమైనది. ఒకవేళ నిర్దిష్ట గడువులోపు తిరిగి చెల్లించకపోయినట్లయితే బ్యాంక్ వద్ద మీ ద్వారా సృష్టించబడిన సెక్యూరిటీలను ఎన్‌ఫోర్స్ చేసి బకాయి ఉన్న మొత్తాన్ని రాబట్టుకునేందుకు హక్కులను సద్వినియోగం చేసుకొని తదుపరి చర్యలు చేపట్టబడును. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న నోటీసు ముట్టిన తర్వాత పైన పేర్కొన్న సెక్యూరిటీలను డిస్పోజ్ చేయడం లేదా ఇతర కార్యకలాపాలు నిర్వహించడం వంటివి బ్యాంక్ వారి అనుమతి లేకుండా నిర్వహించడం నిషేధం. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8 ప్రకారం, బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూర్డ్ అస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

తేది:26-09-2023, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇడెల్‌విస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)తో చదవబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇందు తరువాత "ఇహెచ్‌ఎఫ్ఎల్/ అసైనర్" గా పేర్కొనబడును) యొక్క ఆర్థిక సదుపాయాలను ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు అసైన్‌మెంట్ ఇవ్వబడిన కాలంలో స్పష్టంగా పేర్కొనబడిన ఇఎఆర్‌సి-ట్రస్ట్-ఎస్‌సి-417 యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తుంది. సదరు అసైన్‌మెంట్‌ను అనుసరించి, ఇఎఆర్‌సి అసైనర్ యొక్క షూస్‌లోకి ప్రవేశించింది మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని హక్కులను వినియోగించింది. ఇఎఆర్‌సి, దీని సామర్థ్యంలో సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, SARFAESI చట్టం యొక్క 13(4) మరియు రూల్స్ క్రింద దిగువ పేర్కొనబడిన రూల్స్ క్రింద దిగువ స్థిర సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఇందుమూలంగా 30 రోజుల నోటీసును సర్వులకు మరియు రుణగ్రహీత మరియు హామీదారులకు ప్రత్యేకంగా ఇవ్వబడునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ వారి పేరున దిగువ వివరించిన స్థిరా సెక్యూర్డ్ అసెట్స్ తాకట్టుపెట్టిన వాటిని ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి (ఏ.ఓ.)చే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది, దానిని "ఎక్కడ ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన" రుణగ్రహీత మరియు హామీదారుల నుండి ఇఎఆర్‌సిచే స్వీకరించబడిన ఏదేని నగదును తీసివేసి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోపాటు ఇఎఆర్‌సికి బాకీయున్న ఇందు దిగువ పేర్కొన్న బకాయిల రికవరీ కొరకు విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు ప్రతి ఆస్తి కొరకు దిగువ పేర్కొనబడినవి.

వేలం కొరకు ఉంచబడిన సెక్యూర్డు అసెట్ వివరాలు:

రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు	ట్రస్టు పేరు	బ్యాంకు & బ్రాంచి పేరు, ఖాతా నెంబరు & ఐఎఫ్ఎస్‌సి కోడ్	01-11-2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.ల్లో	రిజర్వు ధర (రూ.ల్లో)	ధరావత్తు (ఇఎండీ) (రూ.ల్లో)	వేలం తేది & సమయం	స్వాధీనతా విధానం
LHYDSTT0000051113 and LHYD-STH0000046481	1) శ్రీమతి అద్దా అరుణ ("రుణగ్రహీత") 2) శ్రీ.అద్దా నరేష్ ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్టు ఎస్‌సి 417	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ 000405124824 ICIC0000004 నారిమన్ పాయింట్	Rs. 30,34,703.84	Rs. 15,00,000/-	Rs. 1,50,000/-	22.11.2023 ఉ.11.00 గం.లు AM	భౌతికంగా

తాకట్టుపెట్టిన ఆస్తి వివరాలు: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్, ఎల్.బి.నగర్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, గడ్డిఅన్నారం గ్రామం, కమలానగర్ వద్దగల శ్రీనివాస్ అపార్ట్‌మెంట్‌గా తెలిసిన బ్లాక్ నెం.18, వార్డు నెం.13, సర్వే నెం.లు 63, 67, 72 మరియు 73లోని ప్లాట్ నెం.12 పై గల 138చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకు గాను 20 చ.గ.లు లేదా 16.72చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు విభజింపబడని స్థల భాగంతోసహా (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీలతోకలిపి) 69చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నెం.18-18-8/301 యొక్క 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.301 యొక్క ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు: ఫ్లాట్ నెం.301 కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ మరియు మెట్లు. **పూర్తి స్థలానికి సరిహద్దులు:** ఉత్తరం: 30అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.12/1, తూర్పు: ప్లాట్ నెం.12/ పార్ట్, పడమర: ప్లాట్ నెం.11.

వేలం ప్రక్రియకు సంబంధించి ముఖ్యమైన సమాచారం:

1	ముంబయి వద్ద చెల్లుబాటగునట్లు పై పేర్కొన్న ట్రస్ట్ పేరున అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) తీయవలెను.	
2	ధరావత్తు దాఖలు చేయుటకు చివరి తేది	వేలం తేదికి 1 రోజు ముందు అందవలెను
3	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం	ఇడెల్‌వీస్, ముంబయి వద్ద
4	వేలం ప్రక్రియ (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	సంప్రదించాల్సిన వ్యక్తుల ఫోన్ నెం.లు	18002666540
6	ఆస్తి పరిశీల తేది& సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైట్ అనగా., https://auction.edelweissarc.in లో ఇవ్వబడిన లింకును చూడండి.

ప్రదేశం: ముంబయి
తేది: 01-11-2023

సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
Edelweiss Asset Reconstruction

బాలాక్షి ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: 3వ అంతస్తు, మ్యాక్స్ టవర్స్, ప్లాట్ నెం.409, రోడ్ నెం.81, జూబ్లీహిల్స్, ఫేజ్-3, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500096.
CIN: L25191TG1942PLC121598
Phone: +91 40 23555300 | Email: info@balaxi.in | Website: www.balaxipharma.in

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్‌లోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం
(రూ.లక్షల్లో, ఒకవేళ పేర్కొకపోతే)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన ఆరు నెలలకు 30.09.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన ఆరు నెలలకు 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,655.16	4,159.19	2,826.47	5,472.09	12,067.63	8,638.48
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల మరియు లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	157.18	508.02	592.38	1,001.52	1,727.26	1,867.98
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	157.18	508.02	592.38	1,566.08	(2,375.12)	1,867.98
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	118.25	373.67	397.67	1,442.86	(2,691.43)	1548.68
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సమీకృత లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	118.25	373.67	397.67	876.09	(2,745.72)	1880.73
6.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,023.02	1,023.02	1,000.00	1,023.02	1,023.02	1,000.00
7.	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్వాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	-
8.	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొప్పున)						
	1. బేసిక్: (మొత్తం రూ.లలో)	1.16	3.66	3.98	14.10	(26.33)	15.49
	2. డైల్యూటెడ్: (మొత్తం రూ.లలో)	1.15	3.62	3.98	14.06	(26.10)	15.49

గమనికలు:
[illegible]

ప్రదేశం: హైదరాబాద్
తేది: 02 నవంబర్, 2023

DIN: 01575984

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే, దిగువ సంతకందారుడు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఎస్ రఘురామ్/ పవులూరి నాగ దీపికా/ LBHYD00005521447	షెడ్యూల్-ఎ: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క ప్లాట్ నెంబర్లు 52 మరియు 72, మొత్తం విస్తీర్ణం 452చ.గ. లేదా 377.91చ.మీ. సర్వే నెంబర్లు 89& 90, జిల్లెలగూడ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, ఎల్‌బి నగర్ మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంబర్లు 53 మరియు 71, దక్షిణం: మల్లారెడ్డి యొక్క పొరుగువారి స్థలం, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: 30' వెడల్పు రోడ్డు. షెడ్యూల్-బి: ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.201, రెండో అంతస్తు, విస్తీర్ణం 1251చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియాస్, కారిడార్లు, బాల్కనీలు, మెట్లు, తదితరమైనవి కలుపుకొని) దీనితో పాటుగా 53.75చ.గ. లేదా 44.94చ.మీ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 452చ.గ. మరియు కారు పార్కింగ్ మరియు విస్తీర్ణం 100చ.అ. స్టిల్ట్ ఫ్లోర్, "సాయి శ్రీనివాసం (బ్లాక్-బి)" అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెంబర్లు 52 మరియు 72పై నిర్మితమైన నిర్మాణం, సర్వే నెంబర్లు 89&90, మొత్తం విస్తీర్ణం 452చ.గ. జిల్లెలగూడ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ , ఎల్‌బి నగర్ మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ మరియు మెట్లు. / భౌతిక స్వాధీనతా తేది:28-10-2023.	17.03.2022 Rs. 50,61,498.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 03 నవంబర్, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

తినడానికి రేషన్ బిడ్డలకు చదువు కావాలి



మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో మయన్మార్ శరణార్థుల విన్నపం





సిహ్మూయి: దేశంలోని ఈశాన్య రాష్ట్రమైన మిజోరాంలో కొత్త ప్రభుత్వమైనా తమ కష్టాలు తీర్చాలని, తమకు తినడానికి తిండి, పిల్లలకు చదువు కావాలని మయన్మార్ శరణార్థులు విన్నవిస్తున్నారు. వీరంతా ఇప్పుడు మిజోరంలో ఐజ్వాల్ నగరానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిహ్మూయి సహాయ శిబిరంలో ఆశ్రయం పొందుతున్నారు.

మయన్మార్ శరణార్థులు 2021 ప్రారంభంలో తమ దేశం నుంచి పారిపోయిన అనంతరం సిహ్మూయి శిబిరంలో నివసిస్తున్నారు. తాత్కాలికంగా వెదురు గోడలతో తగరపు పైకప్పు ఉన్న రెండు హాళ్లలో ప్రస్తుతం సుమారు 130 మంది తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఉద్యోగాల కోసం వెతుకుతున్నారు. వారు తమ శిబిరంలో ప్రాథమిక వైద్య సంరక్షణ , మెరుగైన సౌకర్యాలను కూడా పొందాలనుకుంటున్నారు.

శిబిరంలో నివసిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆహారం, రేషన్, నీరు, ఇతర నిత్యావసర వస్తువులను అందించింది . వీటిని సెప్టెంబర్ నుంచి ఆపేసింది. దీంతో 'గత రెండు నెలలుగా, సహాయక శిబిరంలో జీవితం కష్టంగా ఉంది' అని మతుపి పట్టణానికి చెందిన కప్తాంగ్ చిన్ తెలిపారు.

"ఎందుకో మాకు తెలియదు, కానీ ఆ రాష్ట్రంలో జాతి హింస తర్వాత మణిపూర్ నుంచి కూడా శరణార్థులు మిజోరానికి వచ్చినందున, ఇక్కడి ప్రభుత్వంపై అధిక భారం పడిందో..లేక రాజకీయ కారణాలో తెలియదు.

మొత్తానికే సహాయం చేయడాన్ని నిలిపివేసింది. కానీ అప్పుడప్పుడు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు తమకు రేషన్ పంపుతున్నాయి" అని 41 ఏండ్ల మయన్మీరీస్ అన్నాడు.



మయన్మార్ నుంచి 31,000 మందికి పైగా ప్రజలు మిజోరంలో నివసిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి పలు రకాల సహాయ సామగ్రిని అందించింది. ఈ విదేశీయులు, ఎక్కువగా చిన్ రాష్ట్రానికి చెందిన వారు, ఫిబ్రవరి 2021లో పొరుగు దేశంలో జరిగిన సైనిక తిరుగుబాటు తరువాత పారిపోయి వచ్చి ఆశ్రయం పొందుతున్నారు.

మా పిల్లలు ఇంగ్లీష్ నేర్చుకోవాలి

"మా పిల్లలు ఇంగ్లీష్ నేర్చుకోవాలని మేము కోరుకుంటున్నాము, తద్వారా వారు భవిష్యత్తులో ఉపాధి పొందగలరు. ఇతర ప్రాంతాలకు వెళ్ళగలరు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మేము ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము. చాలా ప్రభుత్వ పాఠశాలలు మిజోలో ఉన్నాయి. మేము మా పిల్లలను ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమానికి పంపలేము. మేము భారతీయులం కాదు కాబట్టి పాఠశాలలు ఏర్పాటు చేయాలి" అని కప్తాంగ్ చెప్పారు.

మిజోరం మయన్మార్‌తో 510 కిమీ పొడవాటి పోరస్ సరిహద్దును కలిగి ఉన్నది. ఈ ఏడాది మేలో పొరుగున ఉన్న మణిపూర్‌లో జాతి ఘర్షణ చెలరేగడంతో 12,000 మందికిపైగా కుకీ ప్రజలు తమ ఇండ్లను విడిచిపెట్టి, ఈ రాష్ట్రంలో ఆశ్రయం పొందారు.

54 ఏండ్ల మయన్మీరీస్ వ్యక్తి పెంగా, అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కొత్త మిజోరం ప్రభుత్వం తమ జీవన స్థితిగతులపై కొంత శ్రద్ధ చూపుతుందని ఆశిస్తున్నారు.

"వీలైతే, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాను పశువులను , కూరగాయల సాగు కోసం కొంత భూమిని ఆశిస్తున్నాను. ఇది నా కుటుంబం సొంతంగా నిలదొక్కుకోవడానికి సహాయపడుతుంది," అని ఆయన అన్నారు.

"విద్య చాలా అవసరం. దురదష్టవశాత్తు మా పిల్లలకు విద్య అందటంలేదు. కొంతమంది పిల్లలు మిజో మాధ్యమంలో ఉన్న స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు వెళు_న్నారు".. అని కప్తాంగ్ చెప్పారు.

మయన్మార్ నుంచి ఆశ్రయం పొందుతున్న వారిలో కొంతమంది ఉపాధ్యాయులతో స్థాపించిన మరో పాఠశాల ఉంది. అక్కడ పొరుగు దేశంలోని మాతభాషలో బోధిస్తున్నారు. అయితే ఆ పాఠశాలకు ఇంకా గుర్తింపు రాలేదని, ప్రభుత్వం ఎలాంటి జీతం లేదా మద్దతు ఇవ్వడం లేదని ఆయన తెలిపారు.

ఇలాంటి భావాలను ప్రతిధ్వనిస్తూ, 38 ఏండ్ల పార్జింగ్ మిజోరంలో తన కొడుకు చదువు కోసం మెరుగైన ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నానని, తద్వారా ఉపాధి పొందగల యువకుడిగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.



'ఇరవై ఏండ్ల వయస్సులో ఉన్న సుయిన్, మెగాలిన్ ఇద్దరూ తమ శిశువులను తమ ఒడిలో ఉంచుకొని, పిల్లలు పెద్దయ్యాక వారికి సరైన పాఠశాలలు కావాలని చెప్పారు.

మయన్మార్, బంగ్లాదేశ్ నుండి వచ్చిన శరణార్థుల పిల్లలు, మణిపూర్ నుండి అంతర్గతంగా నిర్వాసితులైన 8,119 మంది రాష్ట్రంలోని పాఠశాలల్లో చేరారని మిజోరం పాఠశాల విద్యా మంత్రి లాల్‌చందమా రాల్టే ఈ ఏడాది ఆగస్టులో తెలిపారు. వారిలో 6,366 మంది మయన్మార్‌కు చెందినవారు. 250 మంది బంగ్లాదేశ్‌కు, 1,503 మంది మణిపూర్‌కు చెందినవారు. విద్యార్థులకు ఉచిత పాఠశాల యూనిఫారాలు , పాఠ్యపుస్తకాలు అలాగే స్థానిక విద్యార్థుల మాదిరిగానే మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్నారు.

సహాయక శిబిరంలో ఉన్న ఇబ్బందుల గురించి మెగాలిన్ మాట్లాడుతూ, తాగునీరు, బాత్‌రూమ్‌లు, మరుగుదొడ్ల సౌకర్యాలు సంఖ్యాపరంగా సరిపోవడం లేదని అన్నారు. "శిబిరంలో మహిళలకు ఎస్‌ఐసీ సౌకర్యం కల్పించాలని, కొత్త ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలని తాము కోరుకుంటున్నాము, "అని ఆమె అన్నారు. ఖైదీలు అనారోగ్యానికి గురైతే వైద్యులను సంప్రదించలేని పరిస్థితి నెలకొందని, మందులు అందుబాటులో లేకపోవడంతో వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కప్తాంగ్ తెలిపారు. 'అలాగే, ఉద్యోగాల కొరత ఉంది. మేము పని చేయడానికి సిద్ధంగా ఉన్నాము, కానీ రోజువారీ కూలి దొరకడం కష్టంగా ఉంది." అని ఆయన వాపోయాడు.



అవకాశం కోసం చూస్తున్నాం

"నా కొడుకు ఐజ్వాల్‌లో ఇంగ్లీషు భాష నేర్చుకుంటున్నాడు.. దీనికోసం నెలకు రూ. 5వేలు ఖర్చు చేస్తున్నాను.. ఓ కంపెనీలో ఎనిమిది నెలలు పని చేసి డబ్బు ఆదా చేశాను. కోర్సు పూర్తయ్యాక ఇతర ప్రాంతాలకు వెళ్లాలని కోరుకుంటున్నాను. భారతదేశంలో మంచి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నాం " అని ఆమె జోడించారు.

పని కోసం వెతుకుతున్నప్పుడు వారు ఏవైనా సమస్యలను ఎదుర్కొంటున్నారా అని అడిగినప్పుడు కప్తాంగ్ ఇలా అన్నాడు: "అస్సలు వివక్ష లేదు. మేము ఐజ్వాల్‌కి వెళ్లి అక్కడ కూడా పని చేస్తాము, కానీ ఎవరూ మమ్మల్ని ప్రశ్నించలేదు లేదా మా జాతి లేదా జాతీయత గురించి ఏమీ చెప్పలేదు. మేము ఇంట్లోనే ఉన్నాము" అని తెలిపారు.

40 మంది సభ్యులున్న మిజోరం అసెంబ్లీకి నవంబర్ 7న పోలింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది.



బీజేపీకి నమ్మకం లేకనా..?

- మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి అభ్యర్థిపై సస్పెన్స్
- ప్రకటించకుండా రాజకీయం



ఇండోర్ : మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సర్కారును పడేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ..ఈ సారి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. శివరాజ్ సీఎంగా ఉన్నప్పటికీ.. ప్రస్తుతం ఆయనను సీఎం క్యాడెంట్‌గా ప్రకటించలేదు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ, కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. మాజీ సీఎం కమల్‌నాథ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విషయంలో బీజేపీ ఇంకా అయోమయంలో ఉంది. మధ్యప్రదేశ్‌లో శివరాజ్ సింగ్ తో మరో నేత టఫ్ ఫైట్ ఇస్తున్నారు. అతనే నర్సింగ్‌పూర్ బీజేపీ అభ్యర్థి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్. శివరాజ్‌ను ముఖ్యమంత్రిగా కాషాయ పార్టీ ఇంకా ప్రకటించకపోవడానికి ఇదే కారణం.


జబల్‌పూర్‌లో పటేల్.. బీజేపీ వర్కింగ్ స్టైల్‌లో సీఎం ముఖమని ప్రచారం జరుగుతోంది. బీజేపీలో ఎప్పుడు ముఖ్యమంత్రిని మార్చేస్తారో తెలియదన్న నానుడి. ఇదంతా సహజం. ఊహాగానాలు చేయవద్దు. డిసెంబర్ కోసం వేచి ఉండండి." అని పటేల్ అంటున్నారు.

"ఇవి నా మొదటి అసెంబ్లీ ఎన్నికలు." తదుపరి ముఖ్యమంత్రిగా పార్టీ ఓబీసీని ఎన్నుకుంటుందా అని అడిగినప్పుడు? దీనిపై కేంద్ర మంత్రి మాట్లాడుతూ.."నా కులం వెనుకబడింది కానీ వెనుకబడలేదు.. దాన్ని సద్వినియోగం చేసుకుంటా" అని పటేల్ అన్నారు.

బీజేపీలో పోరు ఉందని కమల్‌నాథ్ గతంలో చెప్పారని, అయితే వాస్తవం భిన్నంగా ఉందని పటేల్ చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో దాదాపు 20 ఏండ్లుగా బీజేపీ అధికారంలో ఉందని, అయితే అభివద్ధి ముందు అధికార వ్యతిరేకత లేదని పటేల్ అన్నారు. "మా పథకాలు పేదల సంక్షేమమే ధ్యేయంగా ఉన్నాయి... మా పథకాలను ఎవరూ విమర్శించలేరు. మహిళా సాధికారతలో మేము అగ్రగామిగా ఉన్నాం. భవిష్యత్తు కోసం మాకు విజన్ ఉంది. మేము దానిని అందుబాటులోకి తెచ్చాము. "మాకు ఎల్‌పీజీ ధరలను తగ్గించింది. ఇవి ఉచిత విషయాలు కాదు. ఇది ప్రజలను ఆకర్షించడం కాదు.

అయితే బీజేపీ చేస్తున్న మత రాజకీయాలకు విసిగి, వేసారిన మధ్య ప్రదేశ్ ఓటర్లు తమ నిర్ణయాత్మక ఓటును ఎవరికి వేస్తారో వేచి చూడాలి.





ఆదివాసీ భూములపై బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ కన్ను

- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపణ
- మిజోరంలో హీటెక్కిన రాజకీయం



ఐజ్వాల్ : మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), జోరామ్ పీపుల్స్ మూవ్ మెంట్ (జడ్‌పీఎం) వంటి ప్రాంతీయ సంస్థలు బీజేపీకి "అనధికారిక ఏజెంట్లు" గా వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. "రాజీవ్ గాంధీ 1986లో శాంతి ఒప్పందం ద్వారా మిజోరంలో శాంతిని తీసుకు వచ్చారు. 1987లో రాష్ట్ర హోదాను సాధించారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ ఆ రాష్ట్ర పురోగతికి కట్టుబడి ఉంది. బీజేపీ -ఆర్‌ఎస్‌ఎస్ భిన్నత్వానికి వ్యతిరేకం. ఆదివాసీల ఆస్తిగా ఉన్న అడవిని లాక్కోవాలనుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. గిరిజనులు తమ సన్నిహితుల సంక్షేమం కోసం, బీజేపీకి అనధికారిక ఏజెంట్లుగా సంకీర్ణ సర్కార్‌లోని పార్టీలు వ్యవహరిస్తున్నాయి" అని ఖర్గే పోస్ట్ చేశారు.మిజోరం ప్రజలు శాంతి, శ్రేయస్సు , పురోగతికి అర్హులని, మిజోరం సంక్షేమం, సమ్మిళిత ఆర్థిక భద్రతకు కాంగ్రెస్ హామీ ఇస్తుందని ఖర్గే అన్నారు.

మేము ఏమి వాగ్దానం చేస్తామో, దాన్ని అందిస్తాం అని హామీ ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావాలని చూస్తున్న కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని మిజోరం కొత్త శాసనసభ మొదటి సెషన్‌లో కొత్త బిల్లును ఆమోదిస్తుందని హామీ ఇచ్చింది. భూమి, అడవులు రాష్ట్ర గిరిజన ప్రజల హక్కులుగా స్పష్టం చేసింది.కాంగ్రెస్ ఆరోపణలతో మిజోరంలో రాజకీయం హీటెక్కింది.

ఎన్నికల్లో పాత్రికేయులకు రక్షణ

- మార్గదర్శకాలు జారీ చేసిన యునెస్కో

పారిస్ : ప్రపంచ దేశాల్లో ఎన్నికల సమయంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులకు సంబంధించి ఐక్యరాజ్యసమితి విద్య, శాస్త్ర, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ఓ నివేదికను రూపొందించింది. 2019 నుండి 2022 జూన్ వరకూ 70 దేశాల్లో జరిగిన 89 ఎన్నికల సందర్భంగా పాత్రికేయులపై జరిగిన దాడులను యునెస్కో పరిశీలించింది. 759 మంది పాత్రికేయులు, మీడియా సిబ్బందిపై దాడులు జరిగాయని, వాటిలో 42% అంటే 320 దాడులు చట్టాన్ని అమలు చేసే సంస్థలే చేశాయని, దాడులకు గురైన వారిలో 29% (218) మంది మహిళలని ఆ సంస్థ వివరించింది. ముఖ్యంగా చట్టాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వ సంస్థలే దాడులకు తెగబడ్డాయని ఎత్తిచూపింది. అనేక మంది పాత్రికేయులను నిర్బంధించాయని, కొందరిని తాత్కాలికంగా అరెస్ట్ చేశారని, కొందరిపై మోపిన ఆరోపణల్ని ఆ తర్వాత వెనక్కి తీసుకున్నారని పేర్కొంది.

నిరసన ప్రదర్శనలకు సంబంధించిన వార్తలను అందించే సమయంలో చాలా మంది పాత్రికేయులను అరెస్ట్ చేశారని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సంస్థలకు యునెస్కో మార్గదర్శకాలు విడుదల చేసింది. 'పాత్రికేయులు, ప్రభుత్వ సంస్థల మధ్య మంచి, వృత్తిపరమైన సంబంధాలు ఉండాలి. పాత్రికేయులను కలుసుకుంటూ, వారి పాత్రపై చర్చించాలి. జర్నలిస్టులు తమ పని తాము చేసుకునేలా అనువైన వాతావరణం కల్పించాలి. సకాలంలో సమర్థవంతమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి. పాత్రికేయులపై ఏ రూపంలోనూ బలప్రయోగం, ఒత్తిడి చేయకూడదు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన కార్యక్రమాల వార్తలు అందించే జర్నలిస్టులను అధీకృత పత్రాలు అడగకూడదు. అక్రెడిషన్ కలిగిన వారిని ప్రోత్సహించాలి. వారిని తేలికగా గుర్తించేలా దుస్తులు, సామగ్రి పైన ప్రెస్ అనే చిహ్నాన్ని ప్రదర్శించాలి. ఎన్నికల సమయంలో తటస్థంగా ఉండాలి. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రభుత్వ సంస్థలకు, పాత్రికేయులకు తరచుగా శిక్షణ ఇవ్వాలి' అని యునెస్కో సూచించింది.

సంఘీభావం తెలపడమే నేరమా?

పాలస్తీనా అనుకూల ప్రదర్శనలపై ఉక్కుపాదం

- వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్న పోలీసులు
- పశ్చిమాసియా వివాదంపై మారిన ప్రభుత్వ వైఖరి





న్యూఢిల్లీ : హమాస్, ఇజ్రాయిల్ మధ్య సాగుతున్న భీకర పోరులో గాజాలో ఇప్పటికే ఎనిమిది వేల మందికి పైగా పాలస్తీనా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. పాతిక వేల మంది గాయపడ్డారు. గాజా స్ట్రిప్‌ను పూర్తిగా హస్తగతం చేసుకునే వరకూ యుద్ధం ఆపబోమని ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న మారణకాండ విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి గత ప్రభుత్వాల అభిప్రాయాలకు పూర్తి భిన్నంగా ఉంది.

ఇప్పటి వరకూ దేశాన్ని పాలించిన ప్రభుత్వాలన్నీ పాలస్తీనా ప్రజల న్యాయబద్ధమైన డిమాండ్లకు మద్దతు తెలిపాయి. పాలస్తీనా ప్రజలకు ఏకైక, చట్టబద్ధమైన ప్రతినిధి పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్‌ఓ) మాత్రమేనని 1974లో ప్రకటించిన తొలి అరబ్-యేతర దేశం భారత దేశమే. అలాగే 1988లో పాలస్తీనాను గుర్తించిన దేశాల్లో మన దేశం కూడా ఉంది. 1950లో ఇజ్రాయిల్ ఏర్పాటును గుర్తించిన ముస్లిం యేతర దేశాల్లో భారత్ ఒకటి. పాలస్తీనాలో నివసిస్తున్న అరబ్బుల హక్కులకు నెహ్రూ, గాంధీజీ వంటి నేతలు మద్దతుగా నిలిచారు.

అయితే ఇప్పుడు పాలస్తీనా-ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న ఘర్షణల విషయంలో ప్రభుత్వం సమతూకం పాటిస్తోంది. 2014లో గాజాలో పాల్పడిన నేరాలకు ఇజ్రాయిల్‌ను అంతర్జాతీయ నేరాల న్యాయస్థానంలో నిలిపే విషయంలో ఐక్యరాజ్యసమితిలో జరిగిన ఓటింగ్‌కు మన దేశం గైర్హాజరు అయింది. జెరుసలేంను ఇజ్రాయిల్ రాజధానిగా ఏకపక్షంగా ప్రకటించేందుకు అమెరికా, ఇజ్రాయిల్ చేసిన ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ 2016లో ప్రతిపాదించిన తీర్మానాన్ని సమర్థించింది. తాజాగా హమాస్ జరిపిన దాడుల తర్వాత ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌కు సంఘీభావం తెలిపారు. ఈ నెల 12న విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేస్తూ పాలస్తీనా ఏర్పాటు విషయంలో భారత్ వైఖరిని పునరుద్ఘాటించింది. గత శుక్రవారం ఐరాస ప్రత్యేక, అత్యవసర సర్వసభ్య సమావేశం జరిగింది. ఇజ్రాయిల్-హమాస్‌లు తక్షణమే ఘర్షణకు స్వస్తి చెప్పాలని, అందుకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఈ సమావేశం తీర్మానించింది. అయితే 45 దేశాలతో పాటు భారత్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయింది.

నిర్బంధాలు...తప్పుడు కేసులు

ప్రభుత్వ వైఖరి ఇలా ఉంటే పోలీసులు, అధికారులు కూడా పాలస్తీనా అనుకూల ఆందోళనలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. దేశంలోని సామాజిక మాధ్యమాలలో ఇజ్రాయిల్ అనుకూల, పాలస్తీనా వ్యతిరేక ప్రచారం ఉధృతంగా సాగుతోంది. ఇలా ప్రచారం నిర్వహిస్తున్న వారిలో హిందూత్వ వాదులే అధికం. దేశంలో నివసిస్తున్న ముస్లింలపై విషం చిమ్ముతున్న ఈ శక్తులు ఇప్పుడు పాలస్తీనా ముస్లింలను మట్టుపెట్టాలని పిలుపు ఇస్తున్నాయి. గాజాలో వెంటనే కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ గళం విప్పుతున్న వారి గొంతు నొక్కేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. ఇజ్రాయిల్‌ను వ్యతిరేకించే వారిపై ఓ కన్నేసి ఉంచుతున్నారు.

పాలస్తీనాకు సంఘీ భావంగా అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ క్యాంపస్‌లో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిం చిన నలుగురు విద్యార్థులపై గత నెల 9న వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ రాజధాని న్యూఢిల్లీలో ప్రదర్శన జరిపిన 60 మందిని గత నెల 16న అరెస్ట్ చేశారు. గత నెల 13న ఉత్తరప్రదేశ్‌లో, 23న ఢిల్లీలో కూడా నిరసనకారులపై పోలీసులు దాష్టీకం ప్రదర్శించారు. పాలస్తీనాకు మద్దతు తెలిపిన పాపానికి ఉత్తరప్రదేశ్‌లో ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. గత నెల 27న బెంగళూరు, మైసూర్, తుముకూరులో కూడా నిరసనకారులపై కేసులు పెట్టారు.

ప్రజాస్వామ్యవాదుల నిరసన

రెండు గ్రూపుల మధ్య శతృత్వాన్ని ప్రేరేపిస్తున్నారన్న అభియోగంపై ఐపీసీ సెక్షన్ 153ఏ కింద ఆందోళనకారులపై కేసులు పెట్టడాన్ని ప్రజాస్వామ్యవాదులు నిరసించారు. అసమ్మతిని, రాజకీయ ప్రత్యర్థులను అణచివేసేందుకు అధికార పక్షం ఇలాంటి కేసులు పెట్టిస్తోందని వారు మండిపడ్డారు. మైనారిటీలకు వ్యతిరేకంగా ద్వేషపూరిత ప్రసంగాలు చేసే వారిని, హింసను రెచ్చగొట్టే వారిని అధికారులు పట్టించుకోవడం లేదని ఆక్షేపించారు. మతం, జాతి, పుట్టిన ప్రదేశం, నివాసం వంటి కారణాలతో వేర్వేరు గ్రూపుల మధ్య శత్రుత్వాన్ని ప్రేరేపిస్తే అది ఐపీసీ సెక్షన్ 153ఏ కింద శిక్షార్హం అవుతుంది. అయితే ఇజ్రాయిల్-పాలస్తీనాలు కాల్పుల విరమణ పాటించాలంటూ ప్రదర్శన నిర్వహిస్తే ఆ సెక్షన్‌ను ఎలా ప్రయోగిస్తారని ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నించారు. పైగా శాంతియుత ప్రదర్శనలకు అనుమతి నిరాకరించడమేమిటని నిలదీశారు.

ఇతరులకు స్వేచ్ఛను నిరాకరించేవారు, తాము స్వేచ్ఛను పొందుటకు అర్హులు కారు.
- అబ్రహాం లింకన్


సంపాదకీయం

ఇజ్రాయిల్‌కు అమెరికా దన్ను!

ప్రపంచంలో శాంతిని కాపాడేందుకు, మారణ కాండలను నివారించేందుకు ఏర్పాటు చేసుకున్న ఐక్యరాజ్య సమితి వైఫల్యం మరోసారి వెల్లడైంది. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రా యెల్ సాగిస్తున్న హత్యాకాండ నివారణను అడ్డుకొనే వారే లేరా? ప్రతి రోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికే వీటో చేసి మరోసారి తానేమిటో ప్రపంచానికి వెల్లడించింది. ఐరాస చేసిన తీర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతున్న అణచివేత-ప్రతిఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు శాంతి నెలకొనేందుకు, పాలస్తీనాకు మద్దతుగా ప్రవేశపెట్టిన 34 తీర్మానాలను అమెరికా వీటో చేసింది. యూదు దురహం కారులను సమర్థిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబనాన్‌పై దాడి, సిరియా గోలన్ గుట్టలను ఆక్రమించుకోవటంతో సహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికా అడ్డుకున్నది. దుర్మార్గం ఏమంటే జెరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాస చేసిన నిర్ణయాన్ని ఉల్లం ఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దాని భవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది. పాలస్తీనా ప్రాంతాల్లో మారణ కాండకు పాల్పడుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ, ఉగ్ర వాదులు అయినప్పటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపు బొట్టుకూ బాధ్యత నుంచి తప్పించుకోలేవు.

> **మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఏర్పడిన నానాజాతి సమితిలో భద్రతా మండలి మాదిరి వ్యవస్థలో ఉన్న 15 సభ్యదేశాలకూ వీటో హక్కు ఉండటంతో ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేక అది ఘోరంగా విఫలం కావటమే కాదు, రెండవ ప్రపంచ యుద్ధాన్ని కూడా అడ్డుకోలేకపోయింది.రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత విజేతలుగా ఉన్న దేశాల ప్రమేయంతో ఏర్పడిందే ఐరాస. 1945లో అది ఉనికిలోకి వచ్చినపుడు అమెరికా, సోవియట్ యూనియన్, చైనా, బ్రిటన్, ఫ్రాన్సులకు వీటో హక్కు కల్పించారు. తొలి రోజుల్లో ఐరాస సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలిలో అమెరికా, పశ్చిమ దేశాల అనుకూలురే ఎక్కువ.**

గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నపుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నది స్పష్టం. లక్ష మంది జనాభా



ఉన్న కరీబియన్ ప్రాంత దేశమైన సెయింట్ విన్సెంట్, నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్యబద్దమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువా ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14 మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్య దేశాలలో ఏ ఒక్కటి కాదన్నా దానికీ అదే గతి పట్టటం పెద్దలోపం. ఇజ్రాయెల్ దుర్మార్గం, క్యూబాపై అమెరికా అమలు జరుపుతున్న అష్టదిగ్బంధనాన్ని ఖండిస్తూ ప్రతి సంవత్సరం అత్యధిక మెజారిటీ దేశాలు తీర్మానాలు చేస్తున్నా జరుగుతున్నదేమీ లేదు. గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివేయాలని సాధారణ అసెంబ్లీలో 121 దేశాలు అనుకూలంగా, 14 వ్యతిరేకంగా ఓటుచేయగా మనతో సహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి.

మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఏర్పడిన నానాజాతి సమితిలో భద్రతా మండలి మాదిరి వ్యవస్థలో ఉన్న 15 సభ్యదేశాలకూ వీటో హక్కు ఉండటంతో ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేక అది ఘోరంగా విఫలం కావటమే కాదు, రెండవ ప్రపంచ యుద్ధాన్ని కూడా అడ్డుకోలేకపోయింది.రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత విజేతలుగా ఉన్న దేశాల ప్రమేయంతో ఏర్పడిందే ఐరాస. 1945లో అది ఉనికిలోకి వచ్చినపుడు అమెరికా, సోవియట్ యూనియన్, చైనా, బ్రిటన్, ఫ్రాన్సులకు వీటో హక్కు కల్పించారు. తొలి రోజుల్లో ఐరాస సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలిలో అమెరికా, పశ్చిమ దేశాల అనుకూలురే ఎక్కువ. దాంతో వారికి అనుకూలమైన తీర్మా నాలను సోవియట్ అడ్డుకుంది.

2022 మే నెల వరకు సోవియట్, తరువాత దాని వారసురాలిగా ఉన్న రష్యా 121సార్లు, అమెరికా 82, బ్రిటన్ 29, చైనా 17, ఫ్రాన్సు 16సార్లు వీటోను ప్రయో గించాయి. వీటో హక్కు ప్రజా స్వామ్యబద్ధం కాదన్నది నిజమే అయినప్పటికీ అది లేకపోతే తొలి రోజుల్లో తమ కూటమికి ఉన్న బలంతో మొత్తం ప్రపంచాన్ని అమెరికా తనపెత్తనం కిందకు తెచ్చుకొని ఉండేది. ఇప్పుడు మెజారిటీ దేశాలు దాన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రజాస్వామిక అభిప్రాయాన్ని అడ్డు కొనేం దుకు వీటోను ఆయుధంగా చేసు కుంటోంది. అందుకే పైకి ఏమి చెప్పినప్పటికీ ఆచరణలో ఐరాస సంస్కరణలకూ అది ససేమిరా అంటున్నది.

కుల నిర్మూలనవాది, నవబౌద్ధుడు ప్రొ.లక్ష్మీ నరసు



డాక్టర్ దేవరాజు మహారాజు

ఆధునిక నవబౌద్ధుడిగా, విజ్ఞాన వేత్తగా, విశేషజ్ఞాన సంపన్నుడిగా, తిరుగులేని కుల నిర్మూలనవాదిగా, సంఘ సంస్కరణోద్యమకారుడిగా పోకల లక్ష్మీ నరసు (1861-1934) అందించిన సేవలు చిరస్మరణీయ మైనవి. దక్షిణ భారత బౌద్ధ సంఘాలకి జీవిత కాలం ఆయనే అధ్యక్షుడు. ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు సింగరవేల్ చెట్టియార్‌తో కలిసి 'మహాబోధి సొసయిటీ' స్థాపించిన బౌద్ధ ప్రచారకులు. నిబద్ధతతో కృషి చేసే ప్రతి కులనిర్మూలన వాది, సామాజిక కార్యకర్త, తప్పకుండా ప్రొ.పోకల లక్ష్మీ నరసు రచనలు అధ్యయనం చేయాలి. సమతా వ్యవస్థ కోసం తపించిన అద్వితీయ ప్రతిభాశాలి, మన తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణం! తమిళకవి సుబ్ర హ్మణ్య భారతికి ఈయన ఒక నాస్తిక మిత్రుడు. జాతీయోద్యమ నాయకుడైన డా.భోగరాజు పట్టాభి సీతా రామయ్యకు ఆప్త మిత్రుడు. ఆధ్యాత్మిక రారాజుగా వెలు గొందిన స్వామి వివేకానందను ముఖాముఖి ఎదుర్కొన్న తెలుగువాడు. మన ఈ పోకల లక్ష్మీ నరసు! 1906లోనే ఈయన తొలి వర్ణాంతర విందు ఏర్పాటు చేశారంటే, దేశంలో మానవవాద దృక్పథం వేళ్ళూనుకోవడానికి, మనువాదాన్ని మట్టి కరిపించడానికి ఆయన గట్టి ప్రయ త్నమే చేశారని తెలుస్తోంది. ఈయన జీవిత విశేషాలు పరిశోధించి రవిచంద్ 2004లో "ఆంధ్ర బౌద్ధ భాష్య కారుడు ప్రొఫెసర్ పి.లక్ష్మీనరసు" అనే వివరణాత్మకమైన రచన ప్రకటించారు.


కుల వ్యవస్థలోని కష్టనష్టాలను గుర్తించిన తొలితరం మహనీయులలో ప్రొ.పి.లక్ష్మీ నరసు ఒకరు. ఈయన రచన THE ESSENCE OF BUDDHISMకి డా.బి.ఆర్. అంబేద్కర్ ముందుమాట రాశారు. వీరి ఇతర ముఖ్యమైన రచనలు 1. WHAT IS BUDDHISM 2. A STUDY OF CASTE 3. THE RELIGION OF MODERN BUDDHIST వగైరా ఇవి అందరూ చదవవల్సిన పుస్తకాలు. కొన్ని నెట్‌లో కూడా దొరకొచ్చు.

శరీరాన్ని మించిన క్షేత్రం లేదు.
మనసును మించిన తీర్థం లేదు.
జీవితాన్ని మించిన గ్రంథం లేదు.
అంతరాత్మను మించిన గురువు లేదు.
అనుభవాన్ని మించిన పాఠం లేదు. - బుద్ధుడు.

ఇంగ్లీషులో వెలువడ్డ ప్రొఫెసర్.పి.ఎల్. నరసు రచనలన్నీ ఢిల్లీలోని సమ్యక్ ప్రకాశన్ వారి దగ్గర ఉన్నాయి. THE ESSENCE OF BUDDHISMను తైవాన్ బౌద్ధ సంఘం లక్షల ప్రతులు ప్రచురించి, ప్రపంచ వ్యాప్తంగా దేశదేశాల జ్ఞాన పిపాసులకు ఉచితంగా అందించింది. దీన్ని చంద్రశేఖర్ 'బౌద్ధ ధమ్మసారం' పేరుతో తెలుగు చేశారు, ఇక ప్రొ.నరసు రచన A STUDY OF CASTE అంబేద్కర్ రచన కుల నిర్మూలన ANNIHILATION OF CASTE పై ప్రభావం చూపిందని అంటారు. అయితే RELIGION OF MODERN BUDDHIST ఇంత వరకు తెలుగులోకి రాలేదు. ఎవరైనా ఆ పనికి పూనుకుంటే బావుంటుంది. మరో రచనను WHAT IS BUDDHISMను జెకోస్లోవేకియా తొలి రాష్ట్రపతి, థామస్ మాసరిక్ జెక్ భాషలోకి అనువదించారు. తర్వాత అది జర్మన్ భాషలోకి కూడా అనువాద మయ్యింది. అదే గ్రంథాన్ని ఏటుకూరి బల రామమూర్తి తెలుగు చేశారు. దానికి కళాతాత్త్వికులు సంజీవదేవ్ ముందుమాట రాశారు. అది మిళింద ప్రచురణగా బయటకు వచ్చింది.

'ద ఎస్సెన్స్ ఆఫ్ బుద్ధిజం'కు డా.బి.ఆర్.అంబేద్కర్ రాసిన ముందుమాటతో మనకు ప్రొఫెసర్ లక్ష్మీ నరసుకు సంబంధించిన అనేక విషయాలు అవగతమౌతాయి. నిజానికి వీరిద్దరూ కలుసుకోలేదు, కానీ, వీరిద్దరికీ అత్యంత సన్నిహితుడైన డా.భో.పట్టాభి సీతారామయ్య మూలంగా అంబేద్కర్, ప్రొ. నరసు వ్యక్తిగత విషయాలు. జీవిత విశేషాలు తెలుసుకోగలిగారు. THE ESSENCE OF BUDDHISMఅనే ఇంగ్లీషు పుస్తకం మొదట 1907లో అచ్చయ్యింది. అప్పటికి అంబేద్కర్, సుమారు పదహారేళ్ళ వాడు. ఈ విషయం ఎందుకంటే, వాళ్ళిద్దరి మధ్య వయసు వ్యత్యాసం తెలుసుకోవడానికి! ప్రొ. నరసు ఆ పుస్తకం ప్రకటించే నాటికి సుమారు నలభై ఆరేళ్ళవాడు. ఇక ఆ పుస్తకం రెండో ముద్రణ 1912లో వెలువడింది. ఆ తర్వాత, చాలా కాలం వరకు (out of print) అది ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది. ఆ పుస్తకం చదివి, ఆనందించి అలాంటి పుస్తకం పాఠకులకు అందుబాటులో ఉండడం చాలా అవసరమని డా. అంబేద్కర్ స్వయంగా పూనుకున్నారు. బొంబాయిలో 1948లో థక్కర్‌ప్రెస్‌లో మూడో ముద్రణ అచ్చే యించారు. కుల నిర్మూలను కట్టుబడి అహోరాత్రులు పనిచేసిన కార్యకర్తగా, నవబౌద్ధుడిగా తను మారడమే కాకుండా, బౌద్ధ కార్యకర్తగా దక్షిణ భారతదేశంలో విశేషంగా కృషిచేసిన వాడిగా ప్రొ.లక్ష్మీ నరసు అంబేద్కర్‌కు బాగా నచ్చారు. అందుకే ముందుమాట రాసి, మూడవ ముద్రణ వేయించే బాధ్యత తనకు తానై స్వీకరించారు. అప్పటికి అంబేద్కర్ వయసు యాభై ఏడు! ప్రొ. లక్ష్మీ నరసు కన్నుమూసి పద్నాలుగేళ్ళు !!

ప్రొఫెసర్ లక్ష్మీ నరసు మొదట మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో ట్యూటర్. డిమాన్‌స్ట్రేటర్‌గా కొంతకాలం పని చేసారు. ఆ తర్వాత 1897లో భౌతికశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. 1898 - 99లలో అప్పటి హెడ్ మఫెట్ అనే బ్రిటీష్ ప్రొఫెసర్ సెలవుపై వెళ్ళగా ఆ బాధ్యతలు నరసు నిర్వహించారు. భౌతిక, రసాయనిక డిగ్రీ క్లాసులన్నీ ఈయన ఆధ్వ ర్యంలోనే నడిచేవి. ఈయన మేధో సంపత్తి ఎంతటిదంటే - అకాడమిక్‌గా అన్ని సమస్యలకు పరిష్కారాలు చూపుతూ, అన్ని విషయాలకు వివరణలు ఇస్తూ ఆనాటి



> **ప్రొ. లక్ష్మీ నరసు తన అద్వితీయమైన మేధో సంపత్తితో వారి అహాన్ని అణిచి వేస్తుండేవారు. ఆ రోజుల్లో బ్రిటిష్ ప్రొఫెసర్ విల్సన్ డైనమిక్స్‌లో పెద్ద ఉద్దండుడని ఒక అభిప్రాయం ఉండేది. ఒకసారి ప్రొఫెసర్ లక్ష్మీ నరసు ఆయనకే కొన్ని విషయాలు వివరించాల్సి వచ్చింది. విపులంగా వివరించి, చివరగా ఓ మాట అన్నారు - "ప్రొఫెసర్ విల్సన్‌కు డైనమిక్స్ చెప్పగలిగినందుకు నా కెంతో ఆనందంగా ఉంది" - అని! భారతీయుడిగా ఆయన తన ఆత్మవిశ్వాసం ప్రదర్శించారు. తన దేశ ఔన్నత్యం చాటి చెప్పకోవడంలో ఎక్కడా ఏ మాత్రం తగ్గలేదు.**

బ్రిటిష్ ప్రొఫెసర్ల అహంకారాన్ని అణిచి వేస్తుండేవారు. దేశం బ్రిటీష్ పాలనలో ఉన్న రోజులు గనక, తాము పాలకులమని, ఇక్కడి భారతీయులు పాలితులనీ - ఓ చిన్నచూపు ఉండేది. తాము బ్రిటన్‌లో ఉన్నత చదువులు చదివి వచ్చిన వారమని - ఇక్కడి వారికి తమకు ఉన్నంత తెలివి, విజ్ఞత ఉండవని ఒక అభిప్రాయం ఉండేది.

కానీ, ప్రొ. లక్ష్మీ నరసు తన అద్వితీయమైన మేధో సంపత్తితో వారి అహాన్ని అణిచివేస్తుండేవారు. ఆ రోజుల్లో బ్రిటిష్ ప్రొఫెసర్ విల్సన్ డైనమిక్స్‌లో పెద్ద ఉద్దండుడని ఒక అభిప్రాయం ఉండేది. ఒకసారి ప్రొఫెసర్ లక్ష్మీ నరసు ఆయనకే కొన్ని విషయాలు వివరించాల్సి వచ్చింది. విపులంగా వివరించి, చివరగా ఓ మాట అన్నారు - "ప్రొఫెసర్ విల్సన్‌కు డైనమిక్స్ చెప్పగలిగినందుకు నా కెంతో ఆనందంగా ఉంది" - అని! భారతీయుడిగా ఆయన తన ఆత్మవిశ్వాసం ప్రదర్శిం చారు. తన దేశ ఔన్నత్యం చాటి చెప్పుకోవడంలో ఎక్కడా ఏ మాత్రం తగ్గలేదు. ఆయన కాలంలో పాలిస్తున్న బ్రిటిష్ పాలకుల్ని, అంతకు ముందు పాలించిన మొఘలుల్ని, ఇంకా ముందు పాలించిన ఢిల్లీ సల్తనేట్‌ను అందరినీ వదిలేసి - భారతదేశ చరిత్రలో ఇంకా వెనక్కి వెళ్ళి, అశోక చక్రవర్తితో ప్రభావితుడయ్యారు. అశోకుణ్ణి ప్రభావితం చేసిన శాక్యముని బుద్ధుడి బోధనలకు ఆకర్షితుడయ్యారు. ఈ దేశమూల సంస్కృతిలో భాగమయిన చార్వాక, లోకాయిత, జైన, బౌద్ధ జీవన విధానల గూర్చి లోతుగా అధ్యయనం చేశారు. చివరకు బుద్ధుని మార్గాన్ని ఎంచుకుని నవబౌద్ధుడిగా మారారు. 'ఈ విశ్వంలో ప్రతిదీ కార్యకారణ సంబంధంతో జరు గుతూ ఉందన్న' - బుద్ధుడి మాట వైజ్ఞానిక మేధావి అయిన ప్రొ.నరసుకు ఎందుకు నచ్చదూ? నచ్చింది! అందుకే బుద్ధుడి బాటలో నడుస్తూ. ఆయన బోధనల వెలుగుల్ని ప్రపంచానికి పంచారు.

ప్రతిభావంతుడైన విద్యావేత్తగా రాణించడం వల్ల మద్రాసులోనే పచియప్పన్ కళాశాలకు ప్రిన్సిపాల్ కాగలిగారు. బయటి ప్రపంచంతోనూ దగ్గరి సంబం ధాలు ఉంచుకోవడం వల్ల "నేషనల్ ఫండ్ అండ్ ఇండ స్ట్రియల్ అసోసియేషన్" అనే సంస్థ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. ఈ అసోసియేషన్ ధనికుల నుండి అధిక మొత్తంలో విరాళాలు సేకరించి, ఆ డబ్బుతో ఉత్సాహవంతులైన యువకుల్ని జపాన్‌కు పంపుతూ ఉండేది. వారు అక్కడ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుని వచ్చిన తర్వాత వారిని ఈ దేశ పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాముల్ని చేసేవారు, ఇలాంటి కార్యక్రమాలు ప్రొ. లక్ష్మీ నరసు పర్యవేక్షణలో జరుగుతూ ఉండేవి. ఈయన అనుభవాన్ని ప్రజ్ఞను ఆ అసోసియేషన్ పూర్తిగా వాడుకునేది. ఒక వైపు విద్యావేత్తగా, విద్యాసంస్థ పరిపాలనాదక్షుడిగా తన రోజువారీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూనే, మరో వైపు సమాజంలో కుల నిర్మూలన, బాల్యవివాహాలను అడ్డుకోవడం, విధవా పునర్వివాహాలు జరిపించడం వంటి వాటిపై దృష్టి పెట్టేవారు. హేతువాద దృక్పథంతో జీవితాన్ని తీర్చిదిద్దు కోవడం - వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉండేవారు.

తెలుగువారి బలహీనత ఏమంటే తమలోని మంచిని ఎలుగెత్తి చెప్పుకోలేరు. అటు బెంగాలీలకు, ఇటు తమిళులకూ ఉన్న ఆత్మవిశ్వాసం ధైర్యం తెలుగువారికి లేదు. ఆ గౌరవం నిలుపుకోవడం వీరికి రాదు. తెలుగు వాడయినందుకే ప్రొఫెసర్ లక్ష్మీ నరసు పేరు జాతీయ స్థాయిలో వినిపించకుండా పోయింది. డా.బి.ఆర్. అంబేద్కర్‌నే ప్రభావితుణ్ణి చేశాడంటే మాటలు కాదు కాదా? గుంటూరు ప్రాంతానికి చెందిన శూద్రుల్లో కాపుకులానికి చెందిన లక్ష్మీ నరసు కుటుంబం మద్రాసు (తమిళనాడు)కు వలసవెళ్ళి అక్కడ స్థిరపడింది. ఆ నిచ్చెన మెట్ల కుల సంస్కృతిని అసహ్యించుకున్న లక్ష్మీ నరసు - ఆ ప్రసక్తి అసలే లేని బౌద్ధంలోకి దారి వేసుకున్నారు. బ్రిటిష్ పాలనలో ఉండి, క్రిస్టియన్ విద్యాసంస్థలు విస్తరి స్తున్న దశలో, ఒక క్రిస్టియన్ కళాశాలలో ఉద్యోగం చేస్తూ కూడా తనకు కావల్సిన సత్యమార్గాన్ని సమ్యక్ మార్గాన్ని ఆయన అన్వేషించుకున్నారు. దాన్నే ప్రచారం చేశారు. ఉధృతంగా క్రైస్తవంలోకి మతమార్పిడులు జరుగుతున్న ఆ దశలో ఆవేగాన్ని అడ్డుకుని, బౌద్ధం ప్రచారం చేయడం ఎంతకష్టమైన పనో ఊహించు కోవాల్సిందే. బ్రిటీషు ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ చేయడం మరింత కష్టం. అయినా సరే, ధీశాలి అయిన ప్రొ.నరసు లాంటి వారికే అది సాధ్యం! ఒక ధ్యేయాన్ని సాధించాలంటే తప్పదు - ఎన్ని ప్రతి బంధకాలు అడ్డొచ్చినా ముందడుగు వేయాల్సిందే! ప్రొ. లక్ష్మీ నరసు జీవితం ఈతరం యువతీ యువకులకు ఆదర్శం కావాలి, మత రాజకీయాలు చేస్తూ మారణకాండలు జరిపిస్తున్న ప్రభుత్వాలను ఎదుర్కో వాలంటే ఈ తరం యువతీ యువకులు ధైర్యంగా నిలబడక తప్పదు. తమకు కావల్సిన సమతా మార్గాన్ని ఎంచుకోక తప్పదు.

> **బ్రిటిష్ పాలనలో ఉండి, క్రిస్టియన్ విద్యాసంస్థలు విస్తరిస్తున్న దశలో, ఒక క్రిస్టియన్ కళాశాలలో ఉద్యోగం చేస్తూ కూడా తనకు కావల్సిన సత్యమార్గాన్ని సమ్యక్ మార్గాన్ని ఆయన అన్వేషించుకున్నారు. దాన్నే ప్రచారం చేశారు. ఉధృతంగా క్రైస్తవంలోకి మతమార్పిడులు జరుగుతున్న ఆ దశలో ఆవేగాన్ని అడ్డుకుని, బౌద్ధం ప్రచారం చేయడం ఎంతకష్టమైన పనో ఊహించు కోవాల్సిందే. బ్రిటీషు ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ చేయడం మరింత కష్టం.**

- సుప్రసిద్ధ సాహితీ వేత్త విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్.(మెల్బోర్న్ నుంచి)

> **ప్రతీ ఇంటిలో మహిళగా, గృహిణిగా అనేక సేవలందిస్తున్న మహిళల శ్రమను ఇకనైనా గుర్తించాలి. గౌరవించాలి. మహిళలు, బాలికలు,గృహిణిలపై జరుగుతున్న దాడులు, అణిచివేతలు, హింసపై మనమందరం గళమెత్తాలి. మహిళా సాధికారత దిశగా ప్రయాణం చేయాలి. చట్టాలు చేయడమే కాదు వాటిని సక్రమంగా అమలు చేసే బాధ్యత పాలకులదేనని మరవరాదు. ముఖ్యంగా మహిళా చట్టాలపై గృహిణిలకు, బాలికలకు అవగాహన కల్పించాలి. వారి భద్రతకు, అభివృద్ధి కోసం పురుషులు, ప్రభుత్వాలు, మీడియా, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సహకరించుటయే ఈ దినోత్సవ ప్రాధాన్యత అని గ్రహించాలి..**

'గృహహింస' ఆగేదెన్నడో!?'




దేశవ్యాప్తంగా నవంబర్ 3వ తేదీన 'జాతీయ గృహిణీల దినోత్సవం' జరుపుతూ వివిధ కార్యక్రమాలు చేపడతూ, అభినందనలు తెలుపుతూ ఉంటారు. కానీ నేటికీ దేశంలో 81.2 శాతం మహిళలు వెట్టిచాకిరి వలలో జీవితాలు గడపడం గమనార్హం. 'ఇంటికి దీపం ఇల్లాలే' అనే పేరుతో మహిళలను ఇంటికే పరిమితం చేస్తూ వంటింటికే తన జీవితం అంతా అంకితం చేస్తున్నారు. ఎన్ని సామర్థ్యాలు ఉన్నా మహిళల ఎదుగుదలకు అడ్డుకట్ట వేసేందుకు మన దేశంలో ఉన్న పితృస్వామిక కుటుంబ వ్యవస్థ నిర్మించ బడింది. దానికి పాలకులు ఎప్పటికప్పుడు ఆజ్యం పోస్తూనే ఉన్నారు. అనేక సామాజిక పోరాటాల ద్వారా ముఖ్యంగా సావిత్రి బాయ్ పూలే, జ్యోతిరావు పూలే, రఘుపతి వెంకట రత్నం నాయుడు, గురజాడ, వీరేశలింగం, అంబేద్కర్ వంటి ఎందరో సంఘసంస్కర్తలు కృషి ఫలితంగా దేశంలో మహిళలకు చదువు, ఉద్యోగం, హక్కులు, చట్టాలు వచ్చాయి. అంతేకాకుండా వరకట్న నిషేధ చట్టం, నిర్భయ చట్టం, దిశా, 2005లో వచ్చిన గృహహింస నిరోధక చట్టం తీసు కొచ్చారు. అయినప్పటికీ మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఎక్కడ చూసినా మహిళల పట్ల వివక్షత, లైంగిక వేధింపులు, దాడులు జరుగుతూనే ఉన్నాయి. దేశంలో చాలా కుటుంబాల్లో మహిళలపై జరుగుతున్న దాడులు, హింసలు వెలుగు చూడని కోకొల్లలు. ముఖ్యంగా వరకట్న వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటున్న మహిళలెందరో? ఆ తల్లిదండ్రులు కడుపుకోత తీరేదెన్నెడు? అనాథలుగా మిగులు తున్న వారి పిల్లలకు రక్షణ ఎవరు !? అనే ప్రశ్న వెంటాడుతూనే ఉంది.

ఇక పిల్లలను కని, పెంచి పెద్ద చేసిన మాతృమూర్తిగా, తల్లిదండ్రులు (లేదా) పెద్దవారు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన (లేదా) తాను ఇష్టపడిన వ్యక్తిని వివాహం చేసుకుని ప్రతీక్షణం తన జీవితాన్ని తన కుటుంబం కోసం తాను వెలుగుతూ, కరగుతూ తన జీవితాన్ని అర్పించే గృహిణిల త్యాగం కొలవగలమా...!? వెలకట్టలేని ఆ జీవితాలను మానవతా వాదులుగా మనమే (మగవారం) మనలో సగభాగంగా అన్ని విధాలుగా తీర్చిదిద్దాలి. గృహిణిలు అంటే వంటింటికే పరిమితం అనే భావన నుంచి బయటపడాలి. వారి శ్రమలో భాగస్వాములు కావాలి. కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉండాలి. సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలి. మత, కుల, లింగ ఆధారంగా అణిచి వేయరాదు. ముఖ్యంగా మహిళల చదువులకు పెద్దపీట వేయాలి. మహిళల ఆరోగ్యానికి కుటుంబ సభ్యులు. ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ఎందుకంటే మహిళల్లో ముఖ్యంగా గృహిణిల్లో చాలామంది పోషకాహారం లోపం ఎక్కువగా ఉంటుందని ఆరోగ్య సర్వే పేర్కొంటుంది. కరోనా కాలంలో ఎక్కువగా వీరికే నష్టం వాటిల్లింది. ఇంటిలో తల్లిదండ్రులు, అత్తమామలు,భర్త, పిల్లల పోషణలోనే గృహిణిల జీవితం గడిచిపోతుంది. దీంతో వీరి ఆరోగ్యం క్షీణిస్తుంది. చదువుకుని, ఉద్యోగం చేస్తున్న గృహిణిల జీవితాల్లో కూడా అణచివేత, హింసా జరుగుతూనే ఉంది. మహిళలు, గృహిణిలకు ఆర్థిక స్తోమత, స్వాతంత్ర్యం కంటే సామాజిక న్యాయం కావాలి. మగవారితో సమానంగా మహిళలకు స్థానం కల్పించాలి. ప్రస్తుతం వచ్చిన చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం తక్షణమే అమలు చేయాలి. అంతేకానీ 2029 నుంచి అమలు చేస్తాం అనే భావన వెనుక ఉన్న అణిచివేసే గుణాన్నిప్రశ్నించాలి? ఈరోజు అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. ఇటీవల కాలంలో దేశ భద్రతకు సంబంధించిన ఆర్మీ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో, క్రీడల్లో మహిళలు రాణించారు. ఎన్నో అద్భుతాలు సృష్టించారు. ప్రతీ ఇంటిలో మహిళగా, గృహిణిగా అనేక సేవలందిస్తున్న మహిళల శ్రమను ఇకనైనా గుర్తించాలి. గౌరవించాలి. మహిళలు, బాలికలు, గృహిణిలపై జరుగుతున్న దాడులు, అణిచివేతలు, హింసపై మనమందరం గళమెత్తాలి. మహిళా సాధికారత దిశగా ప్రయాణం చేయాలి. చట్టాలు చేయడమే కాదు వాటిని సక్రమంగా అమలు చేసే బాధ్యత పాలకులదేనని మరవరాదు. ముఖ్యంగా మహిళా చట్టాలపై గృహిణిలకు, బాలికలకు అవగాహన కల్పించాలి. వారి భద్రతకు, అభివృద్ధి కోసం పురుషులు, ప్రభుత్వాలు, మీడియా, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సహ కరించుటయే ఈ దినోత్సవ ప్రాధాన్యత అని గ్రహించాలి.. అంతేకానీ, మొక్కుబడిగా సంబరాలు, సత్కారాలు చేసి చేతులు దులుపుకోరాదు.

- ప్రసాదరావు, సెల్: 6305682733

ఓటెయ్యాలోచ్



ముద్దరకాలం ముంచుకొచ్చింది
సుద్దులన్నీ సంకనెక్కే సమయం
సర్రున జారుతా వచ్చేసింది
మధ్యంతరమో
అభ్యంతరమో ఏరుకలే గానీ
సన్నాహాలన్నీ పడగలిప్పుతుంటే
సమస్యంతా ఆడనే కూలబడింది

ఓటెయ్యాలోచ్ అంటూ
సంతోషం ఉట్టినెక్కి ఎక్కిరిస్తాంటే
గాలి కబుర్లన్నీ
గోడీలకు తగులుకుంటున్నాయి
పాత అజెండా పేజీలన్నీ
పూర్తి కాకముందే
కొత్త పలుకులు
రంగులద్దుకున్నాయి

గడపగడపకో జెండా పాతేసి
అడుగడుగునా పథకాల్ని చల్లేస్తామని
మడుగులొత్తే కాలం
కడగడపలోకొచ్చి కూర్చుంది
ఓటెయ్యాలోచ్ అంటూనే
ఉరకలేసే ఉత్సాహాన్ని
పచ్చనోటులో చుట్టేసి విసిరేసింది

ఇప్పుడు కాలానికేసి చూడాలి
ఖద్దరు కార్ల చక్రాలకేసి పొంచాలి
గల్లి గల్లీలోన గిల్లిపొయ్యే
ఓట్ల ఉరకలన్నీ గమనించాలి
తూట్లుపడ్డ తుండుగుడ్డలేసి
తూగుతూ కదలాలి

ఓటెయ్యాలోచ్ అంటూ
మడతపడిన అంగీలను విదిలించి
ఆకలి పేగుల్ని మడతెట్టి
పరుగులు పెట్టాలి
ఓట్లకాలం నోట్ల లెక్కన
ఎగిరొచ్చే సమయం వచ్చేస్తుంది
సుమీ

- నరెద్దుల రాజారెడ్డి సెల్: 9666016636


ప్రమాదకరమైన ఆర్‌ఎస్‌ఎస్ దృక్కోణం!

నాగ్‌పూర్‌లో ఏటా విజయదశమి ర్యాలీలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ చేసే ప్రసంగంలో సంఘపరివార్‌కు సంబంధించి కొన్ని అధికారిక ప్రకటనలు వుంటాయి. గత కొన్నేళ్ళుగా సాగిన విజయదశమి ప్రసంగాల మాదిరిగానే ఈ ఏడాది అక్టోబరు 24న జరిగిన ర్యాలీలో కూడా మోహన్ భగవత్ ప్రసంగం ఇదే థీమ్‌తో సాగింది. మోడీ ప్రభుత్వంతో సంఘ్ పూర్తిగా పెనవేసుకుపోయింది. ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకత్వంతో నడిచే ప్రభుత్వ ప్రాపంచిక దృక్కోణాన్ని వివరించింది. ఈసారి, మోహన్ భగవత్ ప్రసంగం రాబోయే లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధతను ప్రస్తా వించింది. బీజేపీకి, ప్రభుత్వానికి వెనుకదన్నుగా వుండాలంటూ ఆర్‌ఎస్‌ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. భారతదేశాన్ని మహత్తర శక్తిగా రూపొందించేందుకు మోడీ ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తోందంటూ భగవత్ వ్యాఖ్యానించారు. అయితే భారత్ పురోగమించాలని కోరుకోని కొంతమంది వ్యక్తుల వల్ల కొత్త ముప్పు ఎదురవు తోందని భగవత్ వ్యాఖ్యానించారు. "అందుకే వారు సమాజంలో వివక్ష సృష్టించడానికి, నిర్మాణాత్మక సమిష్టి కృషిని విచ్ఛిన్నం చేయడానికి యత్నిస్తుంటారు. వేర్పాటు వాదాన్ని, ఘర్షణను సృష్టిస్తుంటారు." ఈ విధ్వంసకర శక్తులను 'సాంస్కృతిక మార్క్సిస్టులు లేదా వోక్ లేదా మేల్కొలుపు వ్యక్తులు"గా ఆయన వ్యాఖ్యానించారు. ఈ శక్తులు ఎలా పని చేస్తుంటాయో ఒక చీకటి దశ్యాన్ని చిత్రించారు. "వారి పద్ధతిలో మీడియాను, విద్యారంగాన్ని పూర్తిగా నియంత్రిస్తారు. విద్య, సంస్కృతి, రాజకీయాలు, సామాజిక వాతావరణాన్ని అయోమయానికి గురిచేయడం, గందరగోళ పరచడం, అవినీతి రంగాల్లోకి నెట్టడం వంటివి వుంటాయి." అని సెలవిచ్చారు.

ఈ వంకర, టింకరలతో కూడిన, నిగూఢమైన సూత్రీకరణలు దేనితో రూపొందాయి? 'సాంస్కృతిక మార్క్సి స్టులు' అని ఒక పదాన్ని భగవత్ ఉపయోగించడం ఆసక్తికరం. అంతర్జాతీయంగా మితవాదులు, నయా ఫాసిస్ట్ వర్గాలు ఈ పదాన్ని ఉపయోగిస్తూ వుంటాయి. వారు పేర్కొన్న ప్రకారం, 'సాంస్కృతిక మార్క్సిజం' అనేది పశ్చిమ దేశాల నైతిక విలువలను, నాగరికతను ధ్వంసం చేసి, రాజకీయ దిద్దుబాటు అనే ఉన్నత భావనను విధించే ఒక కుట్ర. ఆర్‌ఎస్‌ఎస్ ఈ పదాన్ని అరువుకు తెచ్చుకోవడంలో ఉద్దేశం తెలిసిందే. ఆర్‌ఎస్‌ఎస్ ఫాసిస్టు సిద్ధాంతాన్ని, భారతీయ సమాజాన్ని, సంస్కృతిని ఏకరూపతగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ పద్ధతుల్ని విమర్శించే వామపక్ష, ప్రజాతంత్ర శక్తులన్నిటిపై 'కల్చరల్ మార్క్సిజం' అనే ముద్ర వేస్తోంది. వాస్తవానికి, 1920ల్లో మార్క్స్ నుండి వారు దూరంగా వెళ్లిపోయారని మోహన్ భగవత్ స్వయంగా అంగీ కరించినపుడు, సాంస్కృతిక మార్క్సిజమనే దానికి అర్థముందా ?

జాతి దురహంకారం వివిధ రకాల మైనార్టీల పట్ల వివక్షకు వ్యతిరేకంగా మాట్లాడే వారిపై దాడికి 'వోక్', 'వోక్ కల్చర్' అన్న పదాలను కూడా మితవాద శక్తులు ఉపయోగిస్తుంటాయి. అయితే, ఇక్కడ కూడా, 'వోక్'ను ఆచరించేవారు మార్క్సిస్టులు కాదు, పశ్చిమ దేశాల్లో బూర్జువాలు-ఉదారవాదులే దీనిని ఆచరిస్తుంటారు. భారతీయ సంస్కృతి నుండి వేరు పడినందుకు భారత్‌లోని వామపక్ష శక్తులపై దాడి చేసేందుకు అల్ట్రా-కన్జర్వేటివ్‌ల హక్కును భగవత్ గుడ్డిగా అనుకరించారు. తద్వారా విద్యా వ్యవస్థకు మతం రంగు పులమడానికి, జెఎన్‌యు వంటి విశ్వ విద్యాలయాలను లక్ష్యంగా చేసు కోవడానికి ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలో జరుగుతున్న యత్నాలను సమర్థించుకోవాలని చూస్తోంది. విద్యారంగం మాదిరిగానే, మీడియాను కూడా నియంత్రించడానికి, అణచివేయడానికి వారు ప్రయత్నిస్తున్నారు. 'న్యూస్ క్లిక్'పై దాడి ఈ కోవకు చెందినదే.

ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ వాస్తవ లక్ష్యం వామపక్షాలు. పూణేలో ఇటీవల ఒక పుస్తకావిష్కరణ సభలో ఆయన చేసిన ప్రసంగాన్ని చూసినట్లైతే, ఈ విషయం స్పష్టమవుతుంది. విద్యావ్యవస్థలోకి, ఇతర వ్యవస్థల్లోకి చొచ్చుకుపోయిన వామపక్ష ఆవరణానికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని ఆ కార్యక్రమంలో ఆయన పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం కోసం వివిధ సామాజిక అణచివేతలకు గురైన గ్రూపులు తమ హక్కుల కోసం గట్టిగా నినదించటం ఆర్‌ఎస్‌ఎస్‌ను ఎక్కువగా కలవరపరుస్తోంది. ఏ రాష్ట్రం లేదా ప్రాంతీయ ఆకాంక్షలనైనా విచ్ఛిన్నకరమైనవిగానే పరిగణిస్తోంది. మణిపూర్‌లో హింస, ఘర్షణలు విదేశీ, విధ్వంసకర శక్తుల కారణంగా చోటు చేసుకున్నాయి



తప్ప...ఈశాన్య భారతంలో బీజేపీ, సంఘ పరివార్ పెంచి పోషిస్తున్న సంకుచిత అస్తిత్వ రాజకీయాల వల్ల కాదని భగవత్ అనుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. భగవత్ వ్యక్తం చేసిన అభిప్రాయాలనే అదేరోజు ఢిల్లీలో దసరా ర్యాలీలో ప్రధాని మోడీ కూడా వ్యక్తం చేశారు. కులతత్వం, ప్రాంతీయవాదం పేరుతో దేశాన్ని విభజించడానికి ప్రయత్నిస్తున్న శక్తులను ఓడించడం గురించి ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తయారు చేసేందుకు తాను ప్రయత్నిస్తున్న సమయంలో, కులతత్వం ద్వారా దేశాన్ని విభజించే సాధనంగా కులగణన డిమాండ్‌ను మోడీ చూస్తున్నారు. అయోధ్యలో రామాలయాన్ని ప్రారంభించడమే జాతీయ పునరుజ్జీవనానికి చిహ్నంగా మోహన్ భగవత్, మోడీలు చూస్తున్నారు. విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా దీన్ని ఒక సాంస్కృతిక ఐక్యతా చిహ్నంగా వారు చూపుతున్నారు.

భగవత్, మోడీలు చేస్తున్న ప్రసంగాలు చూస్తుంటే, హిందూత్వ నిరంకుశ రాజ్యస్థాపన దిశగా వారి యత్నాలు ఉన్నాయనేది స్పష్టం. అన్ని 'పరాయి' శక్తులను ఏరిపారేసేం దుకు విద్యా వ్యవస్థను, బహుళ సంస్కృతుల వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటారు. ఈ వినాశకరమైన, ప్రమాదకరమైన లక్ష్యాన్ని సాధించేందుకు ఆర్‌ఎస్‌ఎస్, మోడీ ప్రభుత్వం పూర్తిగా పెనవేసుకుని తన విశృంఖుల రూపాన్ని ప్రదర్శిస్తున్నాయి.

> **భగవత్, మోడీలు చేస్తున్న ప్రసంగాలు చూస్తుంటే, హిందూత్వ నిరంకుశ రాజ్యస్థాపన దిశగా వారి యత్నాలు ఉన్నాయనేది స్పష్టం. అన్ని 'పరాయి' శక్తులను ఏరిపారేసేందుకు విద్యా వ్యవస్థను, బహుళ సంస్కృతుల వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటారు. ఈ వినాశకరమైన, ప్రమాదకరమైన లక్ష్యాన్ని సాధించేందుకు ఆర్‌ఎస్‌ఎస్, మోడీ ప్రభుత్వం పూర్తిగా పెనవేసుకుని తన విశృంఖుల రూపాన్ని ప్రదర్శిస్తున్నాయి.**

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

బడంగ్‌పేట్ మేయర్, కాంగ్రెస్ అభ్యర్థి ఇంట్లో ఐటీ సోదాలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కాంగ్రెస్ నేతలపై గురువారం జరిగిన ఐటీ దాడులు కలకలం రేపాయి. రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామ శివారులో కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఇంటితో పాటు ఆయనకు సంబంధించిన పలు కార్యాలయాలు, ఫామ్‌హౌస్‌లపై ఐటీ దాడులు జరిగాయి. బాలాపూర్ గ్రామంలోని మేయర్ ఇంటికి గురువారం తెల్లవారుజామున 5 గంటలకు వచ్చిన ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అయితే ఆ సమయంలో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి తిరుపతిలో ఉన్నారు. దాంతో ఇంట్లో మేయర్ కూతురు ఒకరే ఉన్నారు. ఆమె ఫోన్‌ను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మేయర్ భర్త నరసింహారెడ్డి ఢిల్లీ నుంచి హుటాహుటిన తన స్వగృహానికి చేరుకున్నారు. దాదాపు 15 నిమిషాల పాటు సోదాలు చేసి తిరిగి వెళ్ళిపోయారు.

కక్షతోనే ఐటీ దాడులు : మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనపై కావాలని రాజకీయ కక్ష సాధింపు సాధిస్తున్నారని, కాంగ్రెస్ టికెట్ రాకుండా అడ్డుకోవడం జరిగిందని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఆరోపించారు. ఐటీ దాడులపై ఆమె స్పందిస్తూ.. తమను మానసికంగా వేధించటానికే బీఆర్ఎస్, బీజేపీ కుట్రపన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, పారిజాత నర్సింహారెడ్డి తాజాగా మహేశ్వరం నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించి భంగపడ్డారు. ఆ టికెట్ కోసం టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి రూ. 10 కోట్ల నగదు, 5 ఎకరాల భూమి ఇచ్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఐటీ రైడ్స్ జరగడం తీవ్ర కలకలం రేపుతుంది.

రాష్ట్రంపై ఈసీ నజర్

- గతం నుంచి గుణపాఠాలు
- ఖరీదైన ఎన్నికలుగా ముద్ర
- డేగకన్నుతో పర్యవేక్షణ





నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై భారత ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టిందా ? అడుగడుగూ డేగ కన్నుతో చూస్తోందా ? ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అనుమానిస్తోందా ? రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయాన్ని సైతం కెమెరా లెన్స్‌లో పరిశీలిస్తోందా ? అంటే అవుననే సమాధానం ఆయా వర్గాల నుంచి వస్తున్నది. ఇటు రాజకీయ విశ్లేషకులు, అటు ఎన్నికల కమిషన్ అధికారులు ఈ సంగతిని అంగీకరిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్నికలు జరుగుతున్న ఆరు రాష్ట్రాల కంటే తెలంగాణ ఎన్నికలే అత్యంత ఖరీదైనవిగా భావిస్తున్నది. ఇందుకు 2018 చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, ఆతర్వాత వచ్చిన ఉప ఎన్నికలు రిపోర్టుల పరిశీలన తర్వాత సీఈసీ ఈనిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. డబ్బు, మద్యం తెలంగాణలో ఏరులై పారినా పట్టించుకోలేదనీ, అయినా అప్పట్లో అఖిల భారత సర్వీసు అధికారులతోపాటు అందరూ సర్కారుకు సహకరించారనే అరోపణలు, విమర్శలూ వచ్చిన విషయం విదితమే. ఇప్పుడా పరిస్థితి ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిసింది. అందుకే ప్రధానంగా చెక్‌పోస్టులను పెంచనున్నది. గతంలో వీటిని స్థానిక పోలీసులే పర్యవేక్షించేవారు. ఇప్పుడు స్థానిక పోలీసులకు అదనంగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)బలగాలను సైతం వాడుతున్నది. గత నెల 22 నుంచి అమల్లోకి తెచ్చింది. ఇప్పుడున్న 148 చెక్‌పోస్టుల సంఖ్యను మరింత పెంచాలని భావిస్తున్నది. అవసరమైతే 300 నుంచి 350 వరకు ఏర్పాటు చేయాలనే యోచనలో ఉంది. తద్వారా రెండంచల విధానానికి శ్రీకారం చుట్టనుంది. ఎన్నికల్లో మద్యం, డబ్బు ప్రభావం లేకుండా నిర్వహించాలని భావిస్తున్నది. అంతేగాక గతంలో కోడ్ ఉల్లంఘనలు చాలా జరిగినా చర్యలు తీసుకోలేదనే ఫిర్యాదులు సీఈసీకి వెళ్లాయి. ఈసారీ వాటిపైనా నిఘా పెట్టింది. అందుకే ప్రతినియోజకవర్గానికి ఒక ప్రత్యేక పరిశీలకుడిని నియమిస్తున్నది. ఇప్పటికే నియామకాలు చేపట్టింది. వీరితోపాటు ఆర్థిక పరిశీలకులూ ఉంటారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో ఉన్న కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక పరిశీలకుల ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుంది. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పోలీస్‌వ్యవస్థ కఠినంగా వ్యవహరించేలా ఇప్పటికే ఆదేశాలిచ్చింది. వాహనాలు తనిఖీలు చేయడం, ఎప్పటికప్పుడు డబ్బు, మద్యం రవాణాను నిరోధించడం, కేసులు పెట్టడం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే ఈ మారు కొత్తగా ప్రభుత్వ వాహనాలను సైతం తనిఖీ చేయాలనే ఆదేశాలు కేంద్రం బృందం హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా ఇచ్చింది. రెట్టింపు స్థాయిలో 100 కంపెనీల సీఆర్‌పీఎఫ్ పోలీసులను వినియోగిస్తున్నారు. సీసీ కెమెరాలతో నిశిత పరిశీలన చేయాలని మార్గదర్శకాలు జారీచేసింది. ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వ ఎన్‌ఫోర్స్‌మెంటు ఏజెన్సీలను వాడుకుంటున్నది. దాదాపు 20 ఏజెన్సీలు ఉండగా, వాటి నుంచి కూడా నివేదికలు తెప్పించుకుంటున్నది. అలాగే మద్యం అమ్మకాలనూ పర్యవేక్షిస్తున్నది. స్టాకు ఎంతుంది ? ఎంత అమ్మాలి ? ఎంత అమ్ముతున్నారు ? తదితర వివరాలనూ నమోదుచేయిస్తున్నది. మునుగోడు ఉప ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీ భారీగా జరిగినా స్వల్పమొత్తంలో పట్టుకోవడంపై నివేదిక అధ్యయనం అనంతరం సీఈసీ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. డబ్బు సుమారు రూ.4.66 కోట్లు, మద్యం 6143 లీటర్ల మేర మాత్రమే స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలది అవగాహనారాహిత్యం : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిల విమర్శలు వారి అవగాహనారాహిత్యానికి అద్దం పడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మానకొండూరు నియోజకవర్గం బీజేపీ ఇన్‌ఛార్జీ గడ్డం నాగరాజు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ పప్పు రేవంత్ రెడ్డి, ఇండియా పప్పు రాహుల్ గాంధీ అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అవినీతి గురించి రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుందని తెలిపారు. బ్రిడ్జి కూలిపోతుందని ఇంజినీర్ల మాదిరిగా ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని కోరారు. దేశంలో అతి పెద్ద అవినీతిపరుడు రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకున్న రాహుల్ దేశంలో ఎవ్వరినీ అడిగినా కాంగ్రెస్ అంటే స్కాంగ్రెస్ అని చెబుతారన్నారు. పంచ భూతాలను.. ఆకాశాన్ని, పాతాళాన్ని మింగిన అవినీతి తిమింగాలాలు కాంగ్రెస్ నాయకులనీ, ఆ పార్టీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రధాన మంత్రులు అవినీతికి పాల్పడిన చరిత్ర వారిదన్నారు. పార్టీ పేపర్‌లో నేషనల్ హెరాల్డ్‌లో కూడా అవినీతికి పాల్పడి సీబీఐ, ఈడీ విచారణ ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మాణానికి రూ.80 వేల కోట్లు ఖర్చయితే, రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని? ప్రశ్నించారు. 2008 లో వేసిన ప్రాణహిత అంచనా 40 వేల కోట్లు అందులో రిజర్వాయర్లు లేవు. కాలువలకు, పంపు హౌసులకు అంత పెట్టారు.. 15 ఏళ్ల తర్వాత అంచనాలు పెరగవా ? అని ప్రశ్నించారు. ప్రాణహిత నదిలో నీటి లభ్యత తక్కువ ఉందనీ ఎలాంటి కరువు వచ్చిన తెలంగాణ ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని.. శబరి, ప్రాణహిత, గోదావరి కలిసే ప్రాంతంలో. కేసీఆర్ మేడిగడ్డకు అంకురార్పణ చేశారు. తమ్మిడిహెట్టి నుంచి నీరు ఎల్లంపల్లికి వచ్చే బదులు ఎక్కువ నీటిని మేడిగడ్డనుంచి తెచ్చే విధంగా ప్రాజెక్టు రూపొందించారు. తెలంగాణ జాతి సంపద కాళేశ్వరం ప్రాజెక్టు ఎల్లంపల్లి నుంచి మిగతా ప్రాజెక్టు యధావిధిగానే ఉందని కేటీఆర్ చెప్పారు. సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ, మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ సాగర్, గందమల్ల ఇలా దాదాపు 10 కొత్త జలాశయాలు నిర్మించినందున తెలంగాణ దేశంలోనే అతిపెద్ద ధాన్యాగారంగా తయారైందని తెలిపారు.

టెన్త్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు 17

- ఆలస్య రుసుంతో డిసెంబర్ 20 వరకు అవకాశం
- ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదోతరగతి పరీక్షలు-2024 మార్చిలో హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు గడువు ఈనెల 17 వరకు ఉన్నది. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం రూ.50తో వచ్చేనెల ఒకటి వరకు, రూ.200తో అదేనెల 11 వరకు, రూ.500తో 20 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని తెలిపారు. ఆయా తేదీల్లో సాధారణ సెలవులుంటే మరుసటి రోజు చెల్లించొచ్చని సూచించారు. విద్యార్థులు ఇతర సమాచారం కోసం www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. వచ్చేఏడాది మార్చిలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులంతా సకాలంలో ఫీజు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకూ రూ.125 ఫీజు చెల్లించాలని సూచించారు. ఫెయిలైన విద్యార్థులు మూడు సబ్జెక్టుల కంటే తక్కువుంటే రూ.110, ఎక్కువుంటే రూ.125 కట్టాలని తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు రూ.125తోపాటు రూ.60 అదనంగా చెల్లించాలని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం పట్టణాల్లో రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల కంటే తక్కువుంటే వారికి ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తరి పొలం 2.5 ఎకరాల కంటే తక్కువ, మెట్ట పొలం ఐదెకరాల్లోపుంటే ఆ విద్యార్థులకూ ఫీజు మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు. అయితే నిబంధనల ప్రకారం ఎంఆర్‌వో (తహశీల్దార్) ఇచ్చే ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు.

ఖమ్మం నగరంలో అరాచకాలు, భూఆక్రమణలు

- సామాన్యులు బతకలేని పరిస్థితి
- అభివృద్ధి చేసే నాయకుడు కావాలా.. అరాచకాలు చేసే నాయకుడు కావాలా..
- ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల, పొంగులేటి



నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి కాంగ్రెస్ పార్టీని బతికించింది ఆర్య వైశ్యులు అని, వామపక్ష భావజలంతో నైజాంకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉన్న ఖమ్మం.. నేడు అరాచకాలకు, అవినీతికి, భూ కబ్జాలకు ఆవాసమై సామాన్యులు బతకలేని పరిస్థితి దాపురించిందని కాంగ్రెస్ ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలోని స్థానిక 32వ డివిజన్‌లో బొలిశెట్టి నాగేశ్వరరావు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల అభ్యర్థులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. నిన్న జరిగిన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటమికి భయపడి దిగజారుడు మాటలు మాట్లాడారన్నారు. దళిత బంధు, బీసీ బంధు పేరుతో ఎస్సీలను, బీసీలను మోసం చేశారని విమర్శించారు.

నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎవరిని వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టలేదని, ఆర్య వైశ్యులు, ముస్లింల అండ లేకుండా ఖమ్మంలో ఏ నాయకుడూ కుర్చీ ఎక్కిన చరిత్ర లేదని, గతంలో కూడా ఆర్య వైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చానని, భవిష్యత్తులో కూడా అధిక ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ నాయకునికి ఉండాల్సిన లక్షణాలకన్నా భిన్నమైన లక్షణాలు కలిగి ఉన్న వ్యక్తి పువ్వాడ అజయ్ అని, కక్ష సాధింపు అతని నైజమని, ఏ సామాజిక తరగతి దగ్గరకు వెళితే ఆ పేరు తగిలించుకుని తిరుగుతున్న మేక వన్నె పులి అని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి చేసే తుమ్మల కావాలో... అరాచకాలు చేసే అజయ్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ప్రశాంతమైన జీవితం గడపాలంటే, అరాచకాలు లేని ఖమ్మంను చూడాలంటే తుమ్మల నాగేశ్వరరావుని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మాజీ కార్పొరేటర్లు నాగండ్ల దీపక్‌చౌదరి, వడ్డేబోయిన నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు సుగ్గల ఈశ్వరలింగం, యెర్నేని రామారావు, మానుకొండ రాధా కిషోర్, శెట్టి రంగారావు, పొదిలి రవికుమార్, తాళ్లూరి హనుమంతరావు, కోసూరి రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

మణిపూర్ పరిస్థితులు ఇప్పటికీ అధ్వానం

- మణిపూర్ రచయిత్రి కుర్ ఫినా కిమ్ కోవా ఆవేదన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మణిపూర్ పరిస్థితులు ఇప్పటికీ అధ్వాన్నంగా ఉన్నాయనీ, కనీసం మతదేహాలకు కూడా దహన సంస్కారాలు చేసే పరిస్థితి లేదని మణిపూర్ రచయిత్రి కుర్ ఫినా కిమ్ కోవా ఆవేదన వ్యక్తం చేశారు. ఐదారు నెలలుగా 107 మృతదేహాలు మార్చురీలోనే ఉన్నాయని, వాటిని తీసుకెళ్లే పరిస్థితు లు కూడా లేవని తెలిపారు. భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి 'రాజకీయ, విద్యా, శాస్త్రీయ' అంశాలపై మూడు రోజుల 'శిక్షణ తరగతులు' హైదరాబాద్ మగ్దూం భవన్‌లో గురువారం ప్రారంభమయ్యాయి. సమావేశానికి ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సదాలక్ష్మి అధ్యక్షత వహించగా, ప్రారంభ సూచికగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి అనీరాజా ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఉస్తెల సృజన, ప్రధాన కార్యదర్శి నేదునూరి. జ్యోతి, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఛాయా దేవి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కరుణకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుర్ ఫినా కిమ్ కోవా మాట్లాడుతూ మణిపూర్ అల్లర్లను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం ప్రయత్నించ లేదని విమర్శించారు. మహిళలంతా ఐక్యంగా నిల బడితే ఎటువంటి సమస్యనైనా పరిష్కరించేం దుకు అవకాశం ఉంటుందంటూ, అందరూ ఐక్యంగా ముం దుకు సాగాలని పిలుపునిచ్చారు. మణిపూర్ ఘటన లో తమకు సంపూర్ణ మద్దతుగా నిలిచిన భారత మహిళా సమాఖ్యకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

అదానీకి ఖనిజ సంపద దోచిపెడుతున్న మోడీ సర్కార్ :అనీరాజా

మణిపూర్ ఖనిజ సంపదను అదానీకి దోచి పెట్టేందుకే కేంద్రం,మణిపూర్ బీజేపీ ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అనీ రాజా విమర్శించారు. మణిపూర్ అల్లర్లు పూర్తిగా సద్దు మణిగి, వారికి న్యాయం జరిగే వరకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీనిచ్చారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ శక్తుల సవాలును తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్పొ రేట్ శక్తులకు మేలు చేసి, వారికి మద్దతుగా నిలువడమే మోడీ ప్రభుత్వ లక్ష్మమని దుయ్యబట్టారు. అనేక పోరాటల ద్వారా సాధించుకున్న చట్టాలు కాగితాలకే పరిమితమవు తున్నాయనీ, ఆ చట్టాలకు కనీసం విలువ కూడా ఇవ్వడం లేదని దుయ్య బట్టారు. మహిళా సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు.

అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తల నియామకం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పలు అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ సమన్వయకర్తలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు నియమించారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి పార్టీ సీనియర్ లీడర్ ఉప్పల వెంకటరమణ, నాగార్జునసాగర్‌కు పార్టీ సీనియర్ నాయకులు కడారి అంజయ్య, వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్‌కు ఈగ మల్లేశం పార్టీ సమన్వయకర్తలుగా నియమితులయ్యారు.

బైండోవర్ పేరుతో పోలీస్‌ల వేధింపులు ఆపాలి : టీజేఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు టీజేఎస్ కార్యకర్తలను, నాయకులను బైండోవర్ పేరుతో వేధించడాన్ని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ కారులుగా నాటి జేఏసీ నాయకులుగా మాపై ఆనాడు సీమాంధ్ర పాలకులు మోపిన కేసుల ఆధారంగా పాత నేరాలు అనే పేరుతో పోలీసులు బైండోవర్ చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. స్థానిక పోలీసులు అధికార పార్టీ నాయకుల సూచనతో ప్రశ్నించే నాయకులను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని పేర్కొన్నారు.

మనిషే కులాన్ని పుట్టించాడు

- తెలివి ఎవడబ్బ సొత్తు కాదు..
- అవకాశాలను అందిపుచ్చుకోవటమే ముఖ్యం
- గిరిజన పారిశ్రామిక వేత్తల కృతజ్ఞతా సభలో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'కుల వ్యవస్థను నేను నమ్మను. కులాన్ని మనిషే పుట్టించాడు. ఫలానా కులం వారికి తెలివి తక్కువగా ఉంటుందని చెప్పటం తప్పు. తెలివి ఎవడబ్బ సొత్తు కాదు..అవకాశాలను అందిపుచ్చుకుని లక్ష్యంతో ముందుకు సాగితే విజయం వరిస్తుంది.'అని మంత్రి కేటీఆర్ చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సక్సెస్ మీట్‌లో మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ కులంలో పుట్టామనేది ముఖ్యం కాదని, అవకాశాలను అందిపుచ్చుకోవడం ప్రధానమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటున్నదని చెప్పారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు కావాలన్నారు. గిరిజన యువకులను పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే ఛీఫ్ మినిస్టర్ షెడ్యూల్ ట్రైబ్ ఎంటర్‌ప్రైన్యూర్, ఇన్నోవేషన్ పథకాన్ని అమలు చేస్తున్నదని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఉత్పత్తుల పార్కు పెడతామని చెప్పారు. ప్రభుత్వ సంస్థలతో కలసి పనిచేసేవాళ్లకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. వచ్చే నెల 3న మరోసారి విజయం సాధించి సక్సెస్ మీట్ జరుపుకుందాని చెప్పారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. గిరిజనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి వల్లనే గిరిజనులు చదువు తర్వాత ఉద్యోగం చేసే స్థాయి నుంచి ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదిగారని తెలిపారు.

సీపీఐ(ఎం.ఎల్)ఆర్ఐ 22 స్థానాల్లో పోటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీపీఐ(ఎంఎల్)ఆర్ఐ రాష్ట్రంలో 22 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ గడ్డం సదానందం,ఎల్.బి.నగర్ ఆర్ సంతోష్ కుమార్, ఇబ్రహీంపట్నం ముద్దగౌని రాజ్యలక్ష్మి తుంగతుర్తి మేకల అరుణ్‌తోపాటు 22మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. మ్యానిఫెస్టోలు, సంక్షేమ పథకాల బూచీతో ప్రజలను మరోసారి మోసగించడానికి పోటీ పడుతున్న బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించాలని పేర్కొన్నారు.

రూ. 4,69,82,030 నగదు స్వాధీనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ.4,69,82,030 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీంతో అక్టోబర్ 9 నుంచి నవంబర్ రెండో తేదీ ఉదయం తొమ్మిది గంటల వరకు స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.1,56,27,23,165కు చేరుకుంది. ఇప్పటి వరకు రూ.49,40,26,323 విలువైన మద్యం, రూ.24,79,45,654 విలువైన మత్తు పదార్థాలను పట్టుకున్నారు.

వట్టిపోతున్న.. జలాశయాలు

- మార్చి నెలను తలపిస్తున్న రిజర్వాయర్లు
- కనిష్ట స్థాయికి తగ్గిన నీటి మట్టం
- ఖరీఫ్‌కు కష్టం.. రబీకీ అందని సాగునీరు
- ఇప్పటికే జూరాలకు వారబందీ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పరవళ్ల తొక్కాల్సిన కృష్ణ, తుంగభద్ర నదుల జలకళ కనిపించడం లేదు. ఎగువనుంచి వరదలు ఆగిపోయాయి. వరుణుడు మొహంచాటేశాడు. దాంతో ఇప్పుడే మార్చి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే జూరాల అధికారులు వారబందీ ప్రకటించగా మరో వారం రోజుల్లో శ్రీశైలం నుంచి వచ్చే సాగు నీరు ఆగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఖరీఫ్‌కే సాగు నీరు కష్టంగా ఉంటే రబీ పరిస్థితులు తలచుకుంటేనే ఆందోళనకరంగా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, సాగు నీటి ఎద్దడితో ప్రత్యమ్నాయ సాగు ఏర్పాట్లపై దృష్టి సారించాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో జూరాల, శ్రీశైలం రిజర్వాయర్లతో పాటు 16 జలాశయాలున్నాయి. రాష్ట్రంలో వర్షాలు ఆశించినతం కురవకపోగా, ఎగువనా వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయి. నీటి నిల్వలు రోజురోజుకు తగ్గిపోయి బోసిపోయినట్లుగా కనిపిస్తున్నాయి. దాంతో భూగర్భజలాలు సైతం పడిపోతున్నాయి. శ్రీశైలంలో పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 67.98 టీఎంసీలు మాత్రమే ఉంది. గతేడాది ఇదే రోజు 143 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇక మునుముందు నీటి నిల్వలు మరింత తగ్గే అవకాశాలున్నాయి.

ఇక జూరాలలో 9.66 టీఎంసీలకు గాను 6.34 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది. గతేడాది 8.83 టీఎంసీల నీరు ఉంది. జూరాలకు మోస్తరు వరద రావడంతో నీటి నిల్వ తగ్గడం లేదు. మరో వారం రోజుల్లో వర్షాలు రాకుంటే జిల్లాలో కరువు ఛాయలు కమ్ముకునే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో వంద ఎకరాల ఆయకట్టుకు మించి సాగునీరు అందించే చెరువులు 1500 ఉన్నాయి. వంద ఎకరాల లోపు ఆయకట్టు ఉన్న చెరువులు 4200 ఉన్నాయి. వర్షాధారం మీద ఆధారపడి సాగు చేసే పాలమూరు జిల్లాలో చెరువుల ద్వారానే సాగు చేస్తారు. జిల్లాలో ప్రధాన సాగునీటి వనరులైన శ్రీశైలం ఇప్పటికే వట్టిపోయింది. దాంతో కల్వకుర్తి ఎత్తిపోతలతో సాగవుతున్న పంట పొలాలకు సాగునీరు కష్టమే. జూరాల ప్రాజెక్టు ఆధారంగా సాగునీరు అందుతున్న కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టులకు సైతం నీరందే అవకాశాలు లేవు. ప్రాజెక్టుల ద్వారా ఖరీఫ్‌లో 8.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందితే.. రబీలో 4లక్షల ఎకరాలకు సాగు నీరందుతోంది. పరిస్థితులు ఇలాగే సాగితే.. రబీలో సాగునీరు అందడం కష్టమే. ముఖ్యంగా వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలపై నీలినీడలు కమ్ముకున్నాయి. కాల్వల ద్వారా వచ్చే నీరు ఆగిపోతే మెట్ట పంటలు సైతం సాగు కావు.

> **ప్రత్యమ్నాయ సాగుపై దృష్టి సారించాలి**
>
> జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గుతున్నాయి. ముఖ్యంగా నదుల్లో నీటి ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. దాంతో జిల్లాలో రబీలో ప్రత్యమ్నాయ సాగుపై దృష్టి సారించే విదంగా చర్యలు తీసుకోవాలి. లేనిచో రైతులు వలసలు పోయే అవకాశాలు ఉన్నాయి.
>
> **- బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వనపర్తి**

అలుముకుంటున్న కరువు ఛాయలు..

ఉమ్మడి జిల్లాలో కరువు ఛాయలు కమ్ముకుంటున్నాయి. ముఖ్యంగా ఏడాది సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదయ్యింది. కర్నాటక, మహారాష్ట్రల నుంచి వరదలు మార్చి నెల వరకు వచ్చేవి. ఈసారి సెప్టెంబరులోనే నిలిచిపోయాయి. దాంతో తుంగభద్ర, కృష్ణానదుల్లో నీళ్లు లేక పిల్ల కాల్వలుగా మారాయి. నారాయణపేట జిల్లా కృష్ణ మండలం మొదలుకొని వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలో నదీ సమీప ప్రాంతంలో విరివిగా వివిధ రకాల పంటలు సాగయ్యేవి. ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ముఖ్యంగా ఖరీఫ్‌లో వర్షాలు లేక పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రబీలోనైనా సాగు చేసి నష్టాన్ని పూడ్చుకుందామంటే ఆస్థాయిలో సాగు నీరు అందే అవకాశాలూ లేవు. గతం పునరావృతం అయ్యే అవకాశాలు ఉండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబుపై ఈటల వ్యాఖ్యలు దారుణం

- టీటీడీపీ నేత అర్వింద్‌కుమార్‌గౌడ్ ఖండన

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు వేలు పెడుతున్నారంటూ బీజేపీ నేత ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అర్వింద్‌కుమార్ గౌడ్ ఖండించారు. గురువారం ఆయన ఇతర టీడీపీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ బీజేపీ ఎన్టీఆర్ జపం చేయటం లేదా? అని ప్రశ్నించారు. బీసీ వర్గాలను ప్రోత్సహించిన టీడీపీ, చంద్రబాబుపై ఈటల కామెంట్లు చేయడం దారుణమన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం బీఆర్ఎస్ సహా కాంగ్రెస్ నేతలు చంద్రబాబు జపం చేస్తున్నారని గుర్తు చేశారు. ఓట్ల కోసం చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడుతున్నారన్నారు. బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని మొదట ప్రకటించింది టీడీపీనేనని గుర్తుచేశారు. కొన్ని ప్రత్యేక కారణాల వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్నామని ప్రకటించారు. చంద్రబాబు సమయం ఇవ్వలేరన్న కారణంగానే పోటీచేయడం లేదన్నారు. బడుగు బలహీన వర్గాలకు కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం అని అన్నారు. సేవాభావంతో పుట్టిన పార్టీగా పేర్కొన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో టీడీపీ పనిచేస్తున్నదని చెప్పారు. సైబరాబాద్ ఎవరు నిర్మించారో ఈటలకు తెలియదా ? అని ప్రశ్నించారు. ప్రపంచపటంలో హదరాబాద్ పేరు ఎలా వచ్చిందో అందరికి తెలిసిందేనని చెప్పారు. చంద్రబాబు హైదరాబాద్ వచ్చినప్పుడు ప్రజలు, మహిళలు, యువత ఎంత స్పందన వచ్చిందో గమనించారా ? అంటూ నిలదీశారు. విలేకర్ల సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్, అధికార ప్రతినిధి అనూప్‌కుమార్ బుడిగి, ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు టి.హరికృష్ణ, సీనియర్ నాయకులు డాక్టర్ ఎ.ఎస్.రావు తెలిపారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	61,640	▼	110
22 క్యారెట్లు	56,500	▲	100
కిలో వెండి	77,700	▼	700



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 104
రిటైల్ (లైవ్)	రూ. 126
స్కిన్‌తో	రూ. 183
స్కిన్‌లెస్	రూ. 208

అధికార పార్టీకే అధిక విరాళాలెందుకు ?

రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు జరిగాయి.పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, కపిల్ సిబల్ కేంద్రం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకంలో పారదర్శకత కొరవడటంతో పాటు ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తోందని వివరించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు సమాన అవకాశాలు కల్పించకపోగా అవినీతిని ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఎన్నికల బాండ్ల ద్వారా ఇప్పటి వరకూ సమకూరిన నిధుల్లో అత్యధిక భాగం కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకే వెళ్లాయని ఏడీఆర్ తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ గణాంకాలతో సహా వివరించారు. ప్రతిపక్ష పార్టీలకు స్వల్ప మొత్తంలోనే విరాళాలు వచ్చాయని తన వాదనల్లో పేర్కొన్నారు. ఒక్క సీపీఐ(ఎం) మాత్రమే ఎలక్టోరల్ బాండ్లను వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయించిందన్నారు.

ఈ పథకం ద్వారా లంచాలను చట్టబద్ధం చేశామా?

రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు సమీకరించే పథకం ద్వారా లంచాలను చట్టబద్ధం చేశామా? అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రశ్నించారు. ఒక దశలో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ జోక్యం చేసుకుంటూ..."అధికార పార్టీకే అధిక విరాళాలు ఎందుకు వెళ్తున్నాయి. దీనికి కారణమేమిటి" అని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల ద్వారా సమకూరిన మొత్తం నిధులను ఎన్నికల సంఘం వద్ద ఉంచి, దాని ద్వారా అన్ని పార్టీలకు సమానంగా పంపిణీ చేయవచ్చు కదా అని ఆయన సూచించారు. దీనికి తుషార్ మెహతా బదులిస్తూ.... 'అప్పుడు అసలు విరాళాలే రావ'ని అభిప్రాయపడ్డారు.

పార్టీలు పొందిన విరాళాల వివరాలివ్వండి

రాజకీయ పార్టీలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పొందిన విరాళాల వివరాలను రెండు వారాల్లోగా తమకు అందించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. సెప్టెంబర్ 30 నాటికి తాజాగా డేటా వివరాలు ఉండాలని ఈసీకి తెలిపింది. ఈ మేరకు 2019 ఏప్రిల్ 12 నాడు సుప్రీంకోర్టు జారీ చేసిన మధ్యంతర ఆదేశాలను ప్రస్తావించింది. 2019 నాటి ఉత్తర్వులు ప్రకటించిన తేదీకే పరిమితం కారాదని పేర్కొంది. ఈ విషయంలో ఎన్నికల సంఘానికి ఏదైనా సందేహాలు ఉంటే సర్వోన్నత న్యాయస్థానం నుంచి స్పష్టత తీసుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. అనంతరం తీర్పును రిజర్వు చేసింది.

లక్ష్య సాధనలో సమస్యలు: ధర్మాసనం

రాజకీయ పార్టీల నిధుల సమీకరణలో పారదర్శకత కోసం తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం లక్ష్య సాధనలో కొన్ని సమస్యలు న్నాయని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయ పడింది. ఈ పథకం గోప్యత, విశ్వసనీయత కొందరికే పరిమితమవుతోందని పేర్కొంది. ఎస్బీఐ వద్ద ఉన్న వివరాలను దర్యాప్తు సంస్థల ద్వారా ఏ రాజకీయ పార్టీకి, ఎవరు ఎంత విరాళం ఇచ్చారన్నది అధికారంలో ఉన్న వారు తెలుసుకోగలరని, అదే ప్రతిపక్షంలో ఉన్న వారికి అటువంటి అవకాశం లేదని రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయపడింది. అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించలేనప్పుడు పథకం నిష్పాక్షికత, పారదర్శకత ప్రశ్నార్థకమవుతుందని పేర్కొంది.

అంతకుముందు కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున తన వాదనలను కొనసాగిస్తూ... "నిర్ణయం మరీ ఏకపక్షమైంది కానంత వరకూ ప్రయోగాలు చేసే హక్కు చట్టసభలకు ఉంది. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత ఏమైందన్నది ప్రశ్న. ఆ ధోరణలను ధర్మాసనం ముందు ఉంచాం" అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది కనూ అగర్వాల్ కల్పించుకుని మాట్లాడుతూ గతంలో రూ.20 వేల కంటే తక్కువ మొత్తం నిధులు చెల్లించే వారి వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉండేది కాదని, పార్టీలు ఈ అంశాన్ని అవకాశంగా మార్చుకుని అధికశాతం విరాళాలు ఈ మొత్తం కంటే తక్కువ ఉండేలా జాగ్రత్త పడ్డాయని, పథకాన్ని దుర్వినియోగం చేశాయని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సొలిసిటర్ జనరల్ దీనికి సమాధానమిస్తూ... ప్రస్తుతం కొంచెం అనుమానాస్పదమైన రూ.20 వేల కంటే తక్కువ మొత్తమున్న విరాళాలు తగ్గాయని, ఎలక్టోరల్ బాండ్లు పెరిగాయని తెలిపారు.

ఈ దశలో జస్టిస్ ఖన్నా కలుగజేసుకుని మాట్లాడుతూ రూ.20 వేల కంటే తక్కువ మొత్తమున్న ఎలక్టోరల్ బాండ్లు ఎంత మేరకు వచ్చాయో చూపాలని కోరారు. బాండ్లు ఎక్కువై ఉంటే ఆ విషయం దీని ద్వారా తెలుస్తుందన్నారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు సేకరించేందుకు నిరాకరించిన పార్టీ ఇప్పటికీ అంతకంటే తక్కువ మొత్తమున్న స్వచ్ఛంద విరాళాలను స్వీకరిస్తోందని సోలిసిటర్ జనరల్ తెలిపారు.

ఎలక్టోరల్ బాండ్లు పెరిగితే రూ.20 వేల కంటే తక్కువ విరాళాలు తగ్గుతాయని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు సేకరించమన్న పార్టీ విషయంలో మాత్రమే రూ.20 వేల కంటే తక్కువ విరాళాలు తగ్గడం లేదని తెలిపారు. అందుకే ఆ పార్టీ పాత పద్ధతి కోసం డిమాండ్ చేస్తోందని ఆరోపించారు.

అంతకుముందు ఈ పిటిషన్లపై కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించారు. ఎన్నికల బాండ్ల నిధుల మూలాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునే హక్కు దేశ పౌరులకు లేదని అందులో పేర్కొన్నారు. ఎలక్షన్ ఫండింగ్, పార్టీ ఫండింగ్, క్యాంపెయిన్ ఫండింగ్ ఇవన్నీ కాలిడోస్కోప్ (రంగురంగుల చిత్రాలను ప్రదర్శించే గాజుగొట్టం) లాంటిది. ఇదంతా ఆసక్తికరమైన ప్రయోగాంశంమేనన్నారు.

నేడే ఎన్నికల నోటిఫికేషన్..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క.. ఇదీ రాష్ట్ర రాజకీయాల పరిస్థితి. గత మూడు నెలల నుంచి అభ్యర్థుల ఎంపిక, అందుకోసం కసరత్తులు, కమిటీలు, జాబితాల విడుదల, మ్యానిఫెస్టోల రూపకల్పన, ప్రజలకుహామీలు, వాగ్దానాల వరాలతో హోరెత్తించిన పార్టీలు... ఇక నుంచి అధికారికంగా, నేరుగా ఎన్నికల గోదాలోకి దిగనున్నాయి. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి గవర్నర్ ఆమోదంతో శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. దీంతో నామినేషన్ల స్వీకరణ ఘట్టానికి తెర లేవనుంది. సరిగ్గా నాలుగు వారాల తర్వాత అంటే ఈనెల 30న జరగబోయే ఎన్నికతో తెలంగాణ అధికార పీఠాన్ని ఎవరికి కట్టబెట్టాలనేది ఓటరన్న నిర్ణయించ నున్నాడు. కాగా అధికార బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి.. మ్యానిఫెస్టోను కూడా రిలీజ్ చేసిన సంగతి విదితమే.

ఆ వెంటనే సీఎం కేసీఆర్ రంగంలోకి దిగి రోజుకు రెండు నుంచి నాలుగు బహిరంగ సభల్లో పాల్గొంటూ కార్యకర్తల్లో జోష్ నింపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రాంతంలో సీఎం సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ప్రధానంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత సైతం పలు సభలు, ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ విజయభేరి సభతోపాటు పలు డిక్లరేషన్ల విడుదల పేరిట పబ్లిక్ మీటింగులు నిర్వహించి.. ప్రచారపర్వాన్ని కొనసాగిస్తున్నది. ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలు ఇప్పటికే పలు సభల్లో పాల్గొన్నారు. అధికార బీఆర్ఎస్‌ది అవినీతి, కుటుంబ పాలనంటూ విమర్శలు చేయటం ద్వారా ప్రజలను తమవైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నించారు. ఇప్పటికే 100 మంది అభ్యర్థులతో జాబితాలను విడుదల చేసిన కాంగ్రెస్.. మిగతా స్థానాలకు మూడో జాబితాను రిలీజ్ చేయాల్సి ఉంది. అయితే మొన్నటి వరకూ తెలంగాణలో అధికారాన్ని సాధిస్తామంటూ ప్రకటనల మీద ప్రకటనలు చేసిన బీజేపీ మాత్రం... ఇటు అభ్యర్థుల ఎంపికలోనూ, అటు ప్రచార పర్వంలోనూ చతికిలబడింది. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా లాంటి వారు పలు బహిరంగ సభల్లో పాల్గొన్నా.. ఆ పార్టీ పరిస్థితి మెరుగుపడే అవకాశాలు కనబడటం లేదు. ఈ మూడు పార్టీల పరిస్థితి ఈ విధంగా ఉంటే... ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సీపీఐ (ఎం) తాజాగా 17 స్థానాల్లో పోటీ చేస్తామంటూ తన తొలి జాబితాను విడుదల చేసింది. శుక్రవారం నోటిఫికేషన్ విడుదల కానుండటంతో రాష్ట్రంలో 'ఎలక్షన్ ఫీవర్' మరింతగా పెరగనుంది.

నామినేషన్లు - నిబంధనలు...

- ఎన్నికలకు సంబంధించి శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాగానే రిటర్నింగ్ ఆఫీసర్లు పబ్లిక్ నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది.
- ఆర్వోల వివరాలతోపాటు నామినేషన్లు ఎక్కడ తీసుకుంటారు..? ఎవరు తీసుకుంటారు..? అనే విషయాలను కూడా అందులో పొందుపరచాలి.
- శుక్రవారం నుంచి ఈనెల 10 వరకూ ప్రతీ రోజూ 11 గంటల నుంచి మూడు గంటల వరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. అయితే పని దినాల్లో మాత్రమే వీటిని స్వీకరిస్తారు.
- నామినేషన్ దాఖలు చేయటం కోసం వచ్చే అభ్యర్థులు కేవలం మూడు వాహనాలను మాత్రమే వాడాలి. వంద మీటర్ల దూరంలో వాటిని ఆపాలి. అక్కడి నుంచి అభ్యర్థితోపాటు మరో నలుగురిని మాత్రమే లోపలికి అనుమతిస్తారు.
- అభ్యర్థి తన నామినేషన్ పత్రాలతోపాటు ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసులు తదితరాలతో కూడిన పూర్తి వివరాలతో ఫారమ్-26ను నింపి, సమర్పించాలి.
- నామినేషన్ వేసే నాటికి ప్రతీ అభ్యర్థి తన ఎన్నికల ఖర్చుకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాలి. ఆ ఖాతాను రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఓపెన్ చేసుకోవచ్చు.
- సువిధ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేయాలనుకునే అభ్యర్థులు స్వదస్తూరితో కూడిన హార్డ్ కాపీని ఆర్వోకు సమర్పించాలి.
- ప్రతి రోజూ సాయంత్రం మూడు గంటల సమయంలో ఆ రోజు దాఖలైన నామినేషన్ వివరాలను ఆర్వో ప్రకటించాలి. ఆయా నామినేషన్ పత్రాలను అక్కడి నోటీసు బోర్డులో ప్రదర్శించాలి. -అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను 24 గంటల్లోగా ఈసీ వెబ్‌సైట్‌లోనూ సీఈవో తెలంగాణ వెబ్‌సైట్‌లోనూ అప్‌లోడ్ చేయాలని పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఒక ప్రకటన విడుదల చేసింది.

స్కూల్ బస్సు ఢీకొని బాలుడు మృతి

- స్కూల్ యాజమాన్యం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణమంటూ..

గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్/ హయత్‌నగర్


(ఫైల్)

ఓ పాఠశాల బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ అభం శుభం తెలియని బాలుడు బలయ్యాడు. ఈ విషాద ఘటన రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కుంట్లూర్‌లో గురువారం జరిగింది. హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్‌లోని గణేష్ నగర్ కాలనీలో తన్నీరు శ్రీకాంత్ భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు. శ్రీకాంత్ వృత్తి రీత్యా పోస్టుమ్యాన్. వారి కూతురు నిషిత పెద్ద అంబర్ పేటలో క్యాండోర్ ప్రైన్ హై స్కూల్‌లో చదువుకుంటుండగా, కొడుకు పవన్ హర్ష కుమార్(3) ఇంటి వద్ద ఉంటున్నాడు. రోజూలాగే స్కూలు బస్సు (టీఎస్ 07యు ఎన్ 0098) గురువారం ఇంటి వద్దకు రాగా నిషిత ఎక్కింది. అయితే వ్యాన్ డ్రైవర్ ఈశ్వర్ నిర్లక్ష్యం కారణంగా అక్కడే తండ్రి పక్కనే వ్యాన్‌కు ఆనుకుని ఉన్న పవన్ హర్షకుమార్ తలపైకి వ్యాన్ ఎక్కింది. దాంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యాన్ క్లీనర్ మల్లా రెడ్డి సైతం బాలుడిని గమనించకపోవడం గమనార్హం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామస్తులు, విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన

విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. స్కూల్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి చెందాడని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతున్నదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రయివేటు పాఠశాలలు విద్యాశాఖను తన గుప్పిట్లో ఉంచుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రయివేటు పాఠశాలలను కట్టడి చేయకుంటే భవిష్యత్ మరింత అంధకారంగా మారుతుందన్నారు. ఆందోళన చేస్తున్న ఘటనాస్థలికి పోలీసులు చేరుకుని వారిని పంపించేశారు.

కేసీఆర్‌కు ఏటీఎం కాళేశ్వరం ప్రాజెక్ట్

తెలంగాణ ప్రజల సొమ్మును దోపిడీ చేశారని విమర్శ

- రాహుల్‌గాంధీ మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన
- అంబట్‌పెల్లి వద్ద అడ్డుకున్న పోలీసులు



నవతెలంగాణ-భూపాలపల్లి/మహాదేవపూర్

కాళేశ్వరం ప్రాజెక్టు సీఎం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా ఉపయోగపడిందే కాని ఏ ఒక్క రైతుకూ దీనివల్ల ఉపయోగం లేదని కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని రాహుల్‌గాంధీ గురువారం సందర్శించారు. ఆయనతోపాటు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఉన్నారు. గంటసేపు అక్కడే ఉన్నారు. ముందుగా హెలికాప్టర్ నుంచి ఏరియల్ వ్యూ ద్వారా రాహుల్ మేడిగడ్డను పరిశీలించారు. అనంతరం కుంగిన మేడిగడ్డ బ్యారేజీ 15 బ్లాక్ నుంచి 25 బ్లాక్ వరకు కాంగ్రెస్ నేతలతో కలిసి సందర్శించారు. ప్రాజెక్టు పరిస్థితిని ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. కాగా, అంబట్‌పెల్లి గేట్ నుంచి ప్రాజెక్టు గేటు వద్దకు వారు వెళ్లగా సీఆర్పీఎఫ్ ప్రత్యేక పోలీస్ బలగాలు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిని కళ్లారా చూడ్డానికే ఇక్కడికి వచ్చినట్టు తెలిపారు. అనంతరం ట్వీట్ చేశారు. నాసిరకం నిర్మాణం కారణంగా పలు స్తంభాలకు పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. స్తంభాలు మునిగిపోయి ఉన్నాయని నివేదికలో ఉందన్నారు. ప్రాజెక్టు ద్వారా నష్టపోయిన రైతులు, ప్రజలకు న్యాయం చేస్తామని వెల్లడించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని, దీనిపై న్యాయ విచారణ జరిపించి శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలున్నాయని, ప్రతి ఏటా వర్షాకాలంలో ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో ఈ ప్రాంతంలో వందల ఎకరాల పంటలు నీట మునిగి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మేడిగడ్డ ఘటన మరువకముందే అన్నారం ప్రాజెక్టులో నీటి బుంగలు ఏర్పడి నీరు పైకి ఉబికి వస్తూ ఉండటం వెనుక ఎలాంటి నిర్లక్ష్యం ఉందో తెలుస్తుందని అన్నారు.

హైటెన్షన్ వాతావరణం

అంతకుముందు మేడిగడ్డ వద్ద హై టెన్షన్ వాతావరణం నెలకొంది. మేడిగడ్డకు వెళ్లే దారులన్నీ పోలీసులు మూసేశారు. అప్పటికే పెద్ద ఎత్తున చేరుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు.. బారికేడ్లను తోసుకుంటూ దూసుకెళ్లారు. కాగా 144 సెక్షన్ అమలులో ఉందని.. అనుమతి లేదని పోలీసులు కార్యకర్తలను అడ్డుకున్నారు. దాంతో పోలీసులకు, కార్యకర్తలకు వాగ్వాదం చోటు చేసుకుంది. కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు చెదరగొట్టారు. దీంతో వారంతా అంబటిపెల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు.

దోపిడీ సొమ్మును ప్రజల ఖాతాల్లో జమచేస్తాం

- రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ : మహిళా సాధికారిత సదస్సులో రాహుల్

కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజా తెలంగాణ సాధ్యమని, ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రాజెక్టుల పేరిట సీఎం కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్మును కక్కించి ప్రజల ఖాతాల్లో జమ చేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా సాధికారత సదస్సులో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని స్పష్టంచేశారు. మోడీ, కేసీఆర్ పాలనలో సిలిండర్ ధర రూ.1200కు చేరిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కు వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలు అమలు చేసి ప్రజల తెలంగాణగా మారుస్తామని తెలిపారు.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2,500 ఇవ్వనున్నట్టు వెల్లడించారు. బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ మూడు ఒక్కటేనని ఆక్షేపించారు. అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు. సభలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుతో పాటు రాష్ట్ర జిల్లా నాయకులు, మండల నాయకులు కోట రాజబాబు, అక్బర్ ఖాన్, ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ గూడాల అరుణ, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, అంబటిపల్లి సర్పంచ్ విలాస్ రావు పాల్గొన్నారు.

హ్యాక్ గుట్టు విప్పాల్సిందే..!

- ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులకు యాపిల్ అలర్ట్‌పై 'అత్యవసర సమావేశం' ఏర్పాటు చేయాలి
- ఐటీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌కు సీపీఐ(ఎం) ఎంపి జన్ బ్రిట్టాస్ లేఖ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులకు యాపిల్ అలర్ట్‌పై 'అత్యవసర సమావేశం' ఏర్పాటు చేయాలని సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జాన్ బ్రిట్టాస్ కమ్యూనికేషన్స్, ఐటీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌కు లేఖ రాశారు. పలువురు ప్రతిపక్ష నేతలకు యాపిల్ నుంచి హెచ్చరికలు అందుతున్న నేపథ్యంలో అత్యవసరంగా ప్యానెల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ పరిస్థితిని తక్కువగా అంచనా వేయలేము. ఎందుకంటే ఇది వ్యక్తిగత డేటా భద్రత గురించి మాత్రమే కాకుండా జాతీయ భద్రతకూ చిక్కులను తెచ్చిపెడుతుంది. ఈ నోటిఫికేషన్ పెగాసస్ స్పైవేర్ కుంభకోణాన్ని గుర్తుచేస్తున్నది. ఇది పాలక వ్యవస్థను విమర్శించే గొంతులను లక్ష్యంగా చేసుకుంది. ఇది మన ప్రజాస్వామ్యానికి తీవ్ర ఆందోళన కలిగించే విషయం" అని బ్రిట్టాస్ పేర్కొన్నారు.

"ఈ నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులు ప్రమాదంలో ఉన్నందున స్టాండింగ్ కమిటీ, ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించడానికి తక్షణమే చర్య తీసుకోవాలి. దర్యాప్తు చేయడం కమిటీ పరిధిలో ఉందని నేను నమ్ముతున్నాను" అని లేఖలో పేర్కొన్నారు.

యాపిల్ గుర్తించిన భద్రతా ముప్పు స్వభావం, విశ్వసనీయత, ప్రభుత్వం మద్దతు ఉన్న హ్యాకర్ల ప్రమేయం, వారి ప్రేరణలు, సైబర్ భద్రతా చర్యల సమర్థతను కమిటీ పరిశీలించాలని జాన్ బ్రిట్టాస్ అన్నారు. దేశంలోని మొబైల్ ఫోన్ వినియోగదారుల గోప్యత, భద్రతను కాపాడాలని అన్నారు. "గోప్యతా హక్కు మానవ ఉనికికి పవిత్రమైనది. మానవ గౌరవం, స్వయం ప్రతిపత్తి విడదీయరానివి" అని ఆయన అన్నారు.

సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంగా మారింది

- మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చౌహాన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా ఉపయోగపడుతున్నదని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చౌహాన్ ఆరోపించారు. కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ అంచనాలను పెంచారని విమర్శించారు. కాంగ్రెస్ మొదలుపెట్టిన అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టును బీఆర్ఎస్ కాళేశ్వరంగా మార్చిందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాళేశ్వరం పేరు చెప్పుకుని బీఆర్ఎస్ ఓట్లు దండుకుందని చెప్పారు.

కాళేశ్వరంపై విమర్శలు చేస్తున్న బీజేపీ ఎలాంటి విచారణ చేయడం లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలున్నాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వృధా చేసిన సొమ్ము తెలంగాణ ప్రజలపై అప్పుగా మారిందన్నారు. రైతుల కోసం నీళ్లు ఇచ్చేందుకు అని చెబుతూనే అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ట్రాక్ రికార్డు కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. రోజురోజుకూ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ కాళేశ్వరం సందర్శనకు వెళ్లిన తర్వాత అనేక నిజాలు బయటపడుతున్నాయని చెప్పారు.

అధికార మదంతో కేసీఆర్ విర్రవీగుతున్నారు : రేణుక చౌదరి

రాహుల్‌గాంధీ కాళేశ్వరం పర్యటన కేవలం రాజకీయ స్వలాభం కోసం కాదని కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ అధికార మదంతో విర్రవీగుతున్నారని విమర్శించారు. ప్రతి మనిషిపై లక్షకుపైగా అప్పు భారం మోపిందన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగుతున్న నకిలీ విత్తనాలతో 8వేల మంది రైతు కుటుంబాలు నాశమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా సీఎం కేసీఆర్ నోరుమెదపడం లేదన్నారు. సీఎం కేసీఆర్ కౌలు రైతులను గుర్తించడం లేదన్నారు. ధరణి పోర్టల్‌తో కేసీఆర్ భూములు కాజేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో విఫలమైనట్టు ఒప్పుకుని చెంపలేసుకోవాలని సీఎం కేసీఆర్‌ను కోరారు.

ఒంటరిగానే బరిలోకి...

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ... అవమానకరంగా పొత్తుల కోసం వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మిర్యాలగూడ, వైరా ఇస్తే కాంగ్రెస్‌తో పొత్తులో ఉంటామనీ, లేదంటే తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామంటూ నాలుగు రోజుల కిందటే ప్రకటించామని చెప్పారు. కాంగ్రెస్ విజ్ఞప్తి మేరకు గురువారం మధ్యాహ్నం వరకు వారి నిర్ణయం కోసం ఎదురుచూశామని అన్నారు. వారు ఏమీ తేల్చని స్థితిలో ఒంటరిగా బరిలోకి దిగాలని నిర్ణయించామని చెప్పారు. ఈ పరిణామాలకు కాంగ్రెస్సే బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ అనుసరించిన అపసవ్యమైన విధానమే ఇందుకు కారణమన్నారు. అధికారంలోకి వచ్చాక వామపక్షాలకు చెరో ఎమ్మెల్సీ, మంత్రి పదవులిస్తామంటూ ఓ కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యానించారని అన్నారు. ప్రధాని పదవి ఇస్తామన్నా తృణప్రాయంగా వదిలేసిన చరిత్ర సీపీఐ(ఎం)కు ఉందన్నారు. పదవులే ముఖ్యమనుకుంటే జ్యోతిబసు ప్రధాని అయ్యేవారని చెప్పారు. కమ్యూనిస్టులు ఎలా కనిపిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టుల నిర్ణయాలకు ప్రాతిపదిక విధానాలే తప్ప పదవులు కాదన్నారు. కమ్యూనిస్టులకు విలువలు, విధానాలు, నైతికత ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్‌కు సద్బుద్ధి లేకపోవడం విచారకరమని విమర్శించారు. వామపక్ష శ్రేయోభిలాషులు, ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలని కోరారు.

బీజేపీ ఒక్క సీటూ గెలవొద్దు

రాష్ట్రంలో బీజేపీ ఒక్క సీటునూ గెలవొద్దని తమ్మినేని అన్నారు. ఆ పార్టీ ఎక్కడ పోటీ చేస్తుందో, ఎక్కడ బలంగా ఉందో నియోజకవర్గాల వారీగా అంచనా వేస్తామన్నారు. బీజేపీని ఓడించే పార్టీలను గెలిపించాలని కోరారు. తాము పోటీ చేయని నియోజకవర్గాల్లో బీజేపీని ఓడించగలిగేది బీఆర్ఎస్ అయితే బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్ అయితే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. ఈ ఎన్నికల్లో లెఫ్ట్‌ను గెలిపించాలనీ, సీపీఐ(ఎం)ను అసెంబ్లీకి పంపాలని కోరారు. అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాలన్నారు. కమ్యూనిస్టుల్లేని శాసనసభ దేవుడు లేని దేవాలయం లాంటిదని అన్నారు. తాము పోటీ చేయనిచోట వామపక్ష, ప్రజాతంత్ర, సామాజిక, లౌకిక, పోరాట శక్తులను గెలిపించాలని చెప్పారు. ప్రజల పక్షపాతిగా ఉండేవారిని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్‌తో సీపీఐ తెగదెంపులు చేసుకుని వస్తే మంచిదన్నారు. ఒకవేళ వారికి కాంగ్రెస్‌తో పొత్తున్నా సీపీఐ పోటీ చేసే చోట తాము పోటీ చేయబోమనీ, సీపీఐకే మద్దతిస్తామని స్పష్టం చేశారు. తాము ప్రకటించిన 17 స్థానాల్లోనూ ఒకటి, రెండు మార్పులుండొచ్చని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ఓడించడం తమ లక్ష్యం కాదని విలేకర్లు అడిగిన ఓ ప్రశ్నకు తమ్మినేని సమాధానమిచ్చారు. మ్యానిఫెస్టో కమిటీ వేశామనీ, త్వరలోనే విడుదల చేస్తామని చెప్పారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, జాన్ వెస్లీ, మల్లు లక్ష్మి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోటీ చేసే స్థానాలు

నియోజకవర్గం
1. భద్రాచలం (ఎస్టీ)
2. అశ్వారవు పేట (ఎస్టీ)
3. పాలేరు
4. మధిర (ఎస్సీ)
5. వైరా (ఎస్టీ)
6. సత్తుపల్లి (ఎస్సీ)
7. ఖమ్మం
8. మిర్యాలగూడ
9. నల్లగొండ
10. నకిరేకల్ (ఎస్సీ)
11. భువనగిరి
12. హుజూర్‌నగర్
13. కోదాడ
14. జనగాం
15. ఇబ్రహీంపట్నం
16. పటాన్‌చెరు
17. ముషీరాబాద్

టీడీపీ ర్యాలీపై కేసు నమోదు

నవతెలంగాణ - బేగంపేట

జైలు నుంచి విడుదలైన తర్వాత తొలిసారిగా బుధవారం హైదరాబాద్ వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబుకు టిడిపి కార్యర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలుకుతూ నిర్వహించిన ర్యాలీపై పోలీసులు కేసు నమోదుచేశారు. తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో.. ముందస్తు అనుమతి తీసుకోకుండా ర్యాలీ నిర్వహించడాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. బేగంపేట ఎస్ఐ జయచందర్ ఫిర్యాదు మేరకు హైదరాబాద్ నగర టిడిపి జనరల్ సెక్రెటరీ జివిజి నాయుడుతో పాటు మరో ఆరుగురుపై ఐపిసి సెక్షన్ 341, 290, 341, 21 రెడ్ విత్ 76 సిపి యాక్ట్ ప్రకారం పోలీసులు కేసులు నమోదు చేశారు.

ఏఐజీలో చేరిన చంద్రబాబు.... పలు వైద్యపరీక్షలు నిర్వహణ

తెలుగుదేశం జాతీయ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎస్.చంద్రబాబు నాయుడు బుధవారం హైదరాబాద్‌లో ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. పలు ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న చంద్రబాబుకు ఏఐజీ డాక్టర్ల బృందం పలు పరీక్షలు నిర్వహించింది. బీపీ, షుగర్ లాంటి సాధారణ పరీక్షలతోపాటు లివర్, గుండెకు సంబంధించిన ఇతర పరీక్షలు కూడా చేశారని తెలిసింది. రిపోర్టులు వచ్చిన తర్వాత వైద్యుల సూచన మేరకు సాయంత్రం అదే ఆస్పత్రిలో చేరారు. రాత్రి కూడా ఆస్పత్రిలోనే చంద్రబాబు ఉంటారని టీడీపీ శ్రేణులు చెప్పాయి. బాబు వెంట ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి ఉన్నారు. వీరితోపాటు టీడీపీ కీలకనేతలు సైతం అక్కడ ఉన్నట్టు సమాచారం. అనారోగ్యంతోఉన్న చంద్రబాబు త్వరగా కోలుకోవాలని టీడీపీ కార్యకర్తలు పూజలు నిర్వహించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు డీహైడ్రేషన్, చర్మ సంబంధిత వ్యాధులు, బరువు తగ్గినట్టు రోజువారి హెల్త్ బులెటిన్లతో స్పష్టమైంది.

ఇంటర్ ప్రవేశాలకు మరో అవకాశం

- చేరేందుకు 10 వరకు గడువు :బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశాన్ని కల్పించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు గడువు ఈనెల 10 వరకు ఉన్నది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే ప్రయివేటు కాలేజీల్లో చేరాలంటే రూ.రెండు వేలు ఆలస్య రుసుం చెల్లించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీల్లో ఉచితంగానే చేరేందుకు అవకాశముందని తెలిపారు. కాలేజీల ప్రిన్సిపాళ్లు విద్యార్థులను ఈనెల 10 వరకు చేర్చుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన జూనియర్ కాలేజీల్లోనే ప్రవేశాలు పొందాలని విద్యార్థులు, తల్లిదండ్రులను సూచించారు. ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో ఆ కాలేజీల జాబితాను పొందుపర్చామని వివరించారు.

దత్తన్న బిడ్డకు దక్కని సీటు

పెండింగ్‌లోనే వేములవాడ, మునుగోడు సీట్లు



- బీజేపీ మూడో జాబితా విడుదల
- తీవ్ర అసంతృప్తిలో పలువురు నేతలు
- జనసేనకు టికెట్లివ్వొద్దని బీజేపీ శ్రేణుల ఆందోళన
- 9 టికెట్లు ఇచ్చేందుకు జాతీయ నాయత్వం ఓకే!

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ 35 మందితో మూడో జాబితాను విడుదల చేసింది. మొదటి జాబితాలో 52 మంది, రెండో జాబితాలో ఒక అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఇప్పటిదాకా బీజేపీ 88 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈటల రాజేందర్, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు తమకు కావాలంటే తమకు కావాలని పట్టుబడుతున్న వేములవాడ సీటు విషయంలోనూ ఆ పార్టీ ఎటూ తేల్చులేక పక్కనపెట్టేసింది. తుల ఉమ కోసం ఈటల ఆ సీటును అడుగుతుండగా..తన కుమారుడికే దక్కించుకునేందుకు విద్యాసాగర్‌రావు జాతీయ స్థాయిలో పైరవీలు చేసుకుంటున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు విజయలక్ష్మికి బీజేపీ అధిష్టానం మొండిచేయి చూపింది. అక్కడ పూసరాజుకు టికెట్ లభించింది. ఆ స్థానం నుంచి టికెట్ ఆశించిన విజయలక్ష్మితో పాటు మరికొందరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. సికింద్రాబాద్ సీటును మాజీ మేయర్ బండా కార్తీక రెడ్డికి కేటాయిస్తారని అందరూ ఆశించగా...అనూహ్యంగా మేకల సారంగపాణికి ఇచ్చింది.



బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన ఢిల్లీ వసంత్‌కుమార్‌కు కూడా బీజేపీ మొండిచెయ్యే చూపింది. ఆ స్థానంలో కాంగ్రెస్ నేత దామోదర రాజనర్సింహ్మా తమ్ముడు ా జ న ర్సి ం హ్మ రామచందర్‌కు సీటిచ్చింది. అంబర్ పేట స్థానం నుంచి పోటీచేసేందుకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అనాసక్తి చూపగా...ఆ సీటును మాజీ మంత్రి కృష్ణయాదవ్‌కు కట్టబెట్టింది. ఆయనకు సీటు దక్కకుండా పలువురు అడ్డుపుల్లలు వేసినా జాతీయ అధిష్టానం ఆయన వైపే మొగ్గుచూపింది. బీజేపీపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బాబుమోహన్‌ను సంతృప్తి పర్చడంలో భాగంగా ఆంధోల్ సీటును ఆయనకు కట్టబెట్టింది. ఇప్పటికైనా ఆయన శాంతించి ఆ పార్టీలో ఉంటారా? కాంగ్రెస్‌లోకి వెళ్తారా? అనేది చూడాలి. రాజేంద్రనగర్, చేవెళ్ల స్థానాలను పట్టుబట్టి మరీ తాను సూచించిన తోకల శ్రీనివాస్‌రెడ్డి, కె.ఎస్.రత్నంకు టికెట్లు ఇప్పించుకోవడంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. రాజేంద్రనగర్‌లో బీసీకి టికెట్ ఇవ్వాలని చివరి వరకూ వాదించిన ఎంపీ లక్ష్మణ్ చివరి నిమిషంలో కొండా పార్టీలో ఉండాలంటే వెనక్కి తగ్గాలనే అధిష్టానం సూచనతో దాన్ని వదిలేశారని తెలిసింది. ఓ బీసీ సంఘం నేతపై ఆశలు పెట్టుకుని మునుగోడు సీటునూ పెండింగ్‌లో పెట్టింది. ఎల్బీనగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో టికెట్లు ఆశించి భంగపాటుకు గురైన నేతలు తీవ్ర నైరాశ్యంలోకి కూరుకుపో యారు. పలువురు కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది.



జనంలేని జనసేనకు టికెట్లు ఇవ్వొద్దు

తెలంగాణలో జనంలేని జనసేన పార్టీకి టికెట్లు ఇవ్వొద్దని బీజేపీ శ్రేణులు రాష్ట్ర కార్యాలయం ఎదుట గురువారం ఆందోళనకు దిగారు. నాగర్‌కర్నూల్ సీటును జనసేనకు కేటాయిస్తున్నారనే ప్రచారంతో ఆ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత దిలీపాచారి తన అనుచరులతో వచ్చి బీజేపీ రాష్ట్ర కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఆందోళనకు దిగారు. జనసేన పార్టీ తెలంగాణలో అసలు లేనేలేదనీ, ఆ పార్టీకి సీట్లు ఎలా ఇస్తారని రాష్ట్ర నాయకత్వాన్ని దిలీపాచారి ప్రశ్నించారు. నిన్నామొన్న శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేతలు కూడా ఇదే విషయంపై రాష్ట్ర కార్యాలయం వద్ద ఆందోళన చేసిన విషయం విదితమే. అయినా, బీజేపీ జాతీయ నాయకత్వం 9 సీట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపినట్టు తెలిసింది. శేరిలింగంపల్లి సీటును రవియాదవ్‌కు ఇవ్వాలని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పట్టుబడుతున్నట్టు సమాచారం.

హైదరాబాద్‌లో బీజేపీకి బిగ్ షాక్

ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత పల్లపు గోవర్ధన్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఖైరతాబాద్ టికెట్‌ను ఆయన ఆశించి భంగపడ్డారు. 'నాది ఆర్ఎస్ఎస్, బీజేపీతో 22 ఏండ్ల అనుబంధం. పార్టీ నాయకుల తీరు నచ్చక వీడుతున్నా. ఎన్నికల్లో నాలుగైదు సీట్లు గెలిచేందుకే బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బలహీన వర్గాలను పార్టీ నాయకత్వం మోసం చేస్తున్నది.పార్టీకోసం సర్వం ధారపోసిన వారికి, బీసిలకు కనీస గౌరవం కూడా లేదు. ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి ఇక బిజేపిలో ఉండడం ఆత్మహత్యతో సమానం. అగ్రకులాల చేతిలో బీజేపి బందీ అయ్యింది' అంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేస్తూ లేఖ విడుదల చేశారు.

బిజినెస్

అదాని ఎంటర్‌ప్రైజెస్ ఫలితాలు డీలా

లాభాల్లో 51శాతం పతనం

రెవెన్యూలో 41 శాతం క్షీణత

న్యూఢిల్లీ : గౌతం ఆదానికి చెందిన కీలక కంపెనీ అదాని ఎంటర్‌ప్రైజెస్ ఆర్థిక ఫలితాలు డీలా పడ్డాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 50.5 శాతం పతనంతో రూ.227.82 కోట్ల నికర లాభాలకు పరిమితమయ్యింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.460.94 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. 2023 జూన్ త్రైమాసికం లాభాలు రూ.673.93 కోట్లతో పోల్చితే ఏకంగా 66.1 శాతం పతనాన్ని చవి చూసింది. గడిచిన క్యూ2లో అదాని ఎంటర్‌ప్రైజెస్ రెవెన్యూ 41 శాతం క్షీణించి రూ.22,517.33 కోట్లుగా చోటు చేసుకుంది. గతేడాది ఇదే కాలంలో రూ.38,175.23 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. గడిచిన త్రైమాసికంలో కంపెనీ వాణిజ్య మైనింగ్ నష్టాలు రూ.340 కోట్లకు పెరిగాయి. 2022 ఇదే జులై- సెప్టెంబర్‌లో రూ.132 కోట్ల నష్టాల్లో ఉంది. అదాని ఎంటర్‌ప్రైజెస్‌లో ఎనర్జి, వంట నూనెలు, అహారోత్పత్తులు, రక్షణ, స్టోరేజీ, లాజిస్టిక్ సహా పలు ప్రాథమిక పరిశ్రమలు భాగంగా ఉన్నాయి.

ఎల్‌ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లాభాలు నాలుగు రెట్లు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఎల్‌ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నికర లాభాలు నాలుగు రెట్లు పెరిగి రూ.1,188 కోట్లుగా నమోదయ్యాయి. ఎల్‌ఐసీకి చెందిన ఈ సంస్థ గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.305 కోట్ల లాభాలు ఆర్జించింది. క్రితం త్రైమాసికంలో సంస్థ రెవెన్యూ 6,753 కోట్లుగా చోటు చేసుకుంది. వడ్డీ ఆదాయం రూ.6,707 కోట్లుగా ఉంది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.5,049 కోట్ల వడ్డీ ఆదాయం నమోదయ్యింది.

పోస్టల్ శాఖతో రూ.2వేల నోట్ల మార్పిడి

న్యూఢిల్లీ : బ్యాంక్‌ల్లో రూ.2,000 నోట్ల మార్పిడిని నిలిపివేసిన నేపథ్యంలో ఆర్‌బీఐ రీజినల్ ఆఫీసుల ముందు జనం వరుస కడుతున్నారు. తమ కార్యాలయానికి వెళ్లకుండా నోట్లను బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయవచ్చని ఆర్‌బీఐ పేర్కొంది. దగ్గర్లో ఆర్‌బీఐ కార్యాలయం లేని వాళ్లు పోస్టల్ శాఖ సర్వీసు ద్వారా నోట్లను తమకు పంపవచ్చని పేర్కొంది. టీఎల్ఆర్ ఫామ్ ద్వారా రూ.2 వేల నోట్లను బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపింది.

కోటక్ జనరల్ ఇన్సూరెన్స్‌లో జూరిచ్ ఇన్సూరెన్స్‌కు మెజారిటీ వాటా

ముంబయి : తమ కోటక్ జనరల్ ఇన్సూరెన్స్‌లో స్విట్జర్లాండ్‌కు చెందిన జూరిచ్ ఇన్సూరెన్స్ 51 శాతం వాటా కొనుగోలు చేయనుందని కోటక్ మహీంద్రా బ్యాంక్ వెల్లడించింది. ఈ కొనుగోలు ఒప్పంద విలువ రూ.4,051 కోట్లుగా ఉందని పేర్కొంది. కంపెనీ విస్తరణ కోసం కొత్తగా మూలధనాన్ని అందించడంతో పాటు షేర్ల కొనుగోలు రూపంలో జూరిచ్ ఇన్సూరెన్స్ ఈ కొనుగోలును పూర్తి చేయనుందని తెలిపింది. రాబోయే మూడేళ్లలో మరో 19 శాతం వాటాను కూడా కొనుగోలు చేసేలా ఒప్పందం కుదిరిందని పేర్కొంది. ఈ డీల్‌కు ఆర్‌బీఐ, ఐఆర్‌డీఏఐ, సిసిఐల నుంచి అనుమతులు లభించాల్సి ఉంటుంది.

మార్కెట్లోకి లావా బ్లేజ్ 2 స్మార్ట్‌ఫోన్

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ లావా ఇంటర్నేషనల్ కొత్తగా బ్లేజ్ 2 5జి స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించింది. 4జిబి ర్యామ్, 64జిబి స్టోరేజీ ధరను రూ.9,999గా, 6జిబి, 128జిబి ధరను రూ.10,999గా నిర్ణయించింది. మూడు రంగుల్లో లభించే ఈ ఫోన్ నవంబర్ 9 నుంచి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ మార్కెట్లో లభ్యం అవుతుందని తెలిపింది.

ప్రభుత్వ బాలికల స్కూల్‌కు పీఎన్‌బీ సాయం



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) సికింద్రాబాద్‌లోని ఓ ప్రభుత్వ బాలికల పాఠశాలకు సాయం అందించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా తిరుమలగిరిలోని గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్‌కు టాయిలెట్‌ను నిర్మించి ఇవ్వడంతో పాటుగా సానిటరీ నాప్కిన్ డిస్పెన్సింగ్ మిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ రీజినల్ హెడ్ ఎం అరుస్ కుమార్, డిప్యూటీ రీజినల్ హెడ్స్ కెవి చంద్ర శేఖర్ రావు, నవిన్ నిచాల్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు, విద్యార్థినీలు పీఎన్‌బీ అధికారులను ప్రశంసించడంతో పాటుగా సంతోషం వ్యక్తం చేశారు.

కేసీఆర్‌ను ఓడించేందుకే పార్టీ మారా..

- ఖర్గేతో భేటీ అనంతరం మాజీ ఎంపీ వివేక్

న్యూఢిల్లీ : కేసీఆర్‌ను ఓడించేందుకే కాంగ్రెస్‌లో చేరినట్టు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకట స్వామి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తన సొంత పార్టీ అనీ, కేసీఆర్ రాక్షస పాలన నుంచి విముక్తి కల్పించేందుకు సామాన్య కార్యకర్తగా కృషి చేస్తానన్నారు. అందుకు సరైన పార్టీ కాంగ్రెస్ అని, ఆ పార్టీతోనే తమ ఆకాంక్ష నేరవేరుతాయని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ సర్కార్‌ను గద్దె దించే లక్ష్యంతో 2019లో బీజేపీలో చేరాననీ, ఇప్పుడూ ప్రజల ఒత్తిడి మేరకే ఆ పార్టీని వీడి, కాంగ్రెస్‌లో చేరినట్టు వివరించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను వివేక్ ఢిల్లీలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో వివేక్‌తో పాటు ఆయన సతీమణీ సరోజ, కుమారుడు వంశీ ఉన్నారు.

ఈ సందర్భంగా ఖర్గేను శాలువాతో సత్కరించి, పలు పుస్తకాలను బహుకరించారు. అనంతరం సుమారు గంటపాటు ఖర్గేతో వివేక్ కుటుంబ సభ్యులు చర్చలు జరిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత, దివంగత నేత వెంకట స్వామి(కాకా) కాంగ్రెస్ అభివృద్ధికి చేసిన కృషిని ఖర్గేతో ఈ సందర్భంగా పంచుకున్నారు. ఈ భేటి అనంతరం ఖర్గే నివాసం ముందు భార్య, కుమారుడితో కలిసి వివేక్ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్‌లో బుధవారం చేరినట్టు చెప్పారు. అనంతరం ఢిల్లీ పర్యటనలో పార్టీ అధ్యక్షుడు ఖర్గేను కలిసి ఆశీస్సులు తీసుకున్నట్టు తెలిపారు.

ప్రజల కోరికే మేరకే వివేక్ కాంగ్రెస్‌లో చేరారు

ప్రజల కోరిక మేరకే వివేక్ వెంకట స్వామి కాంగ్రెస్ లో చేరారని ఆయన సతీమణి సరోజ అన్నారు. సొంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా ప్రజలకు సేవ చేయడమే తమ ధ్యేయమని చెప్పారు. కాంగ్రెస్ తోనే తెలంగాణకు మేలు జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారని వివేక్ కుమారుడు వంశీ అన్నారు.

రాజకీయంగా అగ్గిరాజేస్తున్న కాళేశ్వరం

- సర్కారు ఉక్కిరిబిక్కిరి
- మేకపోతు గాంభీర్యంతో గులాబీ నేతలు
- కల్వకుంట్ల ఏటీఎం అంటూ రాహుల్ ట్వీట్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సర్వసాధారణమే. అందులోనూ అధికార, ప్రతిపక్షాల మధ్య ఇంకా మామూలే. అయితే ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికల సంగ్రామం నడుస్తున్నది. దీంతో ఆ కాక మరింత వేడెక్కింది. ఒక జాతీయ పార్టీకి, ప్రాంతీయ పార్టీ మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమవుతున్నది. అందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ఊతమిస్తున్నది. ఆ రెండు పార్టీల మధ్య అగ్గిరాజేస్తున్నది. ట్వీట్ల వార్‌కు పురికొల్పింది. అందరికి తెలిసిన ఆ పార్టీలే కాంగ్రెస్, బీఆర్ఎస్. ఎన్నికల ప్రచారంలోకి దిగిన మరుక్షణం రెండు పార్టీల మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్నది. ఇరుపార్టీల నేతలు కత్తులు దూసుకుంటున్నారు. మాటల తూటాలు పేలుస్తున్నారు. మధ్యలో సోషల్‌మీడియాను అడ్డంపెట్టుకుని తిట్లపురాణం సంధిస్తున్నారు. కాంగ్రెస్, తన ఎన్నికల ప్రచారాన్ని తొలుత ఉమ్మడి కరంనగర్ జిల్లాలో శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ జాతీయ నేతలు ఒకవైపు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ బస్సుయాత్ర ద్వారా ప్రచారం చేపట్టారు. మరోవైపు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రజాఆశీర్వాద సభల పేరిట ప్రచార సంగ్రామంలోకి దూకారు. ఇరుపార్టీలు తమ గొప్పలు చెప్పుకుంటూనే ప్రత్యర్థులపై విమర్శల బాణాలను ఎక్కుపెడుతు న్నాయి. ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని దసరాకి మూడు రోజుల ముందు రాహుల్, ప్రియాంక వెళ్లారు. అక్కడ సభల్లో పాల్గొని మాట్లాడారు. అదే రోజు మధ్యాహ్నానికి మంత్రి కేటీఆర్ 'రాహుల్ జీ..దేశానికే టీచింగ్ పాయింట్ తెలంగాణ..మంథని దాకా వెళ్లారు..పక్కనే కాళేశ్వరం ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించండి అంటూ వ్యంగ్యంగా ట్వీట్ పెట్టారు. పండుగ తర్వాత పరిస్థితి మారిపోయింది. జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ లక్ష్మిబ్యారేజీకి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయి. బేస్‌మెంట్‌లో ఇసుక కొట్టుకుపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి.

బ్యారేజీ ఉనికి ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కేంద్ర బృందం వచ్చి నిర్మాణ లోపాలే పగుళ్లకు కారణమంటూ చెప్పింది. ఈ పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతితో కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ, టీపీసీసీ నేత రేవంత్‌రెడ్డి తమ బృందంతో కలిసి బుధవారం మేడగడ్డను సందర్శించారు. పిల్లర్ పగుళ్లను పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. అనంతరం రాహుల్ " కాళేశ్వరం ప్రాజెక్టు - కేసీఆర్ కుటుంబ ఏటీఎం. తెలంగాణలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీని సందర్శించాను. నాసిరకం నిర్మాణం కారణంగా పలు పిల్లర్లకు పగుళ్లు ఏర్పడ్డాయి. అవి మునిగిపోతున్నట్టు నివేదికలు వచ్చాయి. తెలంగాణ ప్రజలను దోచుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్, ఆయన కుటుంబం తమ వ్యక్తిగత ఏటీఎంగా వాడుకుంటున్నారంటూ' ట్వీట్ చేశారు. దీంతో ఇరుపార్టీల మధ్య ఆరోపణలు, విమర్శల వాన కురుస్తూనే ఉండటం గమనార్హం.

ఫసెడ్ విభాగంలోకి ఫెనెస్టా ప్రవేశం

హైదరాబాద్ : కిటికీలు, తలుపుల బ్రాండ్ ఫెనెస్టా హైదరాబాద్‌లో అత్యాధునిక ఫసెడ్ తయారీ సదుపాయాన్ని ప్రారంభించినట్టు పేర్కొంది. యూరప్ నుంచి తీసుకువచ్చిన ఆధునిక యంత్రాలతో ఫసెడ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసినట్టు పేర్కొంది. ఫసెడ్ ప్యానెల్లు సహా అల్యూమినియం కిటికీలు, తలుపులు తయారు చేయడానికి తగిన సౌకర్యాలను పెంచుకున్నట్టు తెలిపింది.

చంద్రబాబు తప్పు చేయలేదని ప్రజలు నమ్మారు

- అందుకే ప్రజాభిమానం కట్టలు తెంచుకుంది : టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలుగుదేశం అధినేత చంద్రబాబు జైలు నుంచి వచ్చిన నేపథ్యంలో ప్రజలు నీరాజనాలు పలికారని ఆపార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు.చంద్రబాబు తప్పుచేయలేదని ప్రజలు నమ్మారని చెప్పారు.

బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రి నుంచి ఉండవల్లి వరకు సాగిన 14 గంటల ప్రయాణంలో అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారని గుర్తు చేశారు. చరిత్రలో లేనివిధంగా జనం వచ్చారని చెప్పారు. చంద్రబాబు ఎక్కడా కారు దిగలేదన్నారు. ప్రజాభిమానం కట్టలు తెచ్చుకుంటే ఎలా ఉంటుందో తాను చూశానని అభిప్రాయపడ్డారు.

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని తాము ముందే చెప్పామన్నారు. 50 రోజులకుపైగా చంద్రబాబును జైలులో ఉంచారనీ, 50 పైసలైనా ఆయనకు వచ్చాయని నిరూపించగలిగారా ? అని నిలదీశారు. పదేపదే అసత్యాలు ప్రచారం చేస్తే ఆరోపణలు నిజమవుతాయా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విట్‌పై విదేశీ విద్యార్థుల ఆసక్తి

చాన్స్‌లర్ జి విశ్వనాథన్ వెల్లడి



చెన్నయ్ : విదేశాల నుంచి విట్‌కు వచ్చే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆ యూనివర్శిటీ చాన్స్‌లర్ డాక్టర్ జి విశ్వనాథన్ అన్నారు. తమ సంస్థపై విదేశీ విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుందన్నారు. విట్ చెన్నయ్‌లో 'ఫోస్టరింగ్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ మాట్లాడుతూ.. విద్యా స్థాయిలు ఆర్థిక వ్యవస్థలను గొప్పగా నిలుపుతాయన్నారు. విట్ నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

ఎవరొచ్చిన హైదరాబాద్ ప్రగతి ఆగదు

- రియాల్టీ అభివృద్ధే మా లక్ష్యం : క్రెడాయ్ ప్రతినిధు వెల్లడి

హైదరాబాద్ : వచ్చే శాసన సభ ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన హైదరాబాద్ ప్రగతి ఆగదని రియల్ ఎస్టేట్ వర్గాలు భావిస్తున్నాయి. ఎవరొచ్చిన ఈ నగరంలో రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ ఉంటుందని క్రెడాయ్ హైదరాబాద్ నూతన జనరల్ సెక్రటరీ బి జగన్నాథరావు అన్నారు. 2023-25కు గాను క్రెడాయ్ హైదరాబాద్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షుడు వి రాజశేఖర్ రెడ్డి, జగన్నాథరావు ఇతర కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ.. సమతూల్యత వృద్ధిని పెంచే ప్రభుత్వాలు కావాలన్నారు. నిర్మాణ రంగంలో కొనేవాళ్లు కావాలని.. అలా ప్రభుత్వ విధానాలు ఉండాలని తాము కోరుకుంటామన్నారు. గతేడాది దాదాపు లక్ష యూనిట్ల అమ్మకాలు జరిగాయన్నారు. దేశంలోని ఇతర ప్రధాన నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లో ఇప్పటికీ చౌక ధరలో స్థలాలు, నివాసాలు లభ్యం అవుతున్నాయని తెలిపారు. గత రెండేళ్లుగా నగరంలో 4-5 శాతం వృద్ధి చోటు చేసుకుందన్నారు. ఇక్కడా ఎప్పుడూ డిమాండ్ ఉంటుందన్నారు. పశ్చిమ ప్రాంతంలోనే కాకుండా నగరం అన్ని వైపుల అభివృద్ధి చెందుతోందన్నారు. గత తొమ్మిదేళ్లుగా రియల్టీ రంగం స్థిర వృద్ధితో రాణిస్తుందన్నారు. తలసరి ఆదాయాలు పెరుగుతున్నాయన్నారు.

నూతన నగర కమిటీ ఎన్నిక

క్రెడాయ్ హైదరాబాద్ నూతన కమిటీ అధ్యక్షులుగా వి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి జగన్నాథరావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా ఎన్ జైదీప్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి ప్రదీప్ రెడ్డి, సిజి మురళీ మోహన్, కొత్తపల్లి రాంబాబు, ఎం శ్రీకాంత్ ఎన్నిక కాగా, కోశాధికారిగా మనోజ్ కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులుగా జి నితీష్ రెడ్డి, క్రాంతి కిరణ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎ వెంకట్ రెడ్డి, బి. జైపాల్ రెడ్డి, సంజయ్ కుమార్ బన్సల్, సి అమరేందర్ రెడ్డి, సుశీల్ కుమార్ జైన్, మోరిశెట్టి శ్రీనివాస్, ముసునూరు శ్రీరామ్, ఎస్.వంశీధర్ రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం సుస్థిర అభివృద్ధికి నూతన బందం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందని వారు పేర్కొన్నారు. ఎత్తైన ఆధునిక భవనాలను నిర్మించే అవసరాలకు అనుగుణంగా శ్రామిక శక్తి సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టనున్నామన్నారు.

శరణార్థి క్యాంపుపై ఇజ్రాయిల్ దాడి హేయం : ఐరాస

ప్రపంచం

న్యూయార్క్ : గాజాలోని జబాలియా శరణార్థి శిబిరంపై ఇజ్రాయిల్ మంగళవారం చేసిన దాడిలో 400మంది చనిపోవటం దారుణమని ఐక్యరాజ్య సమితి మానవతా విషయాల అండర్ సెక్రటరీ మార్టిన్ గ్రిఫిత్ అన్నారు. అనేక వేలమందితో కిటకిటలాడే శరణార్థి క్యాంపుపైన ఇజ్రాయిల్ దాడి చేయటం అత్యంత హేయమైన చర్య అని పలు దేశాలు అభివర్ణించాయి. ఒక ముఖ్యమైన హమాస్ కమాండర్ లక్ష్యంగా ఇజ్రాయిలీ రక్షణ దళాలు చేసిన దాడిలో సాధారణ పౌరులు మరణించటం విచారకరమని, అందుకు హమాస్ బాధ్యతవహించాలని ఇజ్రాయిలీ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.




ఇజ్రాయిల్‌ను, ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాన్ని రెండు రోజులపాటు సందర్శించిన తరువాత గాజాపైన ఇజ్రాయిల్ చేస్తున్న దాడి ఒక నూతన దశకు చేరుకుందనీ, దానితో భయానకమైన మానవతా పర్యవసానాలు ఉంటాయని గ్రిఫిత్ అన్నారు. అక్టోబర్7 తరువాత అనేక లక్షల మంది మనసులో మాయని మచ్చలు ఏర్పడతాయని చెప్పారు. ఆ రోజున హమస్ చేసిన దాడిలో 1400మంది ఇజ్రాయిలీ ప్రజలు చనిపోయారు. అందుకు ప్రతిగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల్లో ఇప్పటివరకు 8600మంది పాలస్తీనా వాసులు చనిపోయారని గాజా ఆరోగ్య సంరక్ష శాఖ అధికారులు తెలిపారు. గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్నది "టెక్స్ట్ బుక్ లో రాసినట్టు జరుగుతున్న మారణకాండ" అని న్యూయార్క్ లోని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయ డైరెక్టర్ క్రెయిగ్ మొఖైబర్ వర్ణించాడు. ఐక్యరాజ్య సమితి అమెరికా ఆధిపత్యానికి లొంగిపోయిందని, పాలస్తీనా వాసులను చంపటాన్ని ఆపలేకపోయిందని ప్రకటిస్తూ ఆయన తన పదవికి రాజీనామా చేశాడు. గాజాలో కాల్పుల విరమణకు అమెరికాకు ఏమాత్రం ఆసక్తిలేదు. ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననాన్ని పట్టించుకోకుండా అమెరికా నిస్సిగ్గుగా ఇజ్రాయిల్ సమర్థించటమే కాదు సైనికంగా కూడా క్రియాశీలంగా ఉంది.

గాజాపై దాడిలో అమెరికా ప్రత్యక్ష పాత్ర

పాలస్తీనా రాయబారి వెల్లడి

న్యూయార్క్ : గాజాపై దాడిలో అమెరికా సైన్యం ప్రత్యక్షంగా పాల్గొంటున్నదని ఫ్రాన్స్‌లో పాలస్తీనా రాయబారిగా పనిచేసిన సల్మాన్ అల్ హర్ఫి అన్నారు. అమెరికా సైన్యం ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వటమే కాకుండా పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నదని తెలిపారు. అమెరికా తన సైన్యాన్ని గాజా ప్రాంతానికి పంపటమే కాకుండా వారు యుద్ధంలో పాల్గొనేలా చేస్తున్నదని చెప్పారు. కాగా, తమ సైన్యాన్ని ఇజ్రాయిల్‌కు గానీ, గాజాకు గానీ పంపే ఉద్దేశం తమకులేదని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.



అయితే యుద్ధ క్షేత్రం నుంచి అందుతున్న నివేదికల ప్రకారం గాజాలో అమెరికా సైనిక కదలికలు స్పష్టంగా కనపడుతున్నాయి. గాజాకు కేవలం ముప్పై కిలోమీటర్ల దూరంలోవున్న నెగేవ్ ఎడారిలో ఇజ్రాయిల్‌కు చెందిన సైనిక స్థావరాన్ని అమెరికా ఎలాంటి ఆర్భాటం లేకుండా అప్రకటితంగా విస్తృతపరుస్తున్నది. గాజాపైన ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణలో 5000 మంది అమెరికా సైనికులు పాల్గొన్నట్టు ఇరాన్ మీడియాకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది. గతవారంలో హమస్ బంధీలను విడిపించటానికి అమెరికా, ఇజ్రాయిలీ ప్రత్యేక దళాలు సంయుక్తంగా ప్రయత్నించి ఘోరంగా నష్టపోయాయని ట్రంప్ పాలనలో అమెరికా రక్షణ శాఖకు సలహాదారుగా పనిచేసిన డగ్లస్ మెక్ గ్రెగర్ టకర్ కార్ల్ సన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు. గాజాలో వందల కిలోమీటర్ల పొడుగు సొరంగ మార్గాలున్నాయి. ఇవి హమస్ మిలిటెంట్ల చలనాలకు, రక్షణకు ఉపయోగపడుతున్నాయి. ఈ సొరంగ మార్గాలను ధ్వంసం చేయటం ఇజ్రాయిలీ సైన్యానికి దుస్సాధ్యంగా మారింది.

75సంవత్సరాల చరిత్రగల పాలస్తీనా-ఇజ్రాయిల్ సంక్షోభం అక్టోబర్7న దక్షిణ ఇజ్రాయిల్ పైన జరిగిన హమస్ మెరుపు దాడితో మరోసారి హింసాత్మక రూపాన్ని సంతరించుకుంది. మూడు వారాలుగా గాజాపైన ఇజ్రాయిల్ బాంబుల వర్షాన్ని కురిపిస్తోంది. ఈ హింసలో గాజా, వెస్ట్ బ్యాంక్‌లలో 8400మంది పాలస్తీనా వాసులు, 1413ఇజ్రాయిలీ ప్రజలు మరణించారు.

అనేక వేలమంది గాయపడ్డారు. 15లక్షలమంది గాజా వాసులు, రెండు లక్షలమంది ఇజ్రాయిలీ ప్రజలు తమ నివాసాలను వదిలి శరణార్థులుగా మారారు. రష్యా, చైనా, ఇరాన్, టర్కీ, సౌదీ అరేబియా, బ్రాజిల్, సౌత్ ఆఫ్రికాలతోపాటుగా అనేక దేశాలు గాజాలో హింసను తక్షణమే ఆపాలని, సహాయాన్ని నిరాటంకంగా ప్రజలకు చేరేలా చూడాలని కోరాయి. అమెరికా, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించకుండా హమస్ ను నాశనం చేసేదాకా యుద్ధం కొనసాగుతుందని ప్రకటించాయి. గాజాను నాశనం చేయకుండా హమస్ ను నాశనం చేయటం దుస్సాధ్యమని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్ రోవ్ హెచ్చరించాడు.

మారో తీన్‌మార్



ప్రపంచకప్‌లో నేడు
అఫ్గనిస్థాన్ x నెదర్లాండ్స్
వేదిక : లక్నో
సమయం : మ.. 2.00
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

లంకకు నిప్పంటించారు



కోహ్లి (88)



గిల్ (92)

భారత పేసర్లు శ్రీలంకకు మళ్లీ నిప్పంటించారు!. కొత్త బంతితో సిరాజ్, బుమ్రా, షమి నిప్పులు చెరిగారు. సిరాజ్, బుమ్రా దెబ్బకు శ్రీలంక 3 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కొట్టుమిట్టాడగా.. షమి ఐదు వికెట్ల ప్రదర్శనతో లంక దహనం పూర్తి చేశాడు. 358 పరుగుల భారీ ఛేదనలో 55 పరుగులకే కుప్పకూలిన లంకేయులు 302 పరుగుల తేడాతో పరాజయం పాలయ్యారు. ఆసియా కప్ ఫైనల్లో 50 పరుగులకు చేతులెత్తేసిన శ్రీలంక.. ప్రపంచకప్ మ్యాచ్‌లో మరో ఐదు పరుగుల అదనంగా జోడించింది.

ఏడుకు ఏడు. భారత్‌కు ఎదురేలేదు. గ్రూప్ దశలో వరుసగా ఏడో విజయం సాధించిన టీమ్ ఇండియా ప్రపంచకప్ సెమీఫైనల్లోకి అధికారికంగా ప్రవేశించింది. శుభ్‌మన్ గిల్ (92), విరాట్ కోహ్లి (88), శ్రేయస్ అయ్యర్ (82) అర్థ సెంచరీలతో కదం తొక్కటంతో భారత్ 357 పరుగుల భారీ స్కోరు సాధించింది. అజేయ భారత్ తర్వాతి మ్యాచ్‌లో అగ్రజట్టు దక్షిణాఫ్రికాతో ఈడెన్‌గార్డెన్స్ వేదికగా ఆదివారం తలపడనుంది.

1 ఐసీసీ ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు కూల్చిన భారత బౌలర్‌గా మహ్మద్ షమి (45) నిలిచాడు. జహీర్ ఖాన్ (44), జవగళ్ శ్రీనాథ్ (44)లను షమి దాటేశాడు. జహీర్ 23 మ్యాచులు, శ్రీనాథ్ 33 మ్యాచులు ఆడగా.. షమి 13వ మ్యాచ్‌లోనే ఆ ఘనత అందుకున్నాడు.



'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' మహ్మద్ షమి (5/18)

అయ్యర్ (82)

సిరాజ్ (3/16)

- నిప్పులు చెరిగిన షమి, సిరాజ్
- శ్రీలంక 55 ఆలౌట్
- 302 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- ఏడో విజయంతో సెమీస్‌లో అడుగు
- రాణించిన కోహ్లి, గిల్, అయ్యర్

ఐసీసీ 2023 ప్రపంచకప్

నవతెలంగాణ-ముంబయి

వాంఖడెలో ఆసియా కప్ ఫైనల్ ప్రదర్శన పునరావృతం. భారత పేసర్ల పేస్, స్వింగ్ ధాటికి శ్రీలంక వరుసగా రెండో మ్యాచ్‌లో సరెండర్ అయిపోయింది. మహ్మద్ షమి (5/18), మహ్మద్ సిరాజ్ (3/16) శ్రీలంకకు నిప్పంటించారు. నిప్పులు చెరిగే బంతులతో లంక బ్యాటర్లను వణికించారు. 3 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన శ్రీలంక.. వన్డే క్రికెట్ చెత్త రికార్డులను అధిగమించి 55 పరుగులు చేసింది. 358 పరుగుల భారీ ఛేదనలో 19.4 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది. 302 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం సాధించిన టీమ్ ఇండియా.. గ్రూప్ దశలో వరుసగా ఏడో విజయం ఖాతాలో వేసుకుంది. ప్రపంచకప్ చరిత్రలో పరుగుల పరంగా ఇది రెండో అత్యుత్తమ విజయం. శ్రీలంక బ్యాటర్లలో ఏంజెలో మాథ్యూస్ (12), మహీశ్ తీక్షణ (12 నాటౌట్), కసున్ రజిత (14) రెండెంకల స్కోరు అందుకోగలిగారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగులు చేసింది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (92, 92 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (88, 94 బంతుల్లో 11 ఫోర్లు), శ్రేయస్ అయ్యర్ (82, 56 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో చెలరేగారు. రవీంద్ర జడేజా (35, 24 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించాడు. శ్రీలంక పేసర్ దిల్షాన్ మధుశంక (5/80) కెరీర్‌లో తొలి ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఐదు వికెట్ల ప్రదర్శనతో అద్భుతం చేసిన మహ్మద్ షమి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

షమి, సిరాజ్ నిప్పులు : శ్రీలంక లక్ష్యం 358 పరుగులు. కుశాల్ మెండిస్, సదీర సమరవిక్రమ, నిశాంకలు ప్రపంచకప్‌లో ఆకట్టుకున్నారు. దీంతో లక్ష్యం దిశగా లంక పోరాటం ఉంటుందనే అంచనా. కానీ టీమ్ ఇండియా పేసర్ల ప్రణాళికలు మరోలా ఉన్నాయి. 2023 ఆసియా కప్ ఫైనల్స్‌ను వాంఖడెలో పునరావృతం చేశారు. అప్పుడు కొలంబోలో శ్రీలంకను 50 పరుగులకు కుప్పకూల్చిన భారత్.. ఇప్పుడు 55 పరుగులకు ఖేల్ ఖతం చేసింది. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (3/16) ప్రపంచకప్‌లో తనదైన మార్క్ ప్రదర్శన చేశాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే నిశాంక (0)ను బుమ్రా అవుట్ చేయగా.. ఇన్నింగ్స్ రెండో ఓవర్ తొలి బంతికి సిరాజ్ వికెట్ తీశాడు. కరుణరత్నె(0)ను డకౌట్ చేశాడు. స్వింగ్, పేస్‌తో దండెత్తిన సిరాజ్ అదే ఊపులో కుశాల్ మెండిస్ (1), సదీర సమరవిక్రమ (0)ను సైతం సాగనంపాడు. దీంతో 3.1 ఓవర్లలో 3 పరుగులకే శ్రీలంక 4 వికెట్లు చేజార్చుకుంది. కష్టాల్లో ఊబిలో కూరుకుపోయిన శ్రీలంకను మహ్మద్ షమి చావు దెబ్బ కొట్టాడు. షమి తన తొలి ఓవర్లోనే వరుస బంతుల్లో అసలంక (1), హేమంత (0)ను అవుట్ చేసి.. సిరాజ్, బుమ్రాతో జతకలిశాడు. షమి ధాటికి ఏంజెలో మాథ్యూస్ (12), చమీర (0), రజిత (14) సైతం దాసోహం అయ్యారు. ఐదు ఓవర్లలో 18 పరుగులకు 5 వికెట్లు పడగొట్టిన మహ్మద్ షమి..ప్రపంచకప్‌లో సూపర్ ఫామ్ కొనసాగించాడు. రవీంద్ర జడేజా మాయకు మధుశంక (5) నిష్క్రమించటంతో శ్రీలంక కథ పరిసమాప్తమైంది. 19.4 ఓవర్లలో 55 పరుగులకు ఆలౌటైన శ్రీలంక 302 పరుగుల తేడాతో రికార్డు ఓటమి చవిచూసింది. భారత్‌తో వన్డేల్లో వరుసగా రెండో మ్యాచ్‌లో శ్రీలంక 55 పరుగుల మార్క్ దాటలేదు. గ్రూప్ దశలో ఏడు మ్యాచుల్లో శ్రీలంకకు ఇది ఐదో ఓటమి.

గిల్, కోహ్లి, శ్రేయస్ జోరు : టాస్ నెగ్గిన శ్రీలంక తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఫామ్‌లో ఉన్న భారత కెప్టెన్ రోహిత్ శర్మ (4) తొలి ఓవర్లోనే నిష్క్రమించగా శ్రీలంక శిబిరం ఉత్సాహపడింది. కానీ, ఆ తర్వాతే అసలు కథ మొదలైంది. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (92), స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (88), శ్రేయస్ అయ్యర్ (82) అర్థ సెంచరీలతో దంచికొట్టారు. గిల్, కోహ్లి రెండో వికెట్‌కు 189 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. గిల్ ఆరంభంలో నెమ్మదిగా ఆడాడు. మరోవైపు కోహ్లి దూకుడు చూపించాడు. 8 ఫోర్లతో 55 బంతుల్లో గిల్ అర్థ సెంచరీ అందుకోగా.. కోహ్లి 8 ఫోర్ల అండతో 50 బంతుల్లోనే సాధించాడు. 27 ఓవర్ల తర్వాత కోహ్లి 82 బంతుల్లో 83, గిల్ 79 బంతుల్లో 68 పరుగులతో ఉన్నారు. ఈ సమయంలో గిల్ గేర్ మార్చాడు. వరుస ఓవర్లలో రెండు సిక్సర్లు, ఓ ఫోర్‌తో దండెత్తాడు. దీంతో కోహ్లి, గిల్ 86 పరుగులతో సెంచరీ దిశగా దూసుకెళ్లారు. క్రీజులో ఇద్దరూ కుదురుకోవటం, లంక బౌలర్లపై ఆధిపత్యం చూపించటంతో శతకాలు లాంఛనమే అనిపించింది. కానీ ఇద్దరూ సెంచరీ చేజార్చుకున్నారు. గిల్ 92 పరుగుల వద్ద నిష్క్రమించగా, ఆ వెంటనే కోహ్లి 88 పరుగుల వద్ద వికెట్ కోల్పోయాడు. ఈ సమయంలో శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వరుస మ్యాచుల్లో నిరాశపరిచిన అయ్యర్ శ్రీలంకపై శ్రద్ధగా పరుగులు రాబట్టాడు. నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లతో 36 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన అయ్యర్.. భారత్‌కు భారీ స్కోరు అందించాడు. పేసర్లు, స్పిన్నర్లపై అలవోకగా సిక్సర్లు సంధించిన శ్రేయస్..మధుశంకపై వరుస సిక్సర్లు బాది ఆ తర్వాతి బంతికి వికెట్ చేజార్చుకున్నాడు. కెఎల్ రాహుల్ (21), సూర్యకుమార్ (12), రవీంద్ర జడేజా (35) రాణించారు. టాప్ ఆర్డర్‌లో ముగ్గురు బ్యాటర్లు అర్థ సెంచరీలు సాధించటంతో భారత్ 357 పరుగుల భారీ స్కోరు చేసింది. శ్రీలంక పేసర్ దిల్షాన్ మధుశంక కెరీర్‌లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. రజిత, మాథ్యూస్, తీక్షణ, హేమంతలకు వికెట్ దక్కలేదు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (బి) మధుశంక 4, శుభ్‌మన్ గిల్ (సి) మెండిస్ (బి) మధుశంక 92, విరాట్ కోహ్లి (సి) నిశాంక (బి) మధుశంక 88, శ్రేయస్ అయ్యర్ (సి) తీక్షణ (బి) మధుశంక 82, కెఎల్ రాహుల్ (సి) హేమంత (బి) చమీర 21, సూర్యకుమార్ (సి) మెండిస్ (బి) మధుశంక 12, రవీంద్ర జడేజా (రనౌట్) 35, మహ్మద్ షమి రనౌట్ 2, జశ్‌ప్రీత్ బుమ్రా నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 20, **మొత్తం : (50 ఓవర్లలో 8 వికెట్లకు) 357.**

వికెట్ల పతనం : 1-4, 2-193, 3-196, 4-256, 5-276, 6-333, 7-355, 8-357.

బౌలింగ్ : దిల్షాన్ మధుశంక 10-0-80-5, దుష్మంత చమీర 10-2-71-1, కసున్ రజిత 9-0-65-0, ఏంజెలో మాథ్యూస్ 3-0-11-0, మహీశ్ తీక్షణ 10-0-67-0, దుశన్ హేమంత 8-0-52-0.

శ్రీలంక ఇన్నింగ్స్ : పతుం నిశాంక (ఎల్బీ) బుమ్రా 0, దిముత్ కరుణరత్నె (ఎల్బీ) సిరాజ్ 0, కుశాల్ మెండిస్ (బి) సిరాజ్ 1, సదీర సమరవిక్రమ (సి) అయ్యర్ (బి) సిరాజ్ 0, చరిత్ అసలంక (సి) జడేజా (బి) షమి 1, ఏంజెలో మాథ్యూస్ (బి) షమి 12, దుశన్ హేమంత (సి) రాహుల్ (బి) షమి 0, దుష్మంత చమీర (సి) రాహుల్ (బి) షమి 0, మహీశ్ తీక్షణ నాటౌట్ 12, కసున్ రజిత (సి) గిల్ (బి) షమి 14, మధుశంక (సి) అయ్యర్ (బి) జడేజా 5, ఎక్స్‌ట్రాలు : 10, **మొత్తం : (19.4 ఓవర్లలో ఆలౌట్) 55.**

వికెట్ల పతనం : 1-0, 2-2, 3-2, 4-3, 5-14, 6-14, 7-22, 8-29, 9-49, 10-55.

బౌలింగ్ : జశ్‌ప్రీత్ బుమ్రా 5-1-8-1, మహ్మద్ సిరాజ్ 7-2-16-3, మహ్మద్ షమి 5-1-18-5, కుల్దీప్ యాదవ్ 2-0-3-0, రవీంద్ర జడేజా 0.4-0-4-1.



జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

- చాలెంజర్ ట్రోఫీకి ఎంపికైన క్రికెటర్లకు జగన్ అభినందన


హైదరాబాద్ : దేశవాళీ అండర్-19 వన్డే చాలెంజర్ ట్రోఫీలో రాణించి సత్తా చాటాలని హైదరాబాద్ యువ క్రికెటర్లతో హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు అన్నారు. హెచ్‌సీఏ డివిజన్ లీగ్‌ల్లో ప్రతిభ చాటి దేశవాళీ జట్లకు ఎంపికైన మన కుర్రాళ్లను బుధవారం ఆయన అభినందించారు. నవంబర్ 3 నుంచి బీసీసీఐ అండర్-19 చాలెంజర్ ట్రోఫీ ఆరంభం కానుంది. ఇందులో భారత్-ఏ, బి, సి, డి జట్లు పోటీపడుతున్నాయి. ఈ టోర్నీకి హైదరాబాద్ నుంచి ధీరజ్ గౌడ్, మురుగున్ అభిషేక్, నిశాంత్ ఎస్, అరవెల్లి అవినాశ్ రావులు ఎంపికయ్యారు. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో 19 వికెట్లతో సత్తా చాటిన టి. రవితేజ, సీనియర్ ఉమెన్స్ టోర్నీలో 15 వికెట్లతో రాణించిన భోని శ్రావణి ఇదే జోరు రానున్న టోర్నీల్లో కొనసాగించాలని జగన్‌మోహన్ రావు ఆకాంక్షించారు.

సంచలన జట్ల ఢీ

లక్నో : సంచలన విజయాలతో ప్రపంచకప్‌ను రక్తికట్టించిన అఫ్గనిస్థాన్, నెదర్లాండ్స్ నేడు ముఖాముఖి సమరానికి సై అంటున్నాయి. సఫారీ, బంగ్లాకు డచ్ జట్టు షాక్ ఇవ్వగా.. ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లపై అఫ్గాన్ గెలుపొందింది. ఇటు అఫ్గాన్, అటు నెదర్లాండ్స్‌కు ఇప్పటికీ సెమీఫైనల్స్ అవకాశాలు సజీవంగా ఉన్నప్పటికీ.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించటమే లక్ష్యంగా ఈ రెండు జట్లు గ్రూప్ దశ చివరి మ్యాచుల్లో బరిలోకి దిగుతున్నాయి. డచ్ జట్టు నాణ్యమైన పేసర్లపై, అఫ్గాన్ ప్రపంచ శ్రేణి స్పిన్నర్లపై భారీగా ఆశలు పెట్టుకున్నాయి. సంచలన విజయాలు సాధించిన జట్లు తలపడుతున్న మ్యాచ్‌లో ఏ జట్టు గెలుపొందినా.. మరో సంచలనమే అవుతుంది!. స్కాట్ ఎడ్వర్డ్స్, విక్రమ్‌జిత్, దత్, పాల్‌లు డచ్ జట్టుకు కీలకం కానుండగా.. గుర్బాజ్, జద్రాన్, రషీద్ ఖాన్, ముజీబ్ రెహమాన్‌లు అఫ్గాన్‌కు కీలకం కానున్నారు.

నవచిత్రం

అరుదైన గౌరవం..



రామ్‌చరణ్

ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్స్ సంస్థ హీరో రామ్ చరణ్‌ను యాక్టర్స్ బ్రాంచ్ లోకి స్వాగతించింది. ఈ ఏడాది ఆస్కార్ వేడుకల్లో 'ఆర్‌ఆర్‌ఆర్' చేసిన సందడి, ఈ సినిమాలోని 'నాటు నాటు' పాటకు బెస్ట్ ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఆస్కార్ అవార్డ్ వచ్చిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా తన అద్భుతమైన నటనతో రామ్ చరణ్ సైతం ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన్ను యాక్టర్స్ బ్రాంచ్‌లోకి తీసుకుని తగిన స్థానాన్ని ఇచ్చారు.

ఈ మేరకు అకాడమీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఎంతో అంకితభావంతో ఈ నటులు ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారు. ఎన్నో సినిమాల్లో వారి నటనతో పాత్రలకు ప్రాణం పోశారు. వారి కళతో సాధారణ సినిమాతో కూడా ప్రేక్షకులకు అసాధారణ అనుభూతిని కలిగించారు. ప్రేక్షకులకు భావోద్వేగాలు పంచుతూ ప్రశంసలు అందుకుంటున్నారు అంటూ రామ్ చరణ్‌తో పాటు మరి కొంత మంది హాలీవుడ్ నటుల పేర్లను కూడా ప్రకటించింది.

లషానా లించ్, రామ్ చరణ్, విక్కీ క్రీప్స్, లూయిస్ కూ టిన్ లాక్, కీకి పామర్, చాంచ్ చెన్, సకురా అండో, రాబర్ట్ డేవి తదితరుల పేర్లను యాకర్ట్స్ బ్రాంచ్‌లోకి తీసుకుంది. రామ్ చరణ్ దర్శకుడు శంకర్‌తో చేయబోతోన్న 'గేమ్ చేంజర్' మరో మైలురాయిగా నిలిచే చిత్రం కానుంది.

వినూత్న పాత్ర



రోహిత్ నందా

రోహిత్ నందా హీరోగా, ఆనంది హీరోయిన్‌గా నో ఐడియా బ్యానర్ మీద రంజిత్ ఎస్ నిర్మించిన చిత్ర 'విధి'. శ్రీకాంత్ రంగనాథన్, శ్రీనాథ్ రంగనాథన్ ద్వయం తెరకెక్కించిన ఈ మూవీ నేడు (శుక్రవారం) థియేటర్లోకి రాబోతోంది. విడుదల సందర్భంగా హీరో రోహిత్ నందా మీడియతో మాట్లాడుతూ, 'ఓరోజు యూట్యూబ్‌లో వి.ఎఫ్.ఎక్స్ వీడియోలు చూస్తుంటే ఓ వీడియో బాగా నచ్చింది. దాన్ని ఎవరు చేశారా? ఆరా తీస్తే ఈ దర్శక ద్వయం పరిచయం అయ్యింది. మా దగ్గర కూడా కథలున్నాయి, ముందు లైన్స్ వినండి అన్నారు. నేను సరేనన్నాను. అందులో ఓ లైన్ చాలా క్రేజీగా ఉందనిపించింది. నా రియల్ లైఫ్ క్యారెక్టర్‌కి పూర్తి భిన్నమైన రోల్‌ను ఈ సినిమాలో చేశాను. రా ఫ్లేవర్‌తో సినిమా ఉంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకులను థ్రిల్ చేసే సినిమా ఇది. ఇలాంటి సినిమా చేసినందుకు చాలా గర్వంగా ఉంది' అని అన్నారు.



రితిక నాయక్, ఆనంద్ దేవరకొండ, హరీశ్ శంకర్

భిన్న ప్రేమకథతో డ్యూయెట్

హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న కొత్త సినిమా 'డ్యూయెట్'. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దగ్గర పనిచేసిన మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. గురువారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ సినిమా ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, దర్శకులు హరీశ్ శంకర్, చందూ మొండేటి, సాయి రాజేశ్, హీరో సత్య దేవ్, ఆనంద్ పేరెంట్స్ గోవర్థన్ దేవరకొండ, మాధవి అతిథులుగా హాజరయ్యారు.

ముహూర్తపు సన్నివేశానికి హీరో, హీరోయిన్లపై దర్శకుడు హరీశ్ శంకర్ క్లాప్ నివ్వగా, దర్శకుడు సాయిరాజేశ్, జ్ఞానవేల్ రాజా, సహ నిర్మాత మధుర శ్రీధర్ స్క్రిప్ట్‌ను దర్శకుడు మిథున్‌కి అంద జేశారు. ఫస్ట్ షాట్ డైరెక్షన్ చందూ మొండేటి చేశారు. ఆనంద్ పేరెంట్స్ గోవర్థన్ దేవరకొండ, మాధవి దేవరకొండ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా కో ప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ,' స్టూడియో గ్రీన్ సంస్థ జ్ఞానవేల్ రాజాతో కలిసి ఈ సినిమా ప్రొడ్యూస్ చేయడం హ్యాపీగా ఉంది. ఆనంద్ చేస్తున్న మరో వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రమిది' అని తెలిపారు. 'ఈ సినిమాతో టాలీవుడ్‌కు దర్శకుడిగా పరిచయం కావడం సంతోషంగా ఉంది. ఇదొక మంచి లవ్ స్టోరీ' అని దర్శకుడు మిథున్ వరదరాజ కృష్ణన్ చెప్పారు.

నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ, 'నాకు లవ్ స్టోరీస్ కంటే యాక్షన్, కమర్షియల్ ఎంటర్ టైనర్స్ ఇష్టం. అయితే మిథున్ ఈ కథ చెప్పినప్పుడు చాలా సందర్భాల్లో ఎమోషనల్ అయ్యాను. అట్లీ ఫస్ట్ మూవీ 'రాజా రాణి' చూసినప్పుడు ఎలాంటి భావోద్వేగానికి గురయ్యానో ఈ కథ విన్నప్పుడు కూడా అలాంటి ఫీల్ కలిగింది. వారం రోజుల్లో ఫస్ట్ షెడ్యూల్ స్టార్ట్ చేస్తాం. ఈ సినిమా సూపర్ హిట్ ఖాయం' అని తెలిపారు.

> ఇది నాకొక స్పెషల్ మూవీ. ఈ మూవీకి నన్ను సెలెక్ట్ చేసుకున్న నిర్మాతలు జ్ఞానవేల్ రాజా, మధుర శ్రీధర్‌కి థ్యాంక్స్. జ్ఞానవేల్ తమిళంలో సూర్య, కార్తితో పెద్ద మూవీస్ చేశారు. ఇక్కడ నాతో, మా అన్నయ్యతో అలాగే ప్రొడ్యూస్ చేయాలి. మా సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్ అనగానే చాలా హ్యాపీగా ఫీలయ్యా. 'ఆడుకాలం' మూవీ నుంచి నేను ఆయనకు అభిమానిని. 'అశోకవనంలో అర్జున కల్యాణం' మూవీలో రితిక సూపర్బ్‌గా నటించింది. మిథున్ అమేజింగ్ స్టోరీ రాశాడు. మా టీమ్‌తో కలిసి ఒక మంచి మూవీ చేయబోతున్నాం.
>
> - హీరో ఆనంద్ దేవరకొండ

జపాన్.. యూనివర్సల్ ఎంటర్‌టైనర్



కార్తి

హీరో కార్తి నటించిన తన 25వ చిత్రం 'జపాన్'. 'జోకర్' ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ హైస్ట్ థ్రిల్లర్‌ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. 'దీపావళి' కానుకగా గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హీరో కార్తి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాల సమాహారం ఆయన మాటల్లోనే..

- 'జపాన్' ట్రూ స్టోరీ కాదు. కానీ వాస్తవ సంఘటనలు స్ఫూర్తి ఉంటుంది. దర్శకుడు రాజు మురుగన్ రిపోర్టర్ నుంచి డైరెక్టర్ అయ్యారు. ఆయన చూసిన అనుభవాలు కూడా ఇందులో ఉన్నాయి. 'జోకర్' సినిమాకి ఆయనకు నేషనల్ అవార్డ్ వచ్చింది. 'జపాన్'లో మరో కొత్తకోణం ఆవిష్కరించారు. సినిమా చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ సినిమా స్క్రిప్ట్ చదువుతున్నప్పుడే ఇదే అవుట్ అఫ్ ది బాక్స్ మూవీ అనిపించింది. ఇందులో ప్రతి సన్నివేశం చాలా కొత్తగా, ఒరిజినల్‌గా ఉంటుంది. అయితే 'జపాన్' అనే పేరు ఎందుకు పెట్టామో సినిమా చూస్తే అర్థం అవుతుంది.
- అలాగే ఇందులో సెటైర్‌తో పాటు డార్క్ కామెడీ బాగా పండింది. 'ఊపిరి' సినిమాకి తమిళ వెర్షన్ డైలాగులు రాసింది కూడా దర్శకుడు రాజునే. అప్పుడే ఆయన హ్యూమర్ చూసి షాక్ అయ్యాను. ఇందులో ఆ హ్యూమర్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తుంది. చాలా రోజుల తర్వాత మాస్‌తో పాటు హ్యూమర్ సెటైర్ ఉన్న డిఫరెంట్ రోల్ ఇందులో చేశాను.
- ఈ సినిమా అన్నీ ఫన్ ఎలిమెంట్స్‌తో నేటి సమాజాన్ని రిఫ్లెక్ట్ చేస్తుంది. ఈ కథ అందరికీ కనెక్ట్ అవుతుంది. యూనివర్సల్ ఆడియన్స్‌కి ప్రజెంట్ చేయడానికే ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో పని చేశాం. ఎస్ రవివర్మన్ అద్భుతమైన విజువల్ ట్రీట్మెంట్ ఇచ్చారు. అలాగే జీవీ ప్రకాష్ మ్యూజిక్‌తో మరో స్థాయికి తీసుకెళ్ళారు. విజువల్ ఎలా అయితే కొత్తగా ఉన్నాయో జీవీ కూడా చాలా కొత్తగా సంగీతం చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది.

> 'ఖైదీ 2' కోసం కోసం నేనూ వెయిటింగ్ (నవ్వుతూ). ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. రోలెక్స్ గురించి ప్రేక్షకుల్లో చాలా అంచనాలు ఉన్నాయి. దీని గురించి అన్నయ్య (సూర్య), దర్శకుడు లోకేష్ కనకరాజ్‌ని అడగాలి. ప్రస్తుతం 'సూదుకవ్వం' చిత్ర దర్శకుడితో ఓ సినిమా చేస్తున్నాను. అలాగే '96' దర్శకుడు ప్రేమ్ కుమార్‌తో సినిమా ఉంది. ఈ రెండూ దేనికవే ప్రత్యేకం. అలాగే 'ఖైదీ 2, సర్దార్ 2' కూడా ఉన్నాయి.

క్రిస్మస్ కానుకగా డంకీ రిలీజ్



షారూఖ్ ఖాన్

సున్నితమైన ప్రేమ, స్నేహం అనే అంశాలతో బాలీవుడ్ దర్శకుడు రాజ్ కుమార్ హిరాణీ హాస్యభరితంగా తెరకెక్కించిన చిత్రం 'డంకీ'.

షారుఖ్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరాణీ కాంబోలో మొదటి సారిగా సినిమా వస్తుండటంలో అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. గురువారం షారుఖ్ ఖాన్ పుట్టిన రోజు సందర్భంగా 'డంకీ' టీజర్‌ను విడుదల చేశారు. విదేశాలకు వెళ్లాలనే నలుగురు స్నేహితుల కల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ క్రమంలో ఆ నలుగురికి ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. యదార్థ సంఘటనల ఆధారంగా తీసుకున్న ఈ కథలో ప్రేమ, స్నేహబంధాల గొప్పదనం చాటి చెప్పేలా ఉండబోతోంది. బొమన్ ఇరానీ, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చార్, అనిల్ గ్రోవర్ వంటి వారి పాత్రలను పరిచయం చేశారు. ఈ క్రిస్మస్‌కు అందరి మనసులు గెలుచుకునేందుకు 'డంకీ' రాబోతోంది. జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్టైన్మెంట్, రాజ్ కుమార్ హిరాణీ ప్రజెంటేషన్ బ్యానర్లపై సంయుక్తంగా రాబోతున్న ఈ చిత్రానికి రాజ్ కుమార్ హిరాణీ, గౌరీ ఖాన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

ప్రజల్లో మార్పు కోసం



సుమన్

ప్రజలకు ప్రజల్ని ఒకసారి తెరమీద పరిచయం చేసి, ప్రజల్లో మార్పుని ఆకాంక్షించి, దర్శకుడు వెంకటరమణ పసుపులేటి తెరకెక్కించిన చిత్రం 'జనం'. రాజకీయాలను, రాజకీయ నాయకుల్ని ప్రజలు ఏ విధంగా తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఘాటైన చర్చను చూపిస్తూ ఈ సినిమా ఈనెల 10న ప్రపంచంవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతుంది. వి.ఆర్.పి క్రియేషన్స్ బ్యానర్ పై దర్శకుడు వెంకటరమణ పసుపులేటి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ మధ్య విడుదలైన ట్రైలర్ ప్రస్తుత సమాజాన్ని కళ్ళ ముందు నిలిపి, సినిమాపైన ఆసక్తిని పెంచే విధంగా ఉంది.

ప్రతీ తల్లి తన బిడ్డను గొప్ప లక్షణాలతో, ఉన్నత విలువలతో పెంచాలనుకుంటుంది. కానీ ఎలక్షన్స్‌లో ఓటు విషయానికి వచ్చేసరికి కులం, మతం, ప్రాంతం, డబ్బు లాంటి ప్రలోభాలకు లోబడి తప్పు దారిలో వెళ్లేలా చేస్తుంది. ప్రజలకు ఎంతో మంచి చెయ్యాలని రాజకీయాల్లోకి వచ్చే ప్రతీ నాయకుడు ఈ తప్పు దారి పట్టిన ప్రజల ఓట్ల కోసం, ఎలక్షన్స్‌లో గెలవడం కోసం ఎలా తప్పు దారి పడుతున్నాడన్న దానిపై నడిచే కథ ఇది. దర్శకుడు ఈ కథకు పూర్తి న్యాయం చేసే నటుల్ని ఎన్నుకోవడంలో సఫలం అయ్యారు అని చిత్ర బృందం తెలిపింది.

గుర్తింపు రావాలంటే..?

ఆఫీసులో గుర్తింపు రావాలని కోరుకోనిదెవరు. ఆలోచనలు, కష్టపడేతత్వం ఉన్నా అభిప్రాయాలు చెప్పడానికి సంశయించే మహిళలు ఎక్కువ. ఈ తీరే వారిని వెనుకబడేలా చేస్తున్నాయంటున్నాయి అధ్యయనాలు...మరి మీరలా కావొద్దంటే..



"విద్యార్థి దశ వేరు, ఉద్యోగం వేరు. ఇక్కడా అందరూ వచ్చి మిమ్మల్ని కలుపుకొని వెళ్లాలని ఆశించొద్దు. ఎవరైనా ఒక ఆలోచన చెప్పారు. కానీ దానివల్ల నష్టాలే ఎక్కువ లేదా కొంచెం మార్పు చేసే మరింత లాభం పొందొచ్చు. 'నా ఆలోచన కాదు కదా' అన్న తీరు దాటి చెప్పండి. మీలోని సమస్యా పరిష్కార నైపుణ్యాలను బయటపెట్టే అవకాశమిది.

"ఒక్కొక్కరి పని వేగం ఒక్కోలా ఉంటుంది. 'నా పని నేను చేశా చాలు' అని ఊరుకోవద్దు. మీ పని మీరు సరిగా చేస్తే మంచిదే. కానీ, అదే సరిపోదు. జూనియర్లు పని అర్థం కాకో, సీనియర్లు సకాలంలో ప్రాజెక్టు పూర్తవకో ఇబ్బంది పడుతుంటారు. అలాంటప్పుడు వారికి సాయం చేయండి. మీలోని నాయకురాలిని పరిచయం చేసినవారు అవుతారు. అందరూ మెచ్చే సహోద్యోగినీ అవుతారు.

"కొంతమంది బాగా పని చేస్తారు. కానీ మీటింగ్‌ల్లో మాట్లాడటానికి వచ్చే సరికి భయపడతారు. ఇబ్బంది చెప్పడానికి ఇంకా వెనుకాడతారు. దీంతో పనిభారం పెరుగుతుంది. అసలే మనకు ఇంటి బాధ్యతలు అదనం. ఇంట్లోలా అన్నీ చేసుకుంటూ వెళితే పెరిగితే ఒత్తిడే! గడువులోగా పని పూర్తవదు. ఎవరైనా సహకరించట్లేదు. సమస్య ఏదైనా పైవాళ్ల దృష్టికి తీసుకెళ్లండి. అసలు పరిస్థితి తెలిసినప్పుడు తగిన నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతుంది.

"తక్కువ అంచనా వేస్తారనో, ఇది కూడా తెలియదా అంటారనో మనలో చాలామంది సందేహాలు అడగడానికి భయపడతారు. తీరా పనిలో పొరపాట్లు దొర్లితే అదింకా ప్రమాదం కదా! కాబట్టి అడిగేయండి. అలాగే నేను చేసిందే ఫైనల్ అన్న తీరూ పనికిరాదు. 'బాలేదు, ఇక్కడ మార్పులు చేస్తే మంచిది' అన్న సలహాలొస్తే తీసుకోండి. మార్పులు చేర్పులకు సిద్ధంగా ఉంటేనే తుది ఫలితం కూడా బాగుంటుంది. అవసరమైన చోట మాట్లాడుతూ.. సాయం కోరుతూ వెళ్లండి. బృందంలో ప్రధాన వ్యక్తుల జాబితాలో మీ పేరు ఉండటం ఖాయం.

సంపాదన ప్రకారం ప్లానింగ్

జీతం ఎంత వచ్చినా సరిపోవడం లేదా? ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయా? అయితే సంపాదన ప్రకారం ఖర్చులను ప్లాన్ చేసుకుంటూ ఉండాలి. ముఖ్యంగా మహిళలు... అందునా సింగిల్ మదర్స్ ఈ విషయాన్ని కచ్చితంగా పాటించాలి. ఫైనాన్షియల్‌గా స్ట్రాంగ్‌గా ఉండాలంటే ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. బడ్జెట్ విషయంలో ఎప్పుడైతే నిర్ణయాలు కరెక్ట్‌గా తీసుకుంటారో అప్పుడే ఎటువంటి ప్రాబ్లమ్స్ లేకుండా ఉండగలుగుతారు. ఎక్కువ శాతం మందికి సరైన ప్లానింగ్ లేకపోవడం వల్ల నెలాఖరికి శాలరీ మొత్తం ఖర్చు అయిపోతోంది. దాంతో తిరిగి అప్పు చేయాల్సి వస్తుంటుంది. మరి ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మీ ఫైనాన్షియల్ స్టేటస్ బాగుంటుందని తెలుసుకుందాం...



బడ్జెటింగ్ అనేది ప్రతి ఒక్కరూ పాటించాలని నిపుణులు చెబుతారు. ఎప్పుడైతే మనం చేసేటువంటి ఖర్చులపై అవగాహన ఉంటుందో అప్పుడే మన ఖర్చులు తగ్గే అవకాశాలు ఉంటాయి. పైగా బడ్జెట్ కూడా మేనేజ్ చేసుకోగలుగుతారు. కొంత మంది ఖర్చులు పెట్టడానికి ఎంతగానో ఆలోచిస్తారు. ఇలా పిసినారిగా ఆలోచించడం వలన లైఫ్‌లో ఎన్నో మిస్ అవ్వాల్సి ఉంటుంది. అలాగే కొందరు అతిగా ఖర్చు పెడతారు. ఇది కరెక్ట్ కాదు. బడ్జెట్‌కు మించి అతిగా ఖర్చు పెట్టడంతో తర్వాత మీరే బాధపడాల్సి ఉంటుంది. కాబట్టి ఖర్చు చేసే ముందు ఆలోచించి సరైన డెసిషన్ తీసుకొని అప్పుడే ఖర్చు చేయండి.

లైఫ్ స్టైల్

ఎప్పుడూ ఫ్యాన్సీ, పోష్‌గా లైఫ్ స్టైల్‌ని మెయింటెన్ చేయాలను కుంటే మీకు డబ్బులు ఖర్చవుతూనే ఉంటాయి. పైగా దానికి ఎలాంటి అదుపు ఉండదు. ముఖ్యంగా చాలా మంది బ్రాండెడ్ ఐటమ్స్ కోసం చాలా ఖర్చు పెడుతారు. వాటివల్ల కేవలం స్టేటస్ పెరుగుతుంది. కానీ ఫైనాన్షియల్ సమస్యలు ఎన్నో తలెత్తుతాయని గుర్తుంచుకోండి. ఎప్పుడైనా లైఫ్ స్టైల్ కోసం ఖర్చు పెట్టడం మొదలు పెడితే దానికి ఎటువంటి ముగింపు ఉండదని ఫైనాన్షియల్ అడ్వైజర్స్ చెబుతున్నారు.

సేవింగ్స్

ఈ ఆధునిక యుగంలో రకరకాల కారణాలతో ఖర్చులు పెరిగిపోతున్నాయి. దాంతో సేవింగ్స్ అనే కాన్సెప్ట్‌నే చాలామంది మర్చిపోతున్నారు. కానీ సేవింగ్స్ చేయకపోతే భవిష్యత్తులో ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. సడన్‌గా ఏదైనా సమస్య వస్తే దాన్ని పరిష్కరించుకోడానికి సేవింగ్స్ అనేవి అవసరమని గుర్తుంచుకోండి. మీ రిటైర్మెంట్ అయ్యే సరికి కొంత సేవింగ్స్ ఉండడం ఎంతో అవసరం. కాబట్టి మీ సంపాదనలో కొంత భాగాన్ని సేవింగ్స్‌కు చేర్చండి.



ఇన్వెస్ట్‌మెంట్

ఇన్వెస్ట్‌మెంట్‌కు ఎలాంటి రూల్స్ ఉండవు. ఎవరైనా, ఎప్పుడైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. మీరు కేవలం కొద్ది అమౌంట్‌తో అయినా మొదలు పెట్టి చాలా తెలివిగా ఇన్వెస్ట్ చేయండి. ఇన్వెస్ట్‌మెంట్ నుండి పొందిన లాభాలను గమనిస్తూ ఉండండి. దాంతో రోజు రోజుకు వాటిపై పెరుగుతూ వస్తుంది. దీనివల్ల మీకు ఎలాంటి నష్టం ఉండదు. రిస్క్ తీసుకుని అయినా ఇన్వెస్ట్ చేయొచ్చొని అనుకుంటే స్టాక్ మార్కెట్ వంటివి కూడా మంచి ఎంపికే. అయితే పూర్తి అవగాహనతో ఇన్వెస్ట్‌మెంట్ గురించి అన్ని విషయాలను తెలుసుకొని మాత్రమే ఇన్వెస్ట్‌మెంట్ చేయండి.



ఎమర్జెన్సీ ఫండ్

ఎమర్జెన్సీ ఫండ్ అనేది ఎంతో ముఖ్యమైనదిగా చెప్పుకోవచ్చు. సుమారు ఆరు నెలలు పాటుగా ఖర్చులు తగ్గించుకుని ఆ అమౌంట్‌ను సేవ్ చేసుకుని దాన్ని ఎమర్జెన్సీ ఫండ్ ఎకౌంట్‌కు చేర్చుకోవాలి. దీనివల్ల ఎప్పుడైనా ఏదైనా అవసరం అయినప్పుడు ఆ అమౌంట్‌ను ఉపయోగించవచ్చు. ఈ మధ్యకాలంలో చాలా మంది దీన్ని పాటించడానికి ఇష్టపడుతున్నారు. ఎందుకంటే సేవింగ్స్‌లేని సమయంలో ఈ ఎమర్జెన్సీ ఫండ్ అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది అనే చెప్పవచ్చు.

క్రెడిట్ కార్డ్స్

చాలా శాతం మంది క్రెడిట్ కార్డులను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే క్రెడిట్ కార్డ్స్ ఉపయోగించడంతో పాటుగా బిల్ కట్టడం ఎంతో అవసరం. అయితే సమయం లేకపోవడం, ఇతర కారణాల వలన క్రెడిట్ కార్డ్ బిల్స్ సరైన సమయంలో క్లియర్ చేయకపోవడం వల్ల అవి ఎక్కువైపోతూ ఉంటాయి. కాబట్టి వీలైనంత త్వరగా తక్కువ అమౌంట్ ఉన్నప్పుడే క్లియర్ చేసేయాలి. ఎందుకంటే చివరికి ఎక్కువ అమౌంట్ అయితే క్రెడిట్ కార్డు బిల్ పేమెంట్ చేయడానికి ఇబ్బంది అవుతుంది. కనుక క్రమంగా క్రెడిట్ కార్డు బిల్స్ క్లియర్ చేసుకుంటూ ఉండడం ఎంతో మంచిదని గుర్తుంచుకోండి. ఒకవేళ మీరు క్రెడిట్ స్కోర్‌ని బాగా మెయింటైన్ చేయాలని అనుకుంటే మల్టిపుల్ క్రెడిట్ కార్డ్స్ మీకు ఉపయోగపడతాయి. ఇలా ఉపయోగించడం వల్ల మంచి అడ్వాంటేజ్ కూడా ఉంది. మీరు కేవలం ఒక క్రెడిట్ కార్డు మాత్రమే ఉపయోగిస్తూ ఉంటే క్రెడిట్ స్కోర్ దెబ్బతినే అవకాశాలు ఉంటాయి. కాబట్టి మల్టిపుల్ క్రెడిట్ కార్డ్స్ ఉపయోగించి మీ క్రెడిట్ స్కోర్ పెంచుకోండి.

ఇన్సూరెన్స్

ప్రతి ఒక్కరి జీవితంలో ఇన్సూరెన్స్ అనేది చాలా అవసరం. ఎప్పుడూ కూడా హెల్త్ ఇన్సూరెన్స్‌కు కొంత అమౌంట్ ఖర్చు పెట్టండి. ఇలా చేయడం వలన ఎమర్జెన్సీ సమయంలో ఎక్కువ అమౌంట్ ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉండదు.

బడ్జెటింగ్

మీరు ఖర్చు చేసే అమౌంట్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేసుకోండి. అలా చేయడం వల్ల అనవసరమైన ఖర్చులు ఏమైనా చేస్తున్నారా? లేదా క్రమంగా దేనిపై ఎక్కువ ఖర్చు పెడుతున్నారనేది తెలుస్తుంది. దాన్నిబట్టి క్రమంగా మీ అలవాట్లను మార్చుకుంటూ ఖర్చులు తగ్గించుకుంటూ ఉండాలి.

ఇత్తడి మెరిసిపోవాలంటే...

ఇత్తడి వస్తువులు బంగారంలా మెరుస్తూ.. ఇంటికి స్పెషల్‌లుక్ తీసుకొస్తాయి. అయితే ఇవి చూడటానికి అందంగా ఉన్నా.. వీటిని మెయింటేన్ చేయడమే కష్టం. గాలికి త్వరగా నల్లగా మాసిపోయినట్టుగా కనిపిస్తాయి. కొందరు వీటిని శుభ్రం చేయలేక.. వాడటం మానేస్తుంటారు. అయితే సులభమైన చిట్కాలతో ఇత్తడి వస్తువులను తళతళా మెరిపించవచ్చు. ఆ టిప్స్ ఏమిటో చూద్దాం.



వేడి నీళ్లు, వెనిగర్: కొన్ని నీళ్లు మరిగించి దానిలో రెండు టేబుల్ స్పూన్ల వెనిగర్ కలపండి. దీన్ని రెండు నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత.. దానిలో కాటన్ క్లాత్ ముంచి పాత్రలను రుద్దండి. ఆ తర్వాత మైల్డ్ డిష్ సోప్‌తో ఇత్తడి వస్తువులను తోమండి. దీన్ని నీళ్లతో శుభ్రం చేసి పొడి వస్త్రంతో తుడిచి ఆరబెట్టండి. ఇలా చేస్తే ఇత్తడి పాత్ర మిలమిల మెరుస్తుంది.

చింతపండుతో: ముందుగా ఇత్తడి పాత్రను నీటితో తడిపి చింతపండు గుజ్జుతో తోమండి. ఆ తర్వాత మైల్డ్ డిష్ సోప్‌తో మరోసారి తోమండి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసి పొడి వస్త్రంతో తుడిచి ఆరబెట్టండి. ఇలా శుభ్రం చేస్తే ఇత్తడి వస్తువులు బంగారంలా మెరుస్తాయి.

నిమ్మరసం, పిండితో: ఇత్తడి పాత్రలపై కొద్దిగా వరిపిండి వేసి, నిమ్మరసం చిలకరించండి. ఆ తర్వాత బాగా స్క్రబ్ చేయండి. దీన్ని నీళ్లతో శుభ్రం చేసి మెత్తటి వస్త్రంతో శుభ్రంగా తుడిచి ఆరబెట్టండి.

సున్నం, ఉప్పు: ఇత్తడి పాత్ర మీద కొద్దిగా సున్నం, ఉప్పు వేసి దాని మీద వెనిగర్ పోయాలి. వంట గది స్క్రబ్బర్ తీసుకుని సున్నితంగా స్క్రబ్ చేయాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకుని ఆరబెట్టేస్తే సరిపోతుంది.

నిమ్మరసం, ఉప్పు: నలుపెక్కిన ఇత్తడి పాత్రలను నిమ్మచెక్కకు కళ్లుప్పు అద్ది రుద్దండి. తర్వాత నీళ్లతో శుభ్రం చేయాలి. ఇలా శుభ్రం చేస్తే తళతళ మెరుస్తాయి.

ఇవేం నీచమైన ప్రశ్నలు..

(మొదటిపేజీ తరువాయి)

అదానీ గ్రూప్‌పై టీఎంసీ మహువా లంచం తీసుకుని ప్రశ్నించారని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే చేసిన ఫిర్యాదును పరిశీలించేందుకు పార్లమెంట్ అనెక్స్ భవనంలో నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో నాటకీయ దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో అసాధారణ పరిణామాలు చోటు చేసుకున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

15 మంది సభ్యుల కమిటీలో గురువారం సమావేశానికి 11 మంది హాజరయ్యారు. బీఎస్పీ ఎంపీ దానిష్ అలీ, సీపీఐ(ఎం) ఎంపీ పీఆర్ నటరాజన్ సహా ఐదుగురు ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. ఆ తరువాత కూడా సమావేశం కొనసాగింది. దర్శన్‌తో ఉన్న సంబంధాలపై కమిటీ మహువాను ప్రధానంగా అడిగినట్టు సమాచారం. దర్శన్, ఆయన మాజీ స్నేహితుడు న్యాయవాది దేహద్రాయ్‌తో తనకున్న సంబంధాన్ని మహువా వివరించారు. అఫిడవిట్‌లోని కొన్ని విషయాలను చైర్మెన్ అడగడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రతిపక్ష సభ్యులు మహువాకు మద్దతు పలికారు.

మోయిత్రాకు వ్యక్తిగత, అనైతిక ప్రశ్నలను కమిటీ వేసిందని, దాంతో పెద్ద దుమారం చెలరేగిందని బీఎస్పీ ఎంపీ దానిష్ అలీ పేర్కొన్నారు. చైర్మెన్ అడిగిన ప్రశ్నలు అమర్యాదగా ఉన్నాయని అన్నారు. విచారణ సమయంలో కమిటీ వ్యవహరించిన తీరు సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఎవరు ఎవరితో మాట్లాడుతారు? ఏం మాట్లాడతారు? మీరు రాత్రి ఎవరితో మాట్లాడతారు? మీరు ఎలా మాట్లాడతారు? వంటి అనైతిక ప్రశ్నలు ఒక మహిళను అడిగారని, ఇలాంటి ప్రశ్నలు ఎవరైనా అడుగుతారా ? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రశ్నలు ఆమోదయోగ్యం కాదని దానిష్ అలీ అన్నారు. ఒకవైపు విచారణ జరుగుతుంటే ఆ వివరాలన్నీ బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. చైర్మెన్ ఎవరికోసమో వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోందని కాంగ్రెస్ ఎంపీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మహిళను వ్యక్తిగత విషయాలపై అడిగే హక్కు కమిటీకి లేదని జేడీయూ ఎంపీ గిరిధారి యాదవ్ వ్యాఖ్యానించారు. బీజేపీ ముందే తయారు చేసుకున్న స్క్రిప్ట్ ప్రకారం చైర్మెన్ ప్రశ్నలు అడిగారని విమర్శించారు.

ఇదే సమయంలో మహువా మోయిత్రా కూడా ఈ సమావేశంపై నిప్పులు చెరిగారు. అసలు ఇదేం మీటింగ్? కమిటీ సభ్యులు నీచమైన ప్రశ్నలు అడుగుతున్నారు. వ్యక్తిగత విషయాలపై కూడా ప్రశ్నలు వేస్తున్నారు. విచారణ సమయంలో నా కళ్లల్లో నీళ్లు వచ్చాయని అన్నారు. నా కండ్లలో నీళ్లు మీకు కనిపిస్తున్నాయా" అంటూ మీడియాతో మాట్లాడుతూ మోయిత్రా విరుచుకుపడ్డారు. అంతకుముందు కూడా.. వ్యక్తిగత ప్రశ్నలు అడిగినప్పుడు మోయిత్రా వాటికి జవాబు చెప్పేందుకు నిరాకరించినట్టు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తన వ్యక్తిగత విషయాల్ని మీటింగ్‌లో చర్చించాల్సిన అవసరం లేదని ఆమె పదేపదే పునరుద్ఘాటించారని తెలిసింది. అయినా.. తన స్నేహితుడి వద్ద నుంచి బహుమతి లభిస్తే, ఈ విషయాన్ని ఎథిక్స్ కమిటీ ముందుకు ఎలా తీసుకొస్తారని మోయిత్రా ప్రశ్నించారు.

అయితే.. క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్న సమయంలో మహువా మోయిత్రా ఏమాత్రం సహకరించలేదని ఎథిక్స్ కమిటీ చైర్మెన్, బీజేపీ ఎంపీ వినోద్ కుమార్ సోంకార్ తెలిపారు. తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఆమె తమ మీద కోపం ప్రదర్శించిందన్నారు. అన్‌పార్లమెంటరీ భాషను కూడా ఉపయోగించిందన్నారు. తాము సంధించిన ప్రశ్నలను దాటవేసేందుకు.. మోయిత్రాతో పాటు ప్రతిపక్ష ఎంపీలు తమపై నిందలు మోపుతూ సమావేశం నుంచి వాకౌట్ చేశారని సోంకార్ చెప్పుకొచ్చారు. కమిటీ కార్యకలాపాలు గోప్యంగా ఉన్నాయని, మహువా చర్యలు ఖండనీయమని బీజేపీ ఎంపీ అనంతరం అపరాజిత సారంగి అన్నారు. చైర్మెన్‌పై మహువా అన్‌పార్లమెంటరీ భాషను ఉపయోగించారని ఆరోపించారు. అటు.. ఎథిక్స్ కమిటీ చైర్మెన్ వినోద్ కుమార్ సోంకార్ ఓబీసీ కులానికి చెందినవారని, అందుకే వాళ్లు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సంచలన వ్యాఖ్యలు చేశారు. డబ్బుల కోసం మోయిత్రా తన మనస్సాక్షిని అమ్ముకున్నారని ఆరోపించారు. అన్ని ఆధారాలు కమిటీ ముందు ఉన్నాయని, మహువాను ఏ శక్తీ కాపాడలేదని దూబే అన్నారు.

బిల్లులపై నిర్ణయం తీసుకునేలా ఆదేశించండి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై సకాలంలో నిర్ణయం తీసుకునేలా గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను ఆదేశించాలని కోరుతూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు గురువారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్‌ను ఆదేశించాలని కేరళ ప్రభుత్వం తరపున 15వ శాసనసభ ప్రతినిధిగా పేరంప్ర ఎమ్మెల్యే టిపి రామకృష్ణన్, స్టాండింగ్ కౌన్సిల్ సీకే శశి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లో పేర్కొన్నారు. గవర్నర్‌తో పాటు గవర్నర్ అదనపు ప్రధాన కార్యదర్శి, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పార్టీలుగా చేర్చారు. "అసెంబ్లీ ఆమోదించి గవర్నర్ పరిశీలనకు పంపిన మొత్తం ఎనిమిది బిల్లులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో మూడు బిల్లులు రెండేళ్లకు పైగా ఆయన కార్యాలయంలోనే ఉన్నాయి. మరో మూడు ఏడాదికిపైగా పెండింగ్‌లో ఉన్నాయి. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను ప్రభుత్వ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ ఛాన్సలర్‌గా తొలగించడం పెండింగ్ బిల్లుల్లో ఒకటి" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. "గవర్నర్ బిల్లులను పరిష్కరించకపోవడం ఏకపక్షం, చట్టవిరుద్ధం, రాజ్యాంగ బాధ్యతల ఉల్లంఘనతో సమానం. గవర్నర్‌కు సమర్పించిన ప్రతి బిల్లును నిర్దిష్ట సమయంలో పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్య ప్రక్రియను పరిగణనలోకి తీసుకుని ప్రజల సంక్షేమం కోసం, ప్రజా ప్రయోజనాల కోసం ఇతర చట్టాలను అనుసరించి రూపొందించిన బిల్లులను సకాలంలో పరిష్కరించేలా గవర్నర్‌ను ఆదేశించాలి" అని పిటిషన్‌లో కోరారు. గవర్నర్ తన రాజ్యాంగ అధికారాలు, విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

ముఖ్యమైన బిల్లులపై నిర్ణయాలు తీసుకోవడంలో గవర్నర్ అన్యాయంగా జాప్యం చేశారని, కేరళకు తీవ్ర అన్యాయం జరుగుతోందని స్టాండింగ్ కౌన్సిల్ సీకే శశి సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు. .ప్రజల సంక్షేమం కోసం చట్టసభలు ఆమోదించిన చట్టాల ప్రయోజనాలు ప్రజలకు అందకుండా పోతున్నాయన్నారు. గవర్నర్ చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్ర ప్రజలందరి హక్కులపై ప్రతికూల ప్రభావం పడుతోంది. గవర్నర్ పెండింగ్‌లో ఉంచిన ప్రతి బిల్లు కేరళ ప్రజలకు చాలా ముఖ్యమైనదన్నారు."రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం వీలైనంత త్వరగా బిల్లులపై గవర్నర్ నిర్ణయం తీసుకోవాలి. 'సాధ్యమైనంత త్వరగా' అంటే ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొన్ని వారాల్లో నిర్ణయం తీసుకోవాలి. అయితే, చాలా కాలం పాటు పరిశీలనకు పంపిన బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా కేరళ గవర్నర్ ఈ నిబంధనను ఉల్లంఘించారు. రాజ్యాంగంలోని నిబంధనలను ఉల్లంఘించిన గవర్నర్ తన రాజ్యాంగ విధులను నిర్వర్తిస్తున్నట్లు చెప్పలేము. నిర్ణయం తీసుకోకుండా బిల్లులు నిలుపుదల చేసే అధికారం గవర్నర్ కార్యాలయానికి లేదు. రాజ్యాంగానికి అతీతంగా చర్యలు తీసుకునే గవర్నర్‌కు ఆర్టికల్ 361 ప్రకారం రక్షణ వర్తించదు. గవర్నర్ వైఖరి రాజ్యాంగ పునాదులను బద్దలు కొట్టడంతోపాటు దాని ప్రాథమిక సూత్రాలను తారుమారు చేస్తోంది. గవర్నర్ జోక్యం న్యాయ పాలన, ప్రజాస్వామ్య పాలనను ఓడిస్తుంది. బిల్లులను లక్ష్యంగా చేసుకుని సంక్షేమ చర్యల ప్రయోజనాలను కూడా గవర్నర్ ప్రజలకు నిరాకరించారని విమర్శించారు. ఈ సందర్భంలో, రాష్ట్ర శాసనసభ ఆమోదించిన అన్ని బిల్లులపై ఆలస్యం చేయకుండా సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌ను ఆదేశించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బాధ్యతలను నెరవేర్చడంలో గవర్నర్ విఫలమయ్యారని ప్రకటించాలి" అని కోరారు.

దాడులకు బెదరం..పోరాటం ఆపం..

- ఎమ్మెల్యే శంకర్‌నాయక్ భూకబ్జాకోరు
- ఆయనకు ఓట్లు కాదు.. కోట్లు ముఖ్యం..: సీపీఐ(ఎం) నేతలు జి. నాగయ్య, ఎస్. వీరయ్య



నవతెలంగాణ - మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కురవి రహదారిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెలను గురువారం తెల్లవారుజామున పోలీసులు 17వ సారి మళ్లీ నేలమట్టం చేశారని, ఎన్నిసార్లు కూల్చినా మళ్లీ పైకి లేస్తామే కాని దాడులకు బయపడి పోరాటాన్ని ఆపమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య స్పష్టంచేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ భూ కబ్జాకోరు అని, ఆయన అండతోనే పోలీసులు, రెవెన్యూ అధికారులు పేదలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పేదల గుడిసెలను కూల్చిన విషయం తెలుసుకున్న ఆయన.. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ బృందంతో కలిసి ఘటనాస్థలాన్ని సందర్శించారు. గుడిసెవాసులను పరామర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం మానుకోట పట్టణంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరయ్య మాట్లాడారు.

కురవి రహదారిలో ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలు సుమారు రెండువేల మంది గుడిసెలు వేసుకుని ఏడాదిగా నివసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్.. గుడిసెలు వేసుకున్న గిరిజన దళిత పేదలపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ అధికార యంత్రాంగంతో దాడులు, దౌర్జన్యం చేయిస్తూ ఖాళీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే.. గుడిసె వాసులు నాన్ లోకల్ అంటున్నారని, శంకర్ నాయక్ నాన్ లోకల్ కాదా అని ప్రశ్నించారు. గుడిసె వాసుల తరపున తమ పోరాటం ఆగదని, కేసులు, దాడులకు భయపడేది లేదని హెచ్చరించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలోనే పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించి.. ఇలా దౌర్జన్యం చేయడమేంటని ప్రశ్నించారు. 19 జిల్లాల్లో 69 కేంద్రాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసుకున్నారని, కానీ ఎక్కడా లేనివిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.. పేదల గుడిసెలు ఖాళీ చేయించేందుకు అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు.

మహబూబాబాద్‌లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయడం మూలంగానే అంబేద్కర్ భవనానికి, దోబీ గాట్లకు జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేయగలిగారని తెలిపారు. లేదంటే ఆ స్థలాలు ఎప్పుడో కబ్జా అయి ఉండేవన్నారు. అక్కడ 200 ఎకరాల భూమి ఉన్నదని, అంబేద్కర్ భవనం, దోబీ గాట్లకు 20 ఎకరాలు కేటాయించినా ఇంకా 180 ఎకరాలు పేదలకు పంచవచ్చని తెలిపారు. గుడిసెవాసులకు ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు. జి.నాగయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ నాయక్.. ఎన్నికల వేళ ప్రచారం చేయకుండా వందలాది ఎకరాల భూములను కబ్జా చేయడం కోసం అధికారాన్ని వినియోగిస్తున్నారని విమర్శించారు. ఆయనకు ఓట్లు కన్నా.. భూములు, కోట్లు ముఖ్యమని విమర్శించారు. ఎమ్మెల్యే బినామీల పేరుతో వందలాది ఎకరాల భూములు సేకరించారని తెలిపారు. గుడిసె వాసులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాము ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు విన్నవించినా.. భూములు ఇచ్చేది లేదంటూ దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే శంకర్ నాయక్, వరంగల్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వైఖరి మార్చుకొని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, లేదంటే బీఆర్ఎస్‌ను గద్దె దించుతామని హెచ్చరించారు. సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, అల్వాల వీరన్న, ఆంగోతి వెంకన్న, బానోతు సీతారాం నాయక్, సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం పాల్గొన్నారు.

ప్రధాని మోడీకి ప్రయివేటీకరణ పిచ్చి

(మొదటిపేజీ తరువాయి)

పెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశానని తెలిపారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ, ఆదిలాబాద్ జిల్లా నిర్మల్, కరీంనగర్ జిల్లా ధర్మపురి నియోజకవర్గాల్లో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు.నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గెలువడమే కాదు, వీళ్ల గెలుపుతోనే రాష్ట్రంలో పార్టీ గెలుస్తుందని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ వంటి పార్టీలు ఎన్నికల్లో నిలబడ్డా, ఏ పార్టీ చరిత్ర ఏంటో, ఏ పార్టీ ప్రజలకు ప్రయోజనం కలిగించిందో ఆలోచన చేయాలన్నారు. ఓటు అనేది మన కిస్మత్‌ను నిర్ణయించేదని, వజ్రాయుధమే ఓటు అన్నారు. దాన్ని దుర్వినియోగం చేసుకుంటే తలరాతనే మారుస్తుందని, అందుకే ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటెయ్యాలని సూచించారు.

ఒక్క ఛాన్స్ ఇస్తే.. పంటికి అంటకుండా మింగుదామనా..?

దేశాన్ని, రాష్ట్రాన్ని 50 ఏండ్ల పాటు ఏకదాటిగా పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు మళ్లీ ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడుగుతున్నదని, ఒక్క చాన్స్ ఇస్తే పంటికి అంటకుండా మింగుతరా అని కాంగ్రెస్ నాయకులను సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కన్నా ముందు చాలా మంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ఉండేవారని, అప్పుడు ఏం జరిగిందో.. బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో చర్చించి ఓట్లేయాలని ప్రజలను కోరారు. మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ రాజ్యం రావాలా.. 24 గంటలు కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా అని ప్రజలను ప్రశ్నించారు.

తెలంగాణ సెక్యులర్ రాష్ట్రంగానే ఉంటుంది

తాను బతికున్నంత కాలం తెలంగాణ సెక్యులర్ రాష్ట్రంగానే ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 4లక్షల పోడు పట్టాలు జారీ చేశామని, పాత కేసులను రద్దు చేశామని, 4వేల గూడేలు, తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దామని.. ఇక్కడ వారే పాలకులుగా మారారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ 10ఏండ్ల పాలనలో ఎలాంటి కరువు, కర్ఫ్యూ, మతకల్లోలాల వంటివి లేవని తెలిపారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేయడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నాండ్లు దళితులు అణిచివేయబడ్డారని, వీరి అభివృద్ధి నెహ్రూ నుంచి మొదలు పెడితే ఇలాంటి పరిస్థితి ఉండేదా అని వ్యాఖ్యానించారు. దేశంలో తొలి సారి దళితబంధు తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. మేనిఫెస్టోలో పొందుపర్చిన అన్ని అంశాలను అమలు చేస్తామని రాష్ట్రంలో 93లక్షల రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, పింఛన్లను క్రమంగా రూ.5వేలకు పెంచడం, రైతుబంధును రూ.16వేల వరకు అందజేయడం, సౌభాగ్యలక్ష్మీ పేరిట రూ.3వేలు అందజేస్తామని భరోసా ఇచ్చారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే.. మళ్లీ పైరవీకారులు పుట్టుకొస్తారని అన్నారు. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టు అవుతుందన్నారు. ఎన్నికల కమిషన్ పర్మిషన్ ఇస్తే వారం, పది రోజుల్లో రైతుల రుణమాఫీ పూర్తిగా చేస్తామని తెలిపారు. ఆయా సభల్లో.. మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాజీరెడ్డి గోవర్ధన్, ఆశన్న గారి జీవన్‌రెడ్డి, బీగాల గణేష్ గుప్తా, బీఆర్ఎస్ ఖానాపూర్, బోథ్ అభ్యర్థులు జాన్సన్‌నాయక్, అనిల్‌జాదవ్, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మెన్ దాదన్నగారి విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీలు బిజీ గౌడ్, నిర్మల్ జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎంపీ గోడం నగేష్, బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఈడీ విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు

- చట్టవిరుద్ధం, రాజకీయ ప్రేరేపితం అయిన సమన్లు వెనక్కి తీసుకోవాలని లేఖ

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు గురువారం ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజరయ్యారు. అలాగే 'చట్ట విరుద్ధంగా, రాజకీయ ప్రేరేపితంగాను' తనకు జారీ చేసిన సమన్లను వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఈడీ అధికారులకు కేజ్రీవాల్ లేఖ రాశారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రచారానికి వెళ్తున్న తనను ప్రచారానికి దూరం చేసే లక్ష్యంతోనే సమన్లు జారీ చేశారని విమర్శించారు. బిజెపి ఆదేశాల మేరకే ఈ నోటీసులు ఇచ్చారని కూడా కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ వివారాలను ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. అలాగే విచారణకు తనను ఏ హోదాలో పిలిచారో తెలిపాలని కూడా కేజ్రీవాల్ లేఖలో ప్రశ్నించారు. 'సాక్షిగా లేదా.. అనుమానితుడిగా నన్ను విచారణకు పిలిచారో సమన్లలో స్పష్టం చేయలేదు' అని లేఖలో కేజ్రీవాల్ పేర్కొన్నారు. తనను ప్రశ్నించడానికి తగిన కారణాలనూ కూడా ఈడీ స్పష్టం చేయలేదని చెప్పారు. అలాగే ఒక వ్యక్తిగా లేదా ఢిల్లీ ముఖ్యమంత్రిగా, ఆప్ జాతీయ కన్వీనర్‌గా ఏ హోదాలో పిలిచారో కూడా స్పష్టం చేయలేదని విమర్శించారు.



కారెక్కనున్న కాసాని



నవతెలంగాణ బ్యూరో, హైదరాబాద్ :

తెలంగాణ తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కారెక్కనున్నారు. ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయక పోవడాన్ని నిరసిస్తూ రాజీనామా చేసిన ఆయన గులాబి కండువా కప్పుకునేందుకు ముహుర్తం ఖరారైంది. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. భద్రతా కారణాల దష్ట్యా పరిమిత సంఖ్యలో తన అనుచర నాయకులతో కలిసి గులాబీ తీర్థం పుచ్చుకోనున్నారు.

పంచ్ తంత్రం!



ఆధారమన్నది అవసరంబేలేదు
ఆరోపనే చేతి అస్త్రమౌను
ఏలెక్క పత్రంబు ఏదౌసరం లేదు
నోటికొచ్చిన తీట మాటలొదులు
బట్టగాలిచిమీద బడవేయుటే చాలు
నాటు మాటలు నేర్చి నీటుగాళ్ళు
ఉరుములురుముతారు ఊగిపోతుంటారు
కుస్తి ఒకటి తక్వ కూని తక్వ

పట్ట పగ్గాలులేకుండా ఫాల్తు మాట
లాడి నోడెపుదు పలుచబడునొ కనము
ప్రజల స్వామ్యమ్ము అనియెడు పచ్చిపులుసు
పాలు, పులుసుదగుల అట్టె పగిలినట్టు


– ఏనుగు నరసింహారెడ్డి

ఓటు కోసం వచ్చేవారిని ఏం చేస్తావ్.. అని అడగండి.. ఇంతకు ముందు ఏం చేశావ్.. అని అడగండి. పదవులకు అతీతంగా సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వస్తారు. అవినీతికి తలవంచకుండా ఆశించిన వెలుగులు తెస్తారు.




– దాశరథి కృష్ణమాచార్యులు

1970 నుంచి సిద్దిపేటలో ముగ్గురే ఎమ్మెల్యేలు









తెలంగాణ పురిటి గడ్డగా గుర్తింపు పొందిన నియోజకవర్గం సిద్దిపేట. తొలి, మలిదశ ఉద్యమాల నేపథ్యంలో ఐదుసార్లు ఉప ఎన్నికలు జరిగింది ఇక్కడే. తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక మెజార్టీ సాధించి చరిత్ర కెక్కారు. ఇరవైసార్లు ఎన్నికలు జరిగితే అందులో పదహారు సార్లు ముచ్చటగా ముగ్గురంటే ముగ్గురే ఎమ్మెల్యేల య్యారు. ఆ ముగ్గురిలో ఇద్దరు డబుల్ హాట్రిక్ కొట్టగా, మరొకరు నాలుగు పర్యాయాలు గెలిచారు. ఉద్యమకారులైన వీళ్లు ఆయా ప్రభుత్వాల్లో మంత్రులుగానూ పని చేశారు. ఘనమైన చరిత్ర కలిగిన సిద్దిపేట నియోకవర్గంలో 21వ సారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ట్రబుల్ షూటర్‌గా పేరొందిన బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావుని ఢీకొని నెగ్గేదెవరు..! ఆయన మెజార్టీని ఆపేదెవరు..!! అనేది చర్చనీయాంశంగా మారింది.

సుదీర్ఘ కాలం మంత్రులుగా పనిచేసినోళ్లు
తొలి, మలి దశ ఉద్యమ కాలంలో
ఐదు ఉపఎన్నికల్లో గెలుపు వీరిదే..
మెజార్టీ రికార్డు హరీశ్‌రావు సొంతం

కేసీఆర్, హరీశ్‌రావు హాట్రిక్
వీరికి ముందు మదన్‌మోహన్ 4 సార్లు విజయం
ఈ ముగ్గురూ ఉద్యమకారులే..

నవతెలంగాణ–మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సిద్ధిపేట నియోజక వర్గం ఏర్పడిన నుంచి 20 సార్లు ఎన్నికలు జరిగాయి. 1952 తొలి ఎన్నికల్లో పీడీఎఫ్ విజయం సాధించగా, తర్వాత కాంగ్రెస్, మూడో ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. 1967లో కాంగ్రెస్ గెలవగా.. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమం రాజుకుంది. ఆ నేపథ్యంలోనే అప్పటి ఎమ్మెల్యే వీబీ రాజు రాజీనామా చేశారు. దాంతో 1970లో వచ్చిన ఉప ఎన్నికల్లో ప్రజాసమితి పక్షాన అనంతుల మదన్‌మోహన్ గెలిచారు. 1972, 1978, 1983లో తెలుగుదేశం ప్రభంజనంలోనూ ఆయన నాలుగోసారి గెలిచారు. మదన్‌మోహన్ నుంచి రాజకీయాలు నేర్చుకున్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తొలిసారి 1983 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేశారు. గురువుపై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1985లో గురువును ఓడించిన చంద్రశేఖర్‌రావు ఓటమెరగని విజేతగా 2004 వరకు డబుల్ హాట్రిక్ కొట్టారు. కేసీఆర్ అల్లునిగా ఉద్యమాల్లోకి వచ్చిన తన్నీరు హరీశ్‌రావు 2004 ఉప ఎన్నికల బరిలో దిగి తొలిసారి గెలిచారు. ఆ గెలుపు పరంపరను 2018 వరకు కొనసాగించిన హరీశ్‌రావు మామ కేసీఆర్ రికార్డును బద్దలు కొట్టేందుకు 2023 ఎన్నికలకు సిద్ధమయ్యారు.

ఓడి గెలిచిన కేసీఆర్.. ఓటమెరగని హరీశ్‌రావు

1970 నుంచి 2018 వరకు 16 సార్లు ఎన్నికలు జరిగితే ముగ్గురే ఎమ్మెల్యేలుగా గెలిచారు. అందులో మదన్‌మోహన్ ఒకరు కాగా, మిగిలిన ఇద్దరిలో కేసీఆర్, హరీశ్‌రావు ఉన్నారు. కేసీఆర్ తొలిసారి 1983లో టీడీపీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌పై ఓడిపోయారు. ఆ తర్వాత 1985 నుంచి 2018 వరకు సిద్ధిపేట నుంచి ఆరు సార్లు, గజ్వేల్ నుంచి రెండుసార్లు గెలిసి అసెంబ్లీలో అత్యధిక సార్లు ప్రాతినిధ్యం వహించిన నాయకునిగా ఉన్నారు. ఆయన వారసునిగా సిద్దిపేట నుంచి 2004 ఉప ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు ఆరుసార్లు అదే నియోజకవర్గం నుంచి గెలుస్తూ వస్తున్నారు. ఏడోసారి కూడా అసెంబ్లీలో అడుగుపెట్టి తీరుతానంటూ ప్రచారం చేస్తున్నారు.

హరీశ్‌రావు గెలుపును ఆపేదెవరు..?

పార్టీలోనే కాదు ప్రభుత్వంలోనూ ట్రబుల్ షూటర్‌గా పేరుగాంచిన హరీశ్‌రావు వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఆయన గెలుపునకు బ్రేకులు వేసేదెవరో చూడాలి. సిద్దిపేటను అభివృద్ధి పథంలో ముందుంచిన హరీశ్‌రావును ఈ ఎన్నికల్లో ఢీకొని ఓడించేందుకు విపక్షాలు సై అంటున్నాయి. గట్టి పోటీ ఇవ్వడమే కాదు కాంగ్రెస్ గాలి వీస్తున్నందున బీఆర్ఎస్‌ను ఓడిస్తామని ప్రత్యర్థులు సవాల్ విసురుతున్నారు. 2,28,523 మంది ఓటర్లున్న సిద్దిపేటలో పురుష ఓటర్లు 1,12,934 మంది, మహిళా ఓటర్లు 1,15,520 మంది ఉన్నారు. ఈసారి కూడా హరీశ్‌రావు మెజార్టీ గురించే చర్చ నడుస్తోంది. 2018 ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లోనే ఏ ఎమ్మెల్యే సాధించలేనంత మెజార్టీని ఆయన సొంతం చేసుకున్నారు. తెలంగాణ జనసమితి అభ్యర్థి భవానీపై 1,31,295 ఓట్ల మెజార్టీ సాధించారు. పోలైన ఓట్లల్లో 78.54 శాతం ఆయనకే పడ్డాయి. 2014 ఎన్నికల్లోనూ 71.96 శాతం ఓట్లతో ప్రత్యర్థిపై 93,328 ఓట్ల మెజార్టీ సాధించారు. ఈసారి గత మెజార్టీ కొనసాగుద్దా..? లేక తగ్గుద్దా..? అనేది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థిగా పూజల హరికృష్ణను ప్రకటించారు. బీజేపీ అభ్యర్థి ఖరారు కాలేదు. హరీశ్‌రావు సిద్దిపేట నియోజకర్గంలో సుడిగాలిలా ప్రచారాన్ని చుట్టేస్తున్నారు.

ఐదు ఉప ఎన్నికలు ఇక్కడే..

నియోజకవర్గాలు ఏర్పడిన తర్వాత అత్యధిక సార్లు ఉప ఎన్నికలు సిద్దిపేటలోనే జరిగాయి. 1970 ఉప ఎన్నిక జరగ్గా ప్రజాసమితి పక్షాన మదన్‌మోహన్ గెలిచారు. 2001 ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి కేసీఆర్ గెలిచారు. 2004, 2008, 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు గెలిచారు. ఐదు ఉప ఎన్నికలు కూడా ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలనే డిమాండ్ నేపథ్యంలోనే వచ్చాయి. విచిత్రమేమంటే ఇక్కడ గెలిచిన ముగ్గురు కూడా మంత్రులు, ముఖ్యమంత్రిగా పనిచేశారు. నాలుగు సార్లు గెలిచిన మదన్‌మోహన్.. మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, టి.అంజయ్య, భవనం వెంకట్రామ్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కేసీఆర్ కూడా టీడీపీ ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రి, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. రాష్ట్రం కోసం పోరాడి సాధించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా తొమ్మిదిన్నరేండ్లుగా కేసీఆర్ పనిచేస్తున్నారు. హరీశ్‌రావు కూడా వైఎస్సార్ ప్రభుత్వంలో యువజన సర్వీస్‌ల శాఖ మంత్రిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో ఇరిగేషన్, శాసనసభ వ్యవహారాల మంత్రిగా, 2018లో ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రిగా బాధ్యలు చేపట్టారు.

చరిత్ర పుటల్లో మల్లు



కడవరకు పేదల పక్షాన పోరాటం

నా మాటే.. తుపాకీ తూటా అన్న స్వరాజ్యం

నిజాం సర్కారుకు ముచ్చెమటలు పట్టించి, రజాకార్ల పాలిటి సింహస్వప్నమై నిలిచిన వీర వనిత మల్లు స్వరాజ్యం. తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమాలు, అందులోనూ సాయుధ పోరాటాల్లో పాల్గొన్న ప్రముఖ మహిళల్లో మల్లు స్వరాజ్యం అగ్రభాగంలో నిలుస్తారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యంది కీలక పాత్ర. ఎర్ర జెండాను కడదాకా విడువకుండా, భుజానికెత్తుకుని నిత్యం పేద ప్రజల కోసం పోరాడారు. తన జీవితమంతా ఉద్యమమే ఊపిరిగా బతికారు.

నవతెలంగాణ–తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంలో 1931లో జన్మించారు. మల్లు స్వరాజ్యం ఆంధ్ర మహిళా సభ పిలుపు మేరకు కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 13 ఏండ్ల వయసులో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోకి దిగారు. మొదటిసారి కూలీల పనికి వేతనాల కోసం పోరాటానికి నాయకత్వం వహించారు. 1945–48 సంవత్సరాల్లో సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించారు. నాటి నిజాం సర్కారుకు ముచ్చెమటలు పట్టించారు. ఆమె బాణీ కట్టిన "ఉయ్యాలో ఉయ్యాలా" పాట ఇప్పటికీ ఉర్రూతలూగిస్తోంది. తుపాకీ చేతపట్టి ఆనాటి జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడిన మల్లు స్వరాజ్యం ఒక దళానికి కమాండర్‌గా ముందుండి నడిచారు. స్వరాజ్యం 1948లో అజ్ఞాత వాసంలోకి వెళ్లారు.

అణిముత్యాలు..

అసెంబ్లీకి పోతే అడ్డుకున్న సెక్యూరిటీ..

1978లో ఎమ్మెల్యే అయిన మల్లు స్వరాజ్యం అసెంబ్లీకి పోతే గేటు వద్ద సెక్యూరిటీ అడ్డుకున్నారు. ఎందుకంటే ఆమె ఓ ఎమ్మెల్యేలా దర్పం ప్రదర్శించలే.. సాదాసీదా మహిళగా ఉన్నారు.. అందుకే అతను ఆమెను ఎవరో అనుకుని అడ్డుకున్నారు. అది ఆమె జీవన శైలికి ఓ మచ్చుతునక. గెరిల్లా పోరాటమైనా.. ఎమ్మెల్యే అయినా ఆమె జీవితమంతా ప్రజల మధ్యే గడిపారు. మల్లు స్వరాజ్యం ఆత్మకథ "నా మాటే తుపాకీ తూటా" అన్న పేరుతో 2019లో పుస్తకంగా వచ్చింది. ఆమె వృద్ధాప్యంలోనూ పార్టీ సమావేశాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2022 మార్చి 19వ తేదీన హైదరాబాద్‌లో ఆమె తుది శ్వాస విడిచారు. ఆమె మృతితో తెలంగాణ సాయుధ పోరాట చివరి యోధురాలు చరిత్ర పుటల్లోకి వెళ్లిపోయారు.

సాయుధ పోరాటంలో ఆమె వరంగల్, ఆదిలాబాద్ దట్టమైన అరణ్యాలలో చాలా రోజులు గడిపారు. ఈమె పోరాటాల ధాటికి తట్టుకోలేక రజాకార్లు, పెత్తందార్లు 1947–48లో ఈమె ఇంటిని పూర్తిగా దగ్ధం చేశారు. అయినా వెరవకుండా గెరిల్లా పోరాటం సాగించారు.

ప్రజాప్రతినిధిగా స్వరాజ్యం

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) తరపున నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుంచి 1978, 1983లో మల్లు స్వరాజ్యం రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రజాకార్ల వ్యతిరేక ఉద్యమ సమయంలోనే తనతో పాటు పోరాటంలో పాల్గొన్న సహచరుడు మల్లు వెంకట నర్సింహారెడ్డిని (వీఎన్)1954లో స్వరాజ్యం వివాహం చేసుకున్నారు. కామ్రేడ్ వీఎన్ సీపీఐ(ఎం) అగ్రనేతగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్టీ నిర్మాణానికి విశేష కృషి చేశారు.



ఆ నియోజకవర్గాల్లో.. మహిళా, యువకుల ఓట్లే కీలకం

గెలుపు ఓటములను నిర్ణయించేది వీరే.. ఆకర్షించేందుకు రాజకీయ పార్టీల పాట్లు

నవతెలంగాణ– మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో మహిళ, యువకుల ఓట్లే కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల భవిత వీరిపైనే ఆధారపడి ఉంది. దీంతో అన్ని రాజకీయ పార్టీలు మహిళలు, యువకుల ఓట్లపై ప్రధానంగా దృష్టి సారించాయి. వీరిని ఆకర్షించేందుకు నేతలు పడరాని పాటుపడుతున్నారు. ఎత్తులు పై ఎత్తులు వేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 8 నియోజకవర్గాల్లో మహిళా ఓట్లు అధికంగా ఉండగా, అన్ని నియోజకవర్గాల్లోనూ 18 నుంచి 39 ఏండ్ల వయస్సు గల యువకుల ఓట్లు అధికంగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగానూ మహిళలు, యువకులనే లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలు ప్రకటించాయి.

అధికారంలోకి వస్తే అర్హులైన మహిళలకు ప్రతినెలా 3వేలు జీవనభృతి, రూ.400కే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాల సమైక్యలన్నింటికీ సొంత భవనాల నిర్మాణం వంటి హామీలు బీఆర్ఎస్ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మొదటిది మహాలక్ష్మి. ఈ పథకం ద్వారా ప్రతి మహిళకూ ప్రతినెలా రూ.2500 ఇస్తామని, రూ.500 గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఉద్యోగాలు లేక.. వచ్చిన నోటిఫికేషన్ వాయిదా పడి తీవ్ర నిరాశలో ఉన్న నిరుద్యోగులను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ అడుగులు వేస్తుండగా.. అధికార బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు నిత్యం వారితో మాట్లాడుతూ అందుబాటులో ఉండేందుకు 100 ఓట్లకు ఒక ఇన్‌చార్జీని నియమించింది. వారు కొత్త ఓటర్లపై ప్రత్యేక దృష్టిసారించి ఆకర్షించే యత్నాలు చేస్తున్నారు.



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లోని ఎనిమిది నియోజకవర్గాల్లో మహిళా ఓట్లు అధికంగా ఉన్నాయి. అన్ని నియోజకవర్గాల్లోనూ యువకులు ఓట్లు కూడా ఎక్కువగా ఉన్నాయి. నల్లగొండ, నకిరేకల్, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, భువనగిరి నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా హుజూర్‌నగర్‌లో లక్షా 24 వేల 30 ఓట్లు మహిళలవి ఉన్నాయి. అత్యల్పంగా మిర్యాలగూడలో 1,14,434 ఓట్లు ఉన్నాయి. అన్ని నియోజకవర్గాల్లోనూ యువకుల ఓట్లు అధికంగా ఉండగా.. ఇందులో ప్రధానంగా దేవరకొండలో 1,31,108 ఓట్లతో ప్రథమ స్థానంలో ఉంది. రెండో స్థానంలో 1,27,021 ఓట్లతో కోదాడ ఉన్నది. అత్యల్పంగా భువనగిరి నియోజవర్గంలో 1,09,619 యువకుల ఓట్లు ఉన్నాయి.

మంత్రి మల్లారెడ్డి కోడలా..మజాకా !

మంత్రి మల్లారెడ్డి ఏం మాట్లాడినా.. ఏ వేదిక ఎక్కినా అక్కడున్న వారంతా ఈలలు, కేరింతలు కొట్టాల్సిందే.!! ఆయన వచ్చిండంటే చాలు.. ఎంత పెద్ద ప్రోగ్రామైనా ఎంటర్‌టైనింగ్ కార్యక్రమంగా మారాల్సిందే. సభికులతో పాటు వచ్చినవారిని సంతోషంగా ఉంచడమే ఆయన పని. అసెంబ్లీ ఎన్నికలు హాట్‌హాట్‌గా మారుతున్న తరుణంలో మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గమంతా కలియ తిరుగుతున్నారు. ఆయన కుటుంబ సభ్యులు ప్రచారంలో భాగస్వామయ్యారు. అయితే ఈ సమయంలో మల్లారెడ్డి కోడలు తీవ్ర చర్చనీయాంశమవుతుండటం రాజకీయంగా ఆసక్తి నెలకొంది. ఒకవైపు మామకు మద్దతుగా ప్రచారం చేస్తూనే మరోవైపు వ్యక్తిగతంగా చరిష్మా పెంచుకునేపనిలో పడ్డారనే వార్తలు వినిపిస్తున్నాయి. కార్యకర్తలను, ప్రజలను తనవైపునకు తిప్పుకునేందుకు సొంతంగానే ఎక్కడికక్కడ ప్రలోభాల పర్వానికి తెరతీశారన్న అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై బీఆర్ఎస్ పార్టీలోని నేతల్లో ఒకటే గుసగుసలు. నెక్స్ ఎమ్మెల్యే తానేనని.. మేడ్చల్ జిల్లాను ఏలేది మేమేనంటూ చెబుతుండటం సీనియర్ నాయకులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఈ విషయం గులాబీపార్టీలో చర్చనీయాంశమైంది.

- ఒకవైపు మామ గెలుపునకు ప్రచారం..
- మరోవైపు సొంత చరిష్మా పెంచుకునేందుకు దృష్టి
- వచ్చేసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి
- మేడ్చల్ జిల్లాను ఏలేదీ మేమే.. నెక్స్ ఎమ్మెల్యే నేనే..!? అంటూ ప్రచారం
- ద్వితీయ శ్రేణి నాయకులు, కులసంఘాలకు ప్రలోభాలు
- ఏం కావాలన్నా.. 'ఎస్‌వీఎం'కు రండి!! అని నేతలకు పిలుపు
- స్థానిక ప్రజాప్రతినిధులతో సంబంధం లేకుండా నేరుగా ఎంట్రీ
- తీవ్ర అసహనంలో నాయకులు

నవతెలంగాణ–బోడుప్పల్

మేడ్చల్ నియోజకవర్గంలో గట్టిపట్టున్న నాయకుడికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం, బీఆర్ఎస్ కీలక నేతలంతా 'హస్తం'తో జతకట్టడం, ఆ పార్టీ క్యాడరంతా ఏకతాటిపైకి రావడంతో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిలో గుబులు మొదలైంది. గెలుపుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. కుటుంబమొత్తం తిరుగుతోంది. ఆయన కోడలు సైతం నేరుగా రంగంలోకి దిగి ప్రజలను కలుసుకుంటున్నారు. వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఆమె తన మామ మల్లారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తుందేమోనని భావించారంతా. కానీ గత రెండువారాలుగా జరుగుతున్న తంతుచూసి స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు విస్తుపోతున్నారు.

ప్రలోభాల పర్వం.. ఎస్‌వీఎం ద్వారం

మల్లారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తూనే.. అంతకుమించి మల్లారెడ్డి కోడలు సొంత ప్రచారం చేసుకుంటున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. సొంత టీంను ఏర్పాటు చేసుకుని స్థానిక కార్పొరేటర్లు, నాయకులకు తెలియకుండా నేరుగా ఆయా ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఘట్‌కేసర్ మండలంతో పాటు మేడిపల్లి మండలంలోని పీర్జాదిగూడ, బోడుప్పల్ నాయకులకు సమాచారం లేకుండా ఆమె వస్తుండటం స్థానిక నేతల్లో అసహనానికి దారితీస్తోంది. అసంతృప్తులు, పార్టీ బలహీనంగా ఉన్నచోట ఫోకస్ చేస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు మంతనాలు జరుపుతున్నారు. పీర్జాదిగూడ ప్రధాన రహదారిపైనున్న ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌కు రమ్మంటూ పిలుపులు వెళ్తున్నాయి. కాంగ్రెస్ నాయకులను, కార్పొరేటర్‌గా ఓటమి చెందినవాళ్లను, కులసంఘాలు, కాలనీ సంఘాలను పిలిపిస్తూ వారి డిమాండ్ల పరిష్కారానికి హామీ ఇస్తున్నారు. ఇది స్థానికంగా ఉన్న నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. రాజకీయంగా తమను ఇబ్బందులకు గురిచేసే అంశంగా భావిస్తున్నారు.



తమను సంప్రదించకుండా, కలుపుకోకుండా గల్లీస్థాయి లీడర్ల నెంబర్లు తీసుకుని నేరుగా ఫోన్లు చేయడమేంటనే అభిప్రాయం వారిలో ఉంది.

మేమున్నది సేవకేనా..?

రానున్న రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఘట్‌కేసర్ లేదా మేడిపల్లి నియోజకవర్గమయ్యే ఛాన్స్ ఉందని ప్రచారం జరుగుతుంది... అక్కడ కూడా మల్లారెడ్డి కుటుంబ సభ్యులే ఫోకస్ చేస్తున్నారంటూ ద్వితీయ శ్రేణి నాయకులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతాలపై పూర్తిస్థాయి దృష్టిసారించిన మల్లారెడ్డి కోడలు.. ఏ అవసరం ఉన్నా తన దగ్గరకు రావాలని చెబుతుండటం సీనియర్ నేతలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఓ డాక్టర్ అయివుండి మందు పార్టీని ప్రోత్సహించడం కూడా విమర్శలకు దారి తీసింది. ఇది చివరకు ఓ స్థానిక నాయకుడిని ఇబ్బందుల పాల్జేసిందని తెలిసింది.

ఈ పరిణామాలు లోకల్ లీడర్లను నివ్వెరపరుస్తుండగా.. తమ రాజకీయ భవితవ్యంపై ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. మంత్రి మల్లారెడ్డికి తెలిసే జరుగుతుందా అన్న సందేహాలు ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతున్నాయి. పార్టీ కోసం జీవితాన్ని ధారబోసి నిలబడితే అటు మల్కాజిగిరి, ఇటు మేడ్చల్, ఇప్పుడు ప్రీతిరెడ్డి జోక్యం.. పూర్తిగా వాళ్ల అజమాయిషీలోనే మగ్గిపోవాలా అంటూ మదనపడుతున్నారు. అయితే ఈ విషయాన్ని మంత్రికి చెప్పడానికి కొందరు నాయకులు సాహసించడం లేదు. ఏదీఏమైనా మంత్రి మల్లారెడ్డి కుటుంబం నుంచి కోడలు జోక్యం మరో ఎంటర్‌టైనింగ్ ప్రోగ్రాంగా మారుతుందా? స్థానిక నేతలకు నష్టం జరుగుతుందా అన్నది వేచిచూడాలి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.